శ్రీః

ఆంధ్రభాషార్ణవము

అచ్చతెనుఁగు నిఘంటువు

కోటి వేంకనార్య కృతము

— నైఊయ న.ఱుము

పిల్ల ఖచరపురవరస్థిత

C 8123

Pr nted by
V RAMASWAMY SASTRULU & SONS
at he VAVILLA PRESS
Madras—1931

48155

శ్రీ

ఆంధ్రభాషార్ణవము

పీఠిక

శా. శ్రీమత్ప్రకటీకృతాంగరుచి సారెన్ జూచి భావింపుచో
నామే యైన త్రిలోకమాత యగుటన్ వైశ్యాంగనం దల్లి యై
ప్రేమన్ బ్రోచుట చూడ వింతయె యనన్ శ్రీమాతృభూతేశ్వరుం
డామోదంబునఁ బ్రోచు గాత రఘునాథాధీశచూడామణిన్ 1

చ. తనధనురాలయమ్ములను దాఁచితివే యని యాటలన్ బ్రై
కను వదలించి చన్నుఁగవ గ్రక్కునఁ బట్టఁగ నెంచు నాయకున్
గనిననుగంధికుంతలమొగంబునఁ దోఁచినచిన్నినవ్వు తో
రిదవర మిచ్చి ప్రోవుతను శ్రీరఘునాథనృపాలచంద్రునిన్ 2

ఉ. అంబరకేశముఖ్యవిబుధావలిగర్భములం బడంగ వ
య్యంబుజసంభవాండనివహమ్ము లటంచని తాని నంచఁ దో
రంబుగఁ జేయఁ గేలి నుదరంబును బెంచినగుజ్జువేల్పు ని
త్యంబుగ మామకీనకృతి ధారుణిలోన వెలుంగఁజేయుతన్ 3

తే. కుకవులచేత నిందింపఁబడినకృతుల నుత్తమము లంచు సత్కవు లొక్క గొండ్రు
కసకదంష్ట్రల రాచినవెనుకఁగాదె, పసిఁడిసొమ్ములు దాల్తురు ప్రభువు లెల్ల

వ. అని యిష్టదేవతానమస్కారంబును సుకవికుకవిపురస్కారతిరస్కారంబులును జేసి
తదుపరంబున

సీ. శ్రీమదింద్రాన్వయక్షీరవారిధిచంద్రుఁ డాశ్రితచేలాంచలామరమణి
కవిజనమందిరాంగణపారిజాతంబు బాంధవకరగతస్వర్ణశిఖరి
యాచకజనగోష్ఠఖేచరధాత్రి వైదికచిరజత్న కాదివిద్య
పదనతసామంతబహుజన్మసుకృతంబు దృష్ట్యద్విరోధికృతీయగురుఁడు
పాండ్యమహీమండలాధ్యక్షబాహాదండకలితతేజితచకచక్రకృపాణి
దానవిద్యాసరిత్ప్రశాంతనపాణి రంజితజనాళి రఘునాథరాయమౌళి

వ. ఒక్కశుభదినంబున వివిధకవిబుధసముదయనిరంతరసమాగమంబున నైఅయనముము
చిరుకుమొగిలుతెగ లన సఖ్యంహితమదమద వశరాజి రాజిల్ల ఖచరపురవరస్థిత

తురంగంబే నేన యని యభినయించురీతిని హైరా మోరలు చేయు నిరాఘాటధాటీసమా
టీకఘోటీపటలంబు లచలం బగుచుండ వేల్పుల కిక్కయు నమృతంబు చుక్కయు
నిముటకు నమందానందంబుఁ జెందు మేరుమందరంబులకు సమదభద్రగజంబుల నొ
సంగ నధివసించి యదవీయదానంబునం బొగడువడువున భూరిభేరుల గంభీరభాం
కారంబులు చెలంగఁ గవిజనదారిద్ర్యంబులు నిరాకరించుచందంబున నిందువదనా
కరారవిందసముత్సారితంబు లగుచామరంబు గ్రాలయ నిరంతరశ్రీమంతులగుసామంతు
లును రూపజితమారు లగురాజకుమారులును గుణసింధువు లగుబంధువులును సలలిత
తంత్రు లగుమంత్రులును సకలవిద్యాసరోజినీరవు లగుకవులును వాదైకధుర్యు లగు
శాస్త్రివర్యులును నాదసుఖసంధాయకు లగుగాయకులును భరతకళారహస్యోత్క
టు లగునటులును శృంగారకణిక లగుగణికలును గొలువ సభాంతరాళంబునఁ
గొలు వుండి నన్ను రప్పించి సన్మానంబు సేయుచు వినయంబున 7

క. ఖచరీకచకుచవిచల ద్విచికిలహారప్రసన్నపీనమరంద
ప్రచురరుచిఁ బెనఁగొనుఁ గచా కచిగా నీకవిత లెన్నఁ గవివెంకన్నా 8

తే. ఆంధ్రగీర్వాణకవనంబులందు నీకుఁ గలుగుజ్ఞానం బదేరికిఁ గలుగ నేర్చు
శాస్త్రితుఁడ వంచు నుతియించు నట్లు గాదు గాని యవి యిపు డేల వెంకనకవీంద్ర

తే. దేవతలభాష గావునఁ దెలుగుకన్న సంస్కృతము మిన్న యాయుక్తి సరియె తెలిసి
రసికుఁ డగువాఁడు తనదుజాలుసికలోనఁ దులసినే యిడుకొనునొ బాదులనె యిడునొ

తే. కాన యీయాంధ్రకృతులందుఁ గలుగునట్టి పదములకు జెల్ల నర్థ మేర్పడెడురీతి
నద్భుతంబుగఁ గృతిని జేయంగవలయు నర్థమైన రసస్ఫూర్తి యగుట యరుదె 11

తే. కృతికి నాయకు మాతృభూతేశుఁ జేయ వలయు నన నేను నట్లకాఁ దలఁచితి ననఁ
బసిఁడిసొమ్ములు సేయించి వంటరాళ్ళ జెక్కినను మేలె రత్నముల్ చెక్కకున్న

వ. అనిన నేనుం దదీయపరమేశ్వరచరణారవిందభక్తికి మెచ్చుచు సత్కులప్రసూ
తుండ వగునీకు నేతాదృశమనీషావిశేషం బరుదే యని తత్కులప్రశంస సేయం
దలంచి. 13

సీ. రంభాదిసైలింపకుంభస్తనీమణుల్ బానిస లగుచును బనులు సేయఁ
గడుబంతముల నేలఁ గలవేల్పుగమి కాంచు సమయములేక మోసలను గాయఁ
గులధరాధరములు చలనంబులను మాని యెచటఁ దార్నిల్చెనో యచట నుండ
గర్వధూర్వహు లైనశర్వరీచరవరుల్ నిలువఁ గూడక రసాతలము సొరఁగఁ
గల్పకమునీడ వినువాఁకగట్టుతలఁపుమానికపు దిన్నెఁ గిన్నరీగానఫణితి
నాలకించుచు నానంద మనుభవించు నల్లదేవేంద్రుఁ దలవియొ యతనిఁ బొగడ

క. అతఁ డొకనాఁ డొకమానవ పతిని వరించెను దదీయసౌందర్యం బ
ద్భుత మగుఁ గద యాయింతికి సుతు లొకటఁ గలిగి రతులసుగుణాన్వితు లై 15
క. ఆయన్వవాయమందలి రాయక్షితిపాలమౌళి రాజిల్లె యశ
శ్శ్రీయుతుని బ్రహ్మాండం బాయెడ నాపాలకడవయట్లు చెలంగెన్ 16
క. ఆరాయనృపతి గాంచె గు మారుల రఘునాథరాయమహిపతి నమన
స్మారమణుఁడు నచ్చన హాం వీరు ను దేవమవిభుఁ డన వీరలఁ గోనన్ 17
క. ఆరఘునాథనృపాలుఁడు ధారుణి నేలంగఁ దొడఁగె దైవతయూవలీ
హారపటీరతుషారశ తారసుధారసవిధాసుధాకృతికీర్తిన్ 18
ఉ. ఆరఘునాథభూపతి మహాద్భుతచర్యఁ దటంచు నిచ్చలున్
ధీరజనంబు లెల్ల వినుతింపఁగ ధారుణి నేలెఁ గని యా
పేరుకుఁ దగ్గకార్యములు పెక్కువిధంబులు దెల్ప శక్య మె
వ్వారికి శైవధర్మపరిపాలన మొక్కటి యొక్కటై తగున్ 19
తే. అతఁడు గాంచెను బెద్దరాయక్షితీంద్రు భుజబలవిహారు శ్రీముద్దువిజయధీరు
ధర్మగుణశీలుఁ దిరుమలధరశివాయు రవితులితదేహవిభుని జిన్నాయవిభుని 20
క. వారలలోపల దిరుమల భూరమణుఁడు ఖ్యాతిఁ గాంచె భుజబలదృప్య
ద్ఘోరాహితవారాహిత సారాహితతీవ్రదీప్తశరజాలుం డై 21
చ. తిరుమలరాయశేఖరవితీర్ణియఁ బెక్కువిధంబు లాటఁ ద
త్స్ఫురణము చేతఁ జూమ్మ హరిపాక్కలిఁ జేరె హిరణ్యగర్భుఁ డా
హరియు నభోమణిం గదిసె నల్లనభోమణి యుండసాగె నం
బుమున నంబరంబు గనుపట్టినదయ్యె విచిత్రరీతిగన్ 22
తే. అతఁడు గాంచెను శ్రీవిజయరఘునాథ నరపతిశిరోమణిని ముద్దువరసవిభుని
రాజగోపాలధీరు ధర్మలవధీరు మఱియు రణభాషికాఖ్యుఁ గ్రమంబులోడ 23
తే. ఆకుమారులందు 24
తే. వారిని దలఁపనియట్టి దిక్కురుల రోసి గండములు గల్గిరులను గడకుఁ ద్రోచి
ధారుణీకాంత వరియించె దనకు దాన విజయరఘునాథు జయభార్గవీసనాథు 25
సీ. త్రిశిరఃపురీపరివృఢమనోనలినికి బాలవిభాకరులీలఁ దోచి
చోళరాజాస్థానకేళీగృహంబున మణిదీపికావళిమాడ్కిఁ దనరి
మహిసూరినరపాలమానసాంభోధికి బాడబంబో యనుపగిది వెలసి
తల్ప్రిమాన్యఢమాధవశుష్కవనులకు దావపావకమనుదారి సొగడి
త్రిపురదైతేయహరణసంకుపితనిటలనయన నయన పటద్ధనంజయజయావ
హంబు శ్రీవిజయరఘునాథావనీంద్రు సత్ప్రతాపంబు గనుపట్టు సంతతంబు 26

తే దక్షిణామూర్తిసేవావిచక్షణుండు సంతతాద్వైతవేదాంతసక్తచిత్తుఁ
డతఁడు తద్గర్భజలధిహిమాంశుఁ డీవు రాయరఘునాథనృపచంద్ర రణమృగేంద్ర

ఉ శ్రీరఘునాథరాయనృపశేఖర నీదుకరాసి భీమకా
కోరగతుల్య మాటను రణోర్విని దుర్మదమత్తచిత్తులౌ
వీరులప్రాణవాయువులు పీల్చుట యుక్త మిదెంతవింత య
య్యారె సముద్రమయ్యును రవంతయుఁ భంగముఁ గాంచ దెప్పుడున్ 28

చ కడెములు బాహుపుర్లు పతకంబులు పోఁగులజోడు లుంగరా
లమరఁగ వచ్చు భూషణము లౌట దదంగము లిమ్ముటంచుఁ గో
రెడిభవదీయసాయక మరిప్రతతిన్ ఘనమార్గణాళి కీ
డదతలు యుక్త మౌనె రఘునాథమహీప దిలీపవిక్రమా 29

ఉ శ్రీరమణీమణీచరణశింజసమంజసరత్నపుంజమం
జీరనినాదవద్గృహవిశేషద వౌచు సపుత్రపౌత్రతన్
ధారుణి నేలు సౌభరివిధమ్మున సర్వమహీపతు ల్వినన్
సారెకుఁ గొల్చు లీల రఘునాథనృపాల విశాలవైభవా 30

మ హృదయావాలముచక్కి భక్తిరసవారిన్ జ్ఞానబీజంబులో
నుదయం బంది ప్రరూఢపాద మగుచున్ గోకర్ణనాథాభిధ
త్రిదశానోకహసంగతిన్ దనరుచున్ శ్రీమద్భవ న్నాయికా
ఖ్యఁ దగున్ గల్పకవల్లి రాయరఘునాథాధీశునిం బ్రోవుతన్ 31

వ అని తలంచి నాకార్యంబు నాశీర్వాదపూర్వకంబుగా నెరవేర్చి మహారాజనియుక్త
ప్రకారంబున 32

షష్ఠ్యంతములు

క శ్రీపతిముఖనిఖిలశుభ ప్రాపకసంభాషణకు వరాంతర్లోక
వ్యాపకమదాలోపకథా లాపభిదారోషణకుఁ గళాభూషణకున్ 33

క శరణాగతహృదయతమ స్తరణికి సంసారజలధితరణికి త్రైలో
క్యారక్షణసురరక్షణ కరవీక్షణఘృణికిఁ జంద్రికాసమఘృణికిన్ 34

క శ్రీమత్సుగంధికబరీ కామికిని మునీంద్రహృదయగామికిని క్షమా
భూమికిని మాతృభూత స్వామికిని నమస్కరించి సద్భక్తిమెయిన్ 35

వ అంకితంబుగా నాయొనర్పంబూనిన యాంధ్రభాషార్ణవం బనుమహాకృతికి సందర్భం
బనినంత సకలాంతర్యామి గావున ప్రత్యక్షం బయి యెట్టులని యడిగినట్టులతోఁచె
వినుము వివరించెద 36

ప్రథమకాండము.

స్వర్గవర్గము

సీ కట్టులయొకిమీఁదు కన్నవాల్గంటిని జెట్టఁగట్టుక యేలినట్టిదిట్ట
మున్నీటిరాచూలిముక్కుఁ గొండడలోన బ్రువ్విరిగాఁ దాల్చుకొన్న మేటి
గబ్బుచెంక మెకంబు గట్టికళవసంబు కుబుసంబుగాఁ జేసికొన్నదంట
ప్రాఁబల్కుఁగట్టముల్ పన్ని పెట్టినట్టి పుడమితేరెక్కినపోటుగాఁడు
జముపగకుఁడు బూచులదొరజంగమయ్య మిసిమికగలాఁడు ముక్కంటి యనఁగనిట్లు
యోగికంబులు భవదఖ్య లలరి యుంచు ధాత్రనుతపదజలజాత మాతృభూత 37

క వెన్నుండు కట్టినెచ్చెలి క్రొన్ననవిలుకానితండ్రి గుడుసుటడివపుర్
మన్నదొర లచ్చిమగఁ డన నన్నలినాక్షునకుఁ బేరు లగును సుహేలా 38

ఆ పలుకువెలదిమగఁడు బంగారుకడుపువాఁ డంచతేజి నెక్కునట్టిరాకు
బమ్మ తాత నలువ తమ్మిచూలి దుగిచు దనగ బ్రహ్మపేరు లబ్జమాళి 39

ఆ గట్టుపేరిబిడ్డ కఱకంఠునిల్లాలు కొదమసింగ మెక్కుకొన్నజంత
సత్తి సామితల్లి చండి యమ్మిక దుగ్గ యనఁగ నీనెలంత యగు రు నభవ 40

క పలరాజుతల్లి కలుముల చెలి కలువలఱేనితోడు సిరి లచ్చి యనన్
వెలయును లక్ష్మీనామ మ్ములివెల్లను జాడఁ జంద్రభూషికమాడా 41

క పలుకుఁజెలి లచ్చికోడలు కలనిలబిసితల్లి తూటిగాసపు దేడీ
గలబోటి యనఁగ భాషా జలజాక్షికిఁ బేరులౌ నిశాకరభూషా 42

తే గుజ్జువేలుపు పిళ్ళారి కొక్కురౌతు బొజ్జదేవర యేనుఁగుమొగముసామి
పనిచెఱుపువాఁడు వెనకయ్య యన వినాయకునకుఁ బే ర్లొప్పు సుగంధిమంతలేళ

చ కొమరుఁడు సామి కొంచమలగొట్టినజాణఁడు విప్పగన్ను మొ
కముపదవాలు ముద్దుగలతల్లులబిడ్డఁడు తీగపేరిక
ల్కిమగఁడు తెల్లుచూలి నెమిలింబయికొన్నమనీఁడు బారకే
శ్వమరినవాఁడు షా నగు గుహాఖ్యలు శ్రీ త్రిశిర పురీశ్వరా 44

సీ కందచక్కెరవిండికత్తలానివజీరుఁ దలరుబిరాకుఁడు పూవులవిలుతుఁడు
చెఱకువిల్కాఁడు క్రొంజిగురులవిల్కాఁడు తలిరువిల్తుండు కమ్మలవిలుతుఁడు
పచ్చవిల్తుఁడు చౌవంచతూపులజోదు కమ్మవిల్కాఁడు దొందమ్ము చూలి
తియ్యవిల్తుఁడు గాలితేరెక్కుమన్నీఁడు చక్కెరవిల్కాఁడు చక్కనయ్య
తుంటవిల్కాఁడు మరుఁ డించువింటివాఁడు దీగవిలుకాఁడు వలరాజు తేటియల్లె
వింటిదొర నెలయల్లుఁడు వెదవిలుతుఁడు నాఁగ మరునాఖ్య లగు శేషనాగభూష.

క కరిజేజెయన్న విన్నప్రోల్ దొర చౌదంతియొకిమీఁదు తూరుపుదొర మ
ఖ్ఖరపుతు వేగంటి యనన్ సురనాథునిపేళ్లు చెల్లు సూర్యవతంసా 46

క. దగు మోములయ్యె వేల్పుల మొగ మంటనువేల్పు మబ్బుపూనిక యనఁగాఁ
దగు నగ్ని దేవతాఖ్యలు నగజాచిత్తాబ్జలోల నాగవిభూషా 47

తే. అగ్గి యనఁ గిత్తనంగఁ జిచ్చన వెలయుఁ జేతనా చేతనాగ్ని నీర్చిచ్చనంగఁ
బొలుచు బడబాగ్ని యాది విభూదియనఁగ భూతి దనరారు శ్రీమాతృభూతలింగ

తే. వెలిముడియుఁ నంగా భస్మభేద మెసగు గందు నారాట మారట తాళ మరుగు
దుసుకు సెగ తెర్లు నాఁగఁ జెన్నొందుఁ దాప మనఁగ నామంబులై మాతృభూతలింగ

తే. జముఁడు గుదదాల్పు పోతుగఱ్ఱముగాఁడు
దక్షిణపుఱేఁ డన యమాఖ్య దనరుఁ బొలసు
దిండి రక్కసి రాతిరి దిరుగుమేతి
యనఁగ నైరృతి దగు నుమాప్రాణనాథ 50

తే. వానవెచ్చెలి పడమటివంకఱేఁడు వల్లెత్రాడుగలాఁ డన వరుణుఁ డొప్పు
లచ్చిదొర జక్కులకుఱేఁడు గిబ్బరౌతు సకుఁడు వాసిఁ దనంగ నీసఖుఁడు శర్వ 51

తే. లచ్చిదొరబూరగొమ్ము వలమురి యనఁగ బాంచజన్యంబు దనరు వేయంచులలుగు
చుట్టుకైదువు గుదుసువాల్సుడియడిదము బటువుకత్తి నా జక్రమా నిటలనయన.

క. గరుటాలమంతు డనఁగను గరుడి యనన్ బొల్లినెమ్మొగముపిట్ట యనన్
గరుటామంతుం డనఁగను గరుడుని పేళ్ళొప్పుఁ జాలఁ గంఠేకాలా 53

క. శూలము వెలయును మువ్వెన వాలనఁ దెలిగిబ్బ యనఁగఁ బఱఁగుచు నుండున్
శూలధరుఁ డెక్కువృషభము శిలవదాళయనివేశ చెవ్వందీశా 54

క. తనరును వేల్పులయిల్లనఁ గను వేవన్నెలపసిండికట్టనఁగా మే
రునగము దగుఁ దెలియే ఱన వినువాకన సారంగ వృషభతురంగా 55

తే. దైవతమదావళంబు చౌదంతి యనఁగఁ దెల్లయేనుఁగు నాఁగను దేజరిల్లు
దేవతాశ్వంబు వెలయును దెల్లతేజి నిక్కుచీనుల జక్కి నా నీలకంఠ 56

క. వెలిగిడ్డి వింటిపసి వెలికిల బమ్ముతోఁడు కనఁగఁ బరఁగు ఖేచరగవియా
వృలమ్రాను తెల్లమ్రా ననఁ జెలఁగును గల్పకసమాఖ్య చెవ్వందీశా 57

క. తలఁపురతనం బనన్ జే జెలమానిక మనఁగ వెలయుఁ జింతామణి వే
ల్పులకూ డన నమృతాభిధ చెలఁగను సద్గుణనివేశ చెవ్వందీశా 58

తే. గాడ్పు కరువలి విసమాలి గాలి వలపు మోపరి చిలువమేఁ తనఁ బొలుచుఁ బవనుఁ
డెసఁగుఁ దెమ్మెర యనఁగఁ బయ్యెర యనంగ మందమారుతసంజ్ఞలు మాతృభూత

తే. ఈఁదయనఁ నీఁదర యనంగ నెసఁగు శీతవాయు వూపిరి యూర్పు నా శ్వాస మలరు
నొప్పు నది దీర్ఘమైన నిట్టూర్పనంగ నధిక మగు నది రొజ రొప్పనఁ దగు హర

తే. ఉసురు సాఁగను ప్రాణాఖ్య యొప్పుచుండు నవియ యొకచోట జీవాఖ్యయై చెలంగు
నాయురభిధానముగ నది యలరుచుండు భూరిలసితాంగ శ్రీమాతృభూతలింగ

క. సురలకు వేల్పులు జేజే లెలుఁగంటులు బాసవాలు దిట్టలనం బే
ర్పర వగు సురవేశ్యల కచ్చర లనఁ జెన్నొందు బాలచంద్రవతంసా 62

ఆ. పొలసుదిండ్లు రక్కసులు తొలివేలుపు లనఁగ నసురసంజ్ఞ లలరు బూది
గాము సోఁకు సత్తి గాలి దయ్యము భూత మనఁ బిశాచసంజ్ఞ లలరు నభవ 63

తే. సీటిదయ్యంబు సెగదు నా నివ్వటిల్లు బొమ్మరక్కసి యనగను బొలుచు బ్రహ్మ
రాక్షసునిపేరు గాఁ బోతురా జనుగతెఁ దద్విశేషంబులై కొన్ని తనరు నభవ 64

తే. ఉద్దవిడి యఱవడి హుటాహుటి చుఱుకన జఱజఱన దడదడన గఁ జెఱచెఱ యనఁ
దీవరము సుష్వ వైళము తివురు తివుట వేగిరము ఱుఱు తన శీఘ్ర మా గిరీశ 65

తే. పరగుకు పతంబు పిచ్చ లప్పసము నిచ్చ యనగ మిక్కిలి మిక్కుటం బగ్గలంబు
బెట్టు నిబ్బరము దిటము బిట్టు గాట మనగ నతిశయ మగును సూర్యావతంస 66

తే. కలిమి సిరి పదవి యనగఁ జెలగు భూతి పొలుచు నిక్షేపనామంబు పూదు పనగఁ
దనరు లిబ్బి యనంగ నిధానసంజ్ఞ భూరిలసితాంగ శ్రీమాతృభూతలింగ 67

తే. శ్రీలు వెలయంగ నీపేర జేయఁబడిన బరగు శాశ్వతముగ స్వర్గవర్గ మిట్లు
నైఘంటుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 68

వ్యోమవర్గము

ఆ. చదలు నింగి యాకసము మబ్బుత్రోవ యంబరము విన్ను మిన్ను బయలు వెన్ను
నడుగు రిక్కదారి యన నభంబై తగు ఖ్యాతగుణసమేత మాతృభూత 69

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయఁబడిన బరఁగు శాశ్వతముగ వ్యోమవర్గ మిట్లు
నైఘంటుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 70

దిగ్వర్గము

సీ. ఆస యంచనఁ గడ యంచన దెస యనఁ దేజరిల్లుచు నుండు దిక్సమాఖ్య
తూరు పనంగను దొలిదెస యనఁగను బ్రాగ్దిశసంజ్ఞ యై పరగుచుండుఁ
దనరు దక్షిణసంజ్ఞ దక్కినం బన వలకడ యనఁ బ్రత్యక్కు పడమగ యన
నదరు నుదక్కు డాకడ యన వీఁకిల్లు నుఱ యన వెలయు నభ్యంతరంబు

మూలయనరోకయన గోణమొప్పు మొయిలు మొగులు మబ్బన మేఘాఖ్యలగును మోడ
మన గ మందార మన గ మేఘావృతి దగుఁ బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ

క మెఱుఁగన మెఱుపన మించన బరగును విద్యుత్తు స్తనితవాచక మాఁగా
యుఱుమన గ నశనిఁ బిడుగం చురుకొరదన రోహితంబు దోఁచుఁ బురారీ 72

క ఆడెలన నాగదపలన నాడెబలన మొగిలుదొంతి కలరును బేళ్ళీ
మూఁడును వడగండ్లంచును వాడుదురు కవుల్కరకల వాగీశనుతా 73

క వఱపన నవగ్రహంబై పరగు సురేంద్రధనురాఖ్య భాసిల్లుచునుం
డు రతనపువిల్లనంగను స్ఫురితగుణావేశ మాతృభూతమహేశా 74

సీ వానయనంగను వర్షాఖ్యయగు నది విడువక పట్టిన జడి యనఁ దగుఁ
బసపస యను నది ముసురనంగను మీఱు నల్పవర్షము సోన యనగఁ దనరు
దూరజల్లనగను ధారాభిధానమౌ దనువైన నదియసూచిను కనదగు
జలబిందునామంబు వెలయుఁ బొట్టు లనఁ దుంపర లన నల్పశీకరము లెసగుఁ
దుట్రయనఁ మంచఁ బోలిన తూరవాన వాన వెలిసినఁ జూరున బడినసీరు
బొట్లు వంగుట్లు నాఁగ నట్లొట్లు నాఁగఁ బేరులు వహించు నౌర కర్పూరగౌర 75

తే అడ్డి యడ్డము మాఱు కప్పడ్డపాటు మఱుగు చాటోల మొలిమి మాటు మూఁత
యనగ వ్యవధానమౌఁగడియనగ డంబు నాఁగను ఘటాదికపిధానమౌ గిరీశ 76

చ నెలరెయివెల్గు చెంగలువనెచ్చెలి వెన్నెలగుత్తి చందురుఁ జా
బిలి చలివెల్గు చందురుఁడు వెన్నెలరాయఁడు చందమామ రే
పొలతిమగండు వేలుపులబోనము పుట్టుకచల్వజోతి చు
క్కలదొర లచ్చిచెలి నెదమక న్ననఁ జంద్రుఁ డగున్ మహేశ్వరా 77

తే బిల్ల బిల్లక యనగను బింబ మొప్పు సగము సాఁబాలు సావాలు సవము సామ
ర యనగాను సమాంశంబు ప్రణుతి కెక్కు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

ఆ తోఁచు కళఁ సుజ్ఞ తునక తుండెము తుంపె తుంపుతుంట పఱియ తునియ ముక్క
వ్రయ్య వ్రక్క వ్రప్వ బ్రద్ద బ్రద్దర పఱ్ఱె యన సుగంధికుంతలాంబికేశ 79

సీ వెన్నెల *రేయెండ యన్న జంద్రిక యొప్పు దగు సుషమాభిద జిగి యనంగ
సిరి చెల్వు చెలువము చెన్ను సొంపొప్పు సోయగము చాయ యనంగ నలరు గాంతి
తేఱనఁ దేటన మీఱు బ్రసన్నత గఱి మచ్చ మచ్చము గుఱుతు చిన్నె
లక్కణం బనగఁ గళం కానవా లసియాలమై బచ్చెన యనగఁ జిహ్నా

* ప్రాచీనప్రయోగములందు రేయెండపదము బాలాతపార్థమునందే చూపట్టుచున్నది

మలరు మం చనఁగాఁ దుషారాఖ్య చెలఁగు జల్లన యిమం బిగం బీము చలిమిరి చలి
జలుబు సీ తివతాళింపు చలువ యివళ యనఁగ శీతంబు గణిగణాఖ్యలఁ దగు హార
తే చాయ పెనిమిటి జముతండ్రి జగముకన్ను తమ్మిచుట్టము మిహురతనమ్ము ప్రొద్దు
ప్రాఁబలుకుటెంకి పచ్చగుఱ్ఱములరౌతు వేవెలుం గన సూర్యుఁడౌ విభువతంస 81
సీ పరివేషనామంబు భాసిల్లుచుండును గుడి యనఁ బరిదినా గుడును నాఁగ
మినుకు తళుకు నిగ్గు మించు కళు కనంగఁ గిరణనామంబులై కిరలుచుండు
మెఱుపు డాల్మెఱు గన బరఁగును ప్రభ తగు దురవలోక్య ప్రభ మిఱుమిడి యన
వెలయుఁ బ్రకాశంబు వెలుఁగు జ్యోతి యనంగ నవి మించనైన జగ్గనఁగ నొప్పు
నాతపాభిధ యెండ యం చనఁగ నెసఁగు నలర నీరెండ యీరెండ యన గ గించి
దాతపం బగు మృగతృష్ణ లగుచునుండు నెండమావు లనంగ బాలేందుమౌళి 82
ఆ వేడి వెచ్చ వెక్క వెట్ట వెచ్చన యన నుష్ణసంజ్ఞ దగుఁ గదుష్ణనామ
మలరు గోరువెచ్చ నులివెచ్చ తనివెచ్చ యన సుగంధికుంతలాంబికేశ 83
తే కలు కనంగను రుట మనఁ జాలు కనంగఁ దీండ్రమనఁ దీండ్ర యన గను దీక్ష్ణనామ
ధేయములు గాను జగతిని దేజరిల్లు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 84
తే శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుకతన బరగు శాశ్వతముగను దిగ్వర్గ మిట్లు
నైశానుమ దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 85

కాలవర్గము

తఱితఱి పదను హదను సావి యదను నాఁ గాలాభిధానంబుగాఁ జెలంగు
నాయతి కాపు కందాయ మనంగ జ్యేష్ఠాదిమాసచతుష్టయంబు దనరుఁ
గారు చిత్తడి తొలికారు తొలకరి నా వర్షర్తుసంజ్ఞయై పరఁగుచుండు
మంచుకారనఁగ హేమంతర్తు దగు శిశిరర్తు వౌను జలికారని యనంగ
నామని యనంగను వసంత మెఱుచుండు వెలయుఁ గ్రీష్మర్తు వేసవి వేసఁగి యనఁ
గవిజనదయాంతరంగ పుంగవతురంగ భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 86
తే ఉమ్మలిక యుమ్మలిం పుబ్బునమ్మ యుక్క యుమ్మదం బావి యావిరి యుమ్మలిక య
నంగ నూష్మాఖ్యలౌ నూట నార్ద్రవోష్మ పాఁగు మను వినంగ శ్రీమాతృభూతలింగ
తే ప్రతిపదాదితిథుల్ నాల్గుపాడ్యమి విదియ తదియ చవితి యన గఁజెన్నలరుచుండు
బారసి యనంగ ద్వాదశి పరగు చూడె యన జతుర్దశి వెలయుఁ సూర్యావతంస
తే పున్నమ యనంగఁ బూర్ణిమ పొలిచియుండు నమవస యమాస యంచన నలరియుండు
దర్శనామంబుగాఁ బ్రమథాధినేత మాతృభూత జగత్త్రయీమాతృభూత 89

తే. ఒద్దనగ నాఁ దనంగను బ్రొద్దు నాఁగఁ బొదలుచుండును దినము నా టిది యనంగ
దినభవము పేరు గా గను దేజరిల్లు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 90
క. ఎల్లియన రేపనం దగు నెల్లి నావలిది వెలయు నెల్లుండియు నా
నెల్లుండి కవలి దావలి యెల్లుండి యనంగఁ దనరు నిందువతంసా 91
క. నిన్నన మొన్నన నావలి మొన్నన ప్రకృతతిథిముందు మూఁడు వరుసగా
చెన్నఁగ పరిపడి వచ్చును బన్నగకృతహార భక్తభావ్యశరీరా 92
తే. పగ లనంగను బవ లనఁ బగ లు నహంబు పట్టపగ లన మధ్యాహ్నవాచక మగు
సాహ్నకాభిధ పగటిది యనఁగ నొప్పు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 93
సీ. సంధ్య యొప్పుచునుండు సంజనఁ బూఁ టనఁ బుంటయుంచనఁగ బురంట యనఁగ
సాయంసమాఖ్యయై చనుచుండు మాపన మునిమాపనఁ బ్రదోష మొప్పుచుండు
రేయి రేయి రాతిరి రేతి రనంగను రజని పొల్చును నడిరాతిరి యన
నడిరేయి యనఁగఁ గాందారి మాందారి ప్రొద్దన పరిప్రొద్దన నద్దమరేయి
యన నిశీథాఖ్య దగుఁ బ్రభాతాఖ్య దనరు వేకువ యనంగ వేవిన వేగు నాఁగఁ
దెల్లవాఱఁగ ననుమాట దేజరిల్లు భూతిభవభంగ శ్రీమాతృభూతలింగ 94
తే. గడె గడియనాఁగ ఘటికయౌ నడరు జాము నాఁగ యామమ దగు నెల నాఁగ మాస
మొనగు వత్సర మేఁడాది యేఁడు నాఁగ భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 95
తే. నిరుడు నాఁగఁ బరుత్సంజ్ఞఁ బరగుచుండు మీఱు మున్నేఁడు నాఁగఁ బరారినామ
మలరు నివ్వేఁడు నాఁ జైషమార్థ మగుచు నాద్యసమమగు నేఁడు నాఁ నబ్దమూఁద
తే. అన్యదినసంజ్ఞ యొక్కనాఁ డనఁగ వెలయు దానిమునువెన్క దినములు దనరునుదొలి
నాఁ డనంగను మఱునాఁ డనంగ వరుస భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 97
సీ. దుమగతి కేతునా ధూమకేతువు దోఁచు వెలయుఁ ద్రుంగు దనంగఁ బ్రళయసంజ్ఞ
దోస మనంగను దొసఁగు దొసంగు నాఁ గసుఱు నాఁ బాపంబుగాఁ దనర్చు
దమ్మ మం చనఁగను ధర్మంబు విలసిల్లు హర్షాభిధ చెలంగు నరుస మనఁగ
సంతసమం చన సంతోసమం చన నలరు సంతోషంబు వెలయు సుగము
హాయి సుకము సుమాళమం చనఁగ సుఖము క్షేమ మగు లగ్గు లెస్స మే లేమ మనఁగ
సకిన మనఁగను విలసిల్లు శకునసంజ్ఞ గొన మనంగను గుణముగాఁ దనరు నభవ 93
తే. చేటు చేట్పాటు గీడ్పాటు చెట్ట కీడు నేగి చెడివి సిలుగునాఁగఁ జెలఁగు నశుభ
ములరుఁ గట్టిడి ఖవిసి దయ్యమ్ము జైసి కట్టడి యనంగ నియలిగాఁ గాలకంఠ 99
● ఒప్పు హృదయసంజ్ఞ యుల్లంబు మది డెంద మెడఁద యెద్ద యాద యెద మనసనఁ
బుట్టు పుట్టుక యనఁ బొలుచు జన్మము సుహృదయము నెమ్మి యనఁదగు మహేశ

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుకతనఁ బరగు శాశ్వతముగఁ గాలవర్గ మిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 101

ధీ వ ర్గ ము

తే. బుద్ధియం చన వెలయును బుద్ధిసంజ్ఞ తెలివి యనఁగ నెఱుక యన దెలివిడియనఁ
బరఁగు జ్ఞానంబు వగపన వగయన దలపోత యనఁ జింత యౌ మాతృభూతలింగ

సీ. అతివిచారణసంజ్ఞ యలరు నెవ్వగ యన ననుమాన మొప్పగు నంచన యనఁ
దారకాణ యనంగఁ దనరుఁ బ్రమాణంబు తరకటించు మన గను దర్క మెసగు
సందియమం చన సందేహమై తోఁచు బరఁగు సంకేతంబు బస యనంగ
దిట్టమం చనఁగ గన్నట్టి నిర్ణయముగ బవిరి బమ్మెర యన భ్రాంతి చెలఁగుఁ
బంత మనగను బుద్ధి నా బ్రతిన యనగ నలరును బ్రతిజ్ఞ విన్నాణ మనగ నేరు
పనగ విలసిల్లు విజ్ఞానమగు నెఱుంగమి యన నజ్ఞాన మద్భుతమిహిరభూష 103

సీ. ఇయ్యకో లొప్పికో లీకోలు మైకోలు మేకోలు సమకోలు మేను డొదబ
డిక యొడబాటనుట కనుపట్టుచుండు సమ్మతిపేరు గోచరము వెలయు
నగ్గమం చన గను నగపాటనంగను గోచరత్వంబుగా దోచియుండు
నొగరనఁ దొగరనఁ దగును గషాయంబు చవు దీపు తియ్యన యన మధురము
లవణము ప్పుప్పన యనఁ జెలఁగుఁ గాటు కారమొల్లొల్లన యనంగ గటువు వెలయు
నమరుఁ దిక్తము చేఁదన నామ్లమొప్పు బులుసు పుల్లన యన మాతృభూతలింగ

క. ఉప్పిడి యన జప్పిడి యనఁ జప్పన యన నలవణాఖ్య చను రసనామం
బొప్పఁ జవి చవు రసంగఁ గ కుప్పాలకభావ్యదేహ గోపలివాహా 105

ఆ. కంపు గబ్బు గవులు గందంబు వల పన గంధ మొప్పు సురభి కమ్మన యన
నదరుఁ దావి యనగ నామోదమై తోఁచుఁ గలుమ నాఁగఁ గలుషగంధ మభవ

ఆ. వెగటు వేదు నాఁగ వికటగంధం బొప్పుఁ బుస్తు బూజు నాఁగఁ బూతిగంధ
మలరు గదుసు నాగ నగుచు విస్రాఖ్యయై మహితగుణసమేత మాతృభూత 107

సీ. వన్నె వన్నియ యన వర్ణంబు విలసిల్లు దెలి తెల్ల తెల్లన తెలుపు వెల్ల
వెల్లన వెలి నాఁగ వెలయుచు శుక్లంబు చామనచాయ నా శ్యామ మెప్పుఁ
గటి కట్టి కాటియ కటియ నల్లన నల్పు కప్పు కం దనఁగను నొప్పుఁ గృష్ణ
వర్ణంబు పచ్చన పచ్చ పసిమి నాఁగఁ బీతవర్ణం బగు వెలయు నలిది
యన హారిద్రాభ పాండలాఖ్యలు చెలంగు బల్ల యనఁ బస్సె యనఁగను బయ్య యనఁగఁ
గావి నా జెట్టన యెఱుపు జేవురు తొవరనఁగ రక్తాఖ్య వెలయు సూర్యావతంస

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుకతనఁ బరఁగు శాశ్వతముగను ధీవర్గ మిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 109

వాగ్వర్గము

తే. వాకు నా భాషయా నఱవమ్ము తెనుగు కన్నడం బన మఱి యిట్లు కొన్ని దేశ
భాషలై యొప్పఁ గఱనాఁ బలుకు నాఁగ బొల్చు భాషితమై మాతృభూతలింగ

సీ. నుడుగు నుడువు నుడి నుడికారము నొడువు నొడి నొడికారము నొడుగు నాఁగఁ
బద మొప్పు మాటన వాక్యమై యొప్పఁగు వాక్సముచ్చయం బనఁగ వాక్రుచ్చుట యన
వచనంబు విలసిల్లుఁ బలుకరింత యనంగ వాచకసంజ్ఞయై వఱలుచుండు
వినుకు నాఁగను సూక్తి దనరుచు జదువు నా విద్యాభిధానంబు వెలయుచుండుఁ
బ్రాఁజదువు ప్రామినుకు నాఁగ బరఁగు వేదమ్మ్నమనఁగాండసంజ్ఞయై యలరుచుండుఁ
బన్న మనఁ బ్రశ్నమై తగఁ బనస యనఁగఁ బొల్చు దదంశమై మాతృభూతలింగ

సీ. వక్కాణ వక్కణ వైన మనంగను వ్యాఖ్యానసంజ్ఞయై వఱలుచుండు
గత యన కథ లోఁచు గాథయా జోలినాఁ గబ్బ మనంగను గావ్య మెసఁగుఁ
సందర్భసంజ్ఞయై చనును గైకట్టన సమసక మన సమాసంబు చెలఁగు
నానొడి నాఁగను నానుడి నాఁగను సుబ్బు నాఁగను జనశ్రుతి దనర్చుఁ
బొలుచుఁ దద్భేదమై పొక్కు పోవడి యన వార్త సుద్ది యనంగను బరఁగుచుండుఁ
బేరు నా నామ మలరును బిలుపు పేరు దనఁగ నాహ్వాన మమరు సూర్యావతంస

సీ. పేర్కొనుట యనంగ వెలయు నామగ్రహణంబు వాదనఁగ వాదంబు చెలఁగు
వావాటనంగను బరఁగు నుపన్యాస మెత్తుజెత్తనఁగ నింపెసఁగు యుక్తి
మందట యనఁగను మందలిం పనఁగను వ్యవహారసంజ్ఞయై పరఁగుచుండుఁ
జాటువ యనఁగను జను నుదాహరణంబు తిట్టు నా శాపంబు తేజరిల్లు
నొట్టు నాఁగను శపథాఖ్య యొప్పుచుండు దీవన యనంగ నాశీస్సుగా వెలుంగు
నడుగుట యనంగఁ బ్రశ్నయై యలరుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ

సీ. మాఱుమాటనఁగను మఱుమాట యనఁగను బదులుమాటనఁ బ్రతివాక్య మొప్పు
మిథ్యాభియోగంబు మీఱును వఱ కన బొలుచుఁ బ్రవాదంబు బొబ్బరింత
యనఁగ బొబ్బెట్టు నాఁగను బొబ్బ యనఁగను యశము విరాజిల్లు నసమనంగ
నగ్గింపనం గొనియాడుట యనఁగను గైవార మనఁగ బొగడ్త యనఁగఁ
బొగడిక యనంగఁ బొగడు నా బొగడిక యన మెప్పు నా మెచ్చు నాఁగను మీఱు నుతి
గోసన యనంగ గోసు నా ఘోషణ మగుఁ భూతిలసితాంగ శ్రీమాతృభూలింగ

సీ రట్టు రట్టడి రవ్వ రద్ది ర ద్దుప్పతి రంతు గొవారు గోర ఘన వెలయం
నాఘోషణసమాఖ్య యాడిక యేవ మీసర మీసడింపు తెగడు తెగడిక
యాఱడి యవసడి యగ డౌరు దూఱుదూరు దిసంతు సడి రోయి రోత రొచ్చు
సేగింపు సిగ్గము సిగ్గవగింపు నా నపవాదసంజ్ఞ యై యలరుచుండు
మొఱ్ఱయన మొఱయన గవాపోకయన గఁ గు యినాఁగూ తనాగనా క్రోశ మొప్ప
గొసరునా ననులాప ముల్లసిలుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 115
సీ రోజుడు రొంజుడు రొద్దుడు రొందుడు రొల్లుడు రజ్జు ప్రేలుడు ఘుమఘుమ
లవరింపపైజా ప్రల్లదము వదరు వదావళి బడారము నాఁగఁ జెలఁగ నాఁ బ్ర
లాపాభిధ ఒతిమాలద మన మిడు కన వన రవ వన పన వనట యనఁగ
వాచారపం బన వాచరం బనఁగను దేవురిం పనఁగను దేవు రనఁగ
బరఁగుఁ బరిదేవనము కచ్చి పగటు కంటసమ్ము నా గను విప్రలాపమ్ము చెలఁగు
నటమట యనంగ ననురాప మలరు చుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ
సీ కనరు దె ల్పనఁగఁ గృతప్రశంసాభిధ మొనగెన గుసగుస ముచ్చట యన
సల్లాపసంజ్ఞలై యుల్లసిల్లుచుండు సెగ్గనా రుకలి పేరెనఁగుచుండు
సాంత్వనసంజ్ఞయై చను దీయ మనఁగను నిష్ఠోక్తి భాసిల్లు నిచ్చక మన
గరుకు కరుసు కారు కారొడ్డెము పరుసు పరుసన యనఁగ నిష్ఠురము వెలయుఁ
దొచ్చెము తుటారి మనగను దుచ్ఛవచన మొప్పు గెంటెన మన ఖలితోక్తి సంజ్ఞ
గాఁబ యనఁగ ననారోక్తి దనరుచుండుఁ బుంగవకురంగ శ్రీమాతృభూతలింగ
సీ ఒడ్డారమం చన నొరగొడ్డె మన గను సముకునా పరోక్తి యదరుచుండుఁ
జతురోక్తిసంజ్ఞయై చనుఁ జదురం చనఁ ద్వ్యర్థితోక్తి వెలయును బన రనంగ
గ్రచ్చు కొతుకు నాఁగ గ్రస్తాఖ్య విలసిల్లు సోల్లుంఠనం బొప్పు నుల్లస మన
బూతునా బూమెనా బూకనా బూటక మ్మనగను వేసట మనఁగ గొడిమె
యనఁగను నబద్ధసంజ్ఞయై యలరుచుండు నిజ మనఁగ నిక్కువం బన నిక్కమనఁగ
నేటు నాఁగను సత్యంబు నెగడుచుండు మాతృభూత జగత్త్రయీ మాతృభూత
ఆ జల్లి బురుద బొంకు పొల్లు దబ్బఱ కల్ల దబ్బు తక్కుటక్కు తవలి తవలి
తసుకు నసుకు దుష్టు తటవట తవ రవ సట వాలికిక్కు నా ననత్య మరవ 119
తే శ్రీలు వెలయంగ నీపేరఁ జేయఁబడిన బరఁగు శాశ్వతముగను వాగ్వర్గ మిట్లు
సైకానము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీ మాతృభూత 120

శ బ్దా ది వ ర్గ ము

సీ. మ్రోత నాదు రవళి మ్రోగుడు వాగుడు సద్దు వలికిడి చప్పు డలుకు
డనఁగ శబ్దంబు దొప్పు నతిదారుణధ్వని అంపన అంకన అంపి యనఁగఁ
గ్రం దన నిలసిల్లు గలకలధ్వని దోఁచు నలబలం బన హాళాహాళి యనంగ
గొల్లన గోలకన గెల్లన రోద యనఁ దనరు దిమ్మకునా మృదంగరవము
వెలయుఁ నార్తారవంబు గీపెట్టు నాఁగఁ గంఠనినదాఖ్య యొలుగు నాఁగను జెలఁగు
నదియ సూత్కారంబుగ నైనఁ బరఁగు సీకెలంగటం చనఁగ బాలేందుమౌళి 121
సీ. ఆర్తకంఠరవాఖ్య యలరు నేడు పనంగ వెలయుఁ ఖేదధ్వని ములుగు నాఁగ
గద్గదా వెలయు గద్గదిక దగ్గుత్తిక యనగ గద్గదకంఠ మలరుచుండుఁ
దత్పాదుకృద్ధ్వని దనరును గ్రేటన అంకెనా వృషభవిరావ మొప్పు
నఱపు నాఁగఁ బకకంఠారవంబు చెలంగు శునకారవము మొఱగనఁ దనర్చు
నూళ యన జంబుకధ్వని యొప్పు నీల యనఁగఁ దస్కరసంకేతనినద మెసఁగు
జలవిహృతి కాలశబ్దంబు వెలయు నోల యనఁ బ్రతిధ్వనికుఱుమ్రోఁతయనఁదగుభవ
తే. పాట యనఁగను గానాఖ్య పరఁగుచుండు నాలతి యనంగ నాలప్తి యలరుచుండుఁ
దద్విశేషాభిధ నముల్ దనరు నేల జోల సువ్వాల యనఁగను సోమభూష 123
క. చరచర యన బిరబిర యన జరజర యన నిట్లు కొన్ని శబ్దానుకృతుల్
బరగుచు నుండును జగతిని స్ఫురితగణావేశ మాతృభూతమహేశా 124
తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుఁ గతన బరగచుండును శబ్దాదివర్గ మిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 125

నా ట్య వ ర్గ ము

సీ. వీణె వీణియ యన వీణాఖ్య రాజిల్లు వాయింపు నా దన వాదన మగుఁ
గొడుపు నా నిలసిల్లుఁ గోణాభిధానమై యొకవు నాఁగఁ బ్రవాళ మొప్పుచుండుఁ
గలివెయం చన గను గకుభంబు నిలసిల్లు దంతి యనంగను దంత్రి వెలయుఁ
నలరును గుబ్బకాయ యన నలాబువు బిగిసిన మన గఁ దద్బంధన మగుఁ
బరగు నుపవాహనామంబు బిరడ యనగ సారె మెట్లన సోపానసంజ్ఞ దనరు
మేరు వనఁగను నిలసిల్లు మేరుసంజ్ఞ భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 126
సీ. దండె దండియ యన దండవాద్యం బొప్పు దంబురా యనఁగను దుంబుర దగు
దక్కి దక్కి యనంగ ఢక్కి కిరాజిల్లు నావజం బననొప్పు నావజంబు

డవిణ యం చనఁగ నుల్లసిలు డిండిమనాఖ్య దనరుగం బనఁగను డమరు వెసఁగుఁ
దమ్మటం బన గను దవటం బనంగను దమతాభిధానంబు దనరుచుండు
దుదు మనంగను దముకునా గిడియ యనఁగ నరగజం బనఁ దద్భేదనామము లగు
డోలు నాఁగను విలసిల్లు డోలపేరు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 127

సీ. డుబుదక్క యనఁగ బుడుబుడుక్క యన గ హుడుకు నాఁ దనర్చు హుడుక్కపేరు
గుమ్మెట యనఁగను గుంభవాద్యము దోఁచు మద్దెల యనఁ దగు మర్దళంబు
జమళిగ యం చన యమళిక విలసిల్లు బాబ యం చనఁగను బూర మెసఁగుఁ
బర గుచుండు డంగుర మన దుంజనా వీరాణ మన గను వీరణంబు
కవడె యన నురుమ యనఁగఁ గరిడియనఁగఁదప్పెటయనంగవాద్యభేదములు చెలఁగుఁ
దనరు జాయ్యంకి త్రైముడి యన గఁ దాళ ముజ్జ్వలతరాంగ శ్రీమాతృభూతలింగ

సీ. చిటితాళ మనఁగను జెంగునా జేగంట యన వాద్యభేదంబు లలరుచుండుఁ
గాళె కాళ యనంగఁ గహళి విలసిల్లు బూరుగ యం చన బూరువనఁగఁ
గాహళీభేదముల్ గ్రాలు బిల్లనగ్రోవి వాసిగ్రో లనఁగను వంశనాళ
మలరు నాగస్వరం బగు నాగసర మన గంట యనంగను ఘంట యొప్పు
నుతియనఁగఁ దిత్తియన గను శ్రుతిదనర్చు నాటకత్తెయనంగను నాటరియనఁ
బాతర యనంగ నర్తకి పరఁగుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 129

సీ. ఆటయం చన గ నాట్యం బొప్పు గోలాట మనఁగ హల్లీసకం బలరుచుండు
నాట్యభేదంబుల నామము ల్దనరు జక్కిణి గుజరాతి పేరణి లనంగఁ
గంటయం చన గను గట్టర మనఁగను నాట్యబాధం బొప్పు నాట్యయోగ్య
శబ్దసంకతి పేరఁ జను జతులం చన సుగ్గళిం బన గఁ దదుక్తి వెలయుఁ
గోపు లన సారు లనఁ దీరుకు లన వెలయు నాట్యగతిభేదములపేళ్లు నాగవాస
మనఁగ భోగపుచెలువగుం పైనమేళ జతకుఁ జేరి వెలంగును జంద్రచూడ 130

సీ. మాతంగనాట్యనామం బగుఁ జిందునా దరు వనంగను ధ్రువ దనరుచుండు
గరగరిక యన సింగార మనంగను శృంగారనామంబు చెలఁగుచుండు
వీర మనంగను వీరము విలసిల్లు వక్కటికం బన వక్కన మన
నిబ్బరిక మనఁ గనికరంబనంగను గారుణ్యసంజ్ఞ యై మీఱుచుండు
నగవు నవ్వు కేరింతనాఁ దగును హాస మలఁతినగ వన లేనగ వన ముసిముసి
నగ వన ముసినగ వనఁ జిర్నగ వన నెలనగ వన స్మితంబు రాజిల్లునాగభూష 131

సీ. వెక్కిరు నాఁగను వికృతంబు విలసిల్లు నాశ్చర్యసంజ్ఞ యై యలరు సోద్య
మచ్చెరు వక్కజ మబ్బురపాటబ్రు మను దరిధి వెగడు వెఱఁగు సోద్ద

ము కటకటా హా యిరా బొలుపారుచుండును నిర్భరాశ్చర్యంబు నివ్వె ఱనఁగ
ఘోరాభిధానంబు గోర మనంగను బెట్టిదం బనఁగను వెలయుచుండు
గోరగింత యనంగను ఘోరత దగు సిగ్గురా లజ్జ యనఁగను సిబ్బితి యన
దాన యనఁ బుచ్చడీ కనఁగాను లజ్జ బొలుచుఁగడభర్త్ర్యయానొక్కపాంతనభవ
సీ. తల్లడింపు తలకు తల్లడము కలరు జసను జంకెన జంకు జడుపు జాలి
పుయిలోట జలదరింపు దిగులు వెఱ పస్కు వెఱ యుత్తలము బీతు బెదరు బెగ్గ
లుట యాజిక యుంవిల యన నప్పృతి యగు ముఖభీతి దగు మొగమోటనంగ
నద రన భయచలనాఖ్యమై విలసిల్లు గరువము పొగరు కావరము గెబ్బు
త్రుళ్లు క్రొవ్వు తిమురు త్రుళ్ళు మన్నరమ్ము పోతరం బేపునా గర్వ మొప్పుచుండు
నాము నాగ విరాజిలు నాకరంబు పుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 133
సీ. మన్నన మన్నిక మన్నిం పనంగను బహుమానసంజ్ఞ యై పరఁగుచుండు
నలు చన నెల్లిద మనఁ జౌక యనఁ దిరస్కారంబు రాజిలు నోరు పస గ
సైరణ యన గను సైఁపు దనంగను దాలిమి యన గను దాల్మి యనఁగఁ
దాళిక యన శాంతి దనరాదు నోర్మి యన నీరసం బన నీరస యన
నీసురా నూదనాఁ దగు నీర్ష్య వేర మన గఁ బగ టన నొంటమి యనఁ బగయన
నొప్పమి యనంగఁ గంటునా నొప్పు వైర ముద్ధృతకురంగ శ్రీమాతృభూతలింగ 134
సీ. ప్రతివైరనామంబు పరఁగు సూ డన గను గరకరి చలము మచ్చర మనంగ
మాత్సర్యసంజ్ఞలై మనుఁ జుమ్మటిడ జాలి చూఱురు కస్తిసా శోక మొప్పుఁ
గన లన బైడాల మనఁగను గను పనఁ గినుక యనంగను గిన్క యనఁగ
నలుక యనంగఁ జిం దనఁగఁ గాంతాళ మన గ రోస మన గఁ జింపఱ యనంగఁ
గవ రనంగను గవ రనఁ దనరుఁ గోప మువియె చుఱుకైన రవరవ యనఁగ వెలయుఁ
బ్రణయకోపంబుపాలయల్కయనఁదనర్చు మోఁడియనఁగోపమానంబుపొలుచునభవ
సీ. తనరు పేరాశ మన గ ద్రిక్క యనంగ రిమ్మ యనంగను రింట యనఁగ
వెట్టి యనంగను బిచ్చి యనంగ నుమ్మాద మనంగ నున్మాదసంజ్ఞ
యాలుడి యన గను శీలంబు విలసిల్లు బత్తి యనంగను భక్తి చెల గు
నెయ్యము నెయ్యమి నెమ్మి నేస్తము నెన కలిమి మే ల్కారిమి చెలిమి యపిలి
దాళి ప్రేముడి మచ్చిక మక్కువ యనఁ బ్రేమ దోఁచును దీరని ప్రేమ మైన
మరులనఁగఁజెల్లువలపునా బర గుచుండుయువయువతిసంభృతప్రేమ యుగ్రమూర్తి
సీ. అర్మిలి యంచవ నరులు నా నర్లన వాత్సల్యసంజ్ఞ యై పరఁగుచుండు
నిచ్చ కాయువు కోర్కి యే కట కోరిక యాస యంచనఁగఁ జెన్నలరు గాంక్షఁ

యర్థాళి విలసిల్లు నడియాస యనఁగను నంగలార్పుం చన నంగద యన
సెంజిలి యనఁగ మనికితం బనఁగఁ దుందుడు కనం దగు మనోవ్యథకు సమాఖ్య
కలఁ బనంగను స్మృతిపేరు దనరుచుండు స్మృతివిశేషంబు సోదరాఁ జెలగు మఱపు
మఱువ యనంగ విస్మృతి పరఁగుచుండు నగ్గలిక యన నుత్కర యలరు నభవ

సీ వాళి ఆతన మన నదరు నుత్సాహంబు కపటాఖ్య విలసిల్లు గబ్బిగారు
గబును కైపు కిటుకు కొదు దబ్బు కవుసు దంబనంగ నపదేశంబు వెలయుం
నెపము నెవ మనంగ నిష్కపటాభిధ నిక్కువు దంచన నెగడుచుండు
నేమఱుపాటన నేమఱిక యన మోన మనఁ బరాకనఁ బనుఁ బ్రమాద
మెచ్చరిక యెచ్చరిం పేవ యేద పదిలము హావణిక పోణిమి యన నొప్పు నవధాన
మలరు వేడ్కన వేమక యనఁగ వెంట మనఁగను గుతూహలంబు సూర్యావతంస

సీ చిత్తరము కులుకు బెడకు వెళుకు గుసుపు గొనబు మురిపము మురువు సొగసు
నిక్కు మిటారింపు సీటు మిటారము టెక్కు తెక్కర మెప్పె టెక్కు టీకు
హొరఁగు చె న్నేపార సొయ్యారము బులుపు హొయ లనఁగ విలాసమొప్పుచుండు
నవ్యయ మై యేతదర్థంబునందలి లలి యన నొకశబ్ద మలరుచుండు
శ్రేణి యన దచ్చన యనంగఁ గేరడ మన గేలియన మేలమన మందమేల మనగ
సాట యనఁద్రస్తరియనగ వాళియనఁగఁబొలుచు బరిహాసములుమాతృభూతలింగ

సీ త్రుళ్ళాట గొండ్లిసాఁ దోఁచును క్రీడాఖ్య యదిమించఁ దగుఁ జెరలాట మనఁగఁ
జను సహ.క్రీడాఖ్య సయ్యాట మనగ సయ్యాట యనంగ సైయాట యనఁగఁ
జెమరుసాఁ జెమటసా స్వేదంబు విలసిల్లుఁ బర గఁ గొం చన గను ముఱికి చెమట
ఱిచ్చపా టనఁగను ఱిచ్చసాఁ బ్రీయమా నొప్పు సంభ్రమసంజ్ఞ యుత్తలంబు
తమకము తహతహ తమి తత్తఱము చిడిముడి తరితీ పుత్తలమ్ము చిడిముడిపాటు
సాఁగఁ దనరారు హిక్కకు నామ మగుచు వెక్కనంగ వెక్కిలియన వేదవేద్య

సీ పులక లనంగను బులకర మనఁగను గగ్గురనంగను గగురనంగ
గరుదా ల్పనంగను బరగు రోమాంచంబు గొఱలు రోదన మేడ్పు గోడుసాఁగ
నావలింత యనంగ నావులింత యనంగ జృంభణసంజ్ఞయై చెలఁగుచుండు
గాత్రవినామంబు గనుపట్టు సీల్గనఁదుమ్ము నా క్షుత్సంజ్ఞ దోఁచుచుండుఁ
జనఁ బడక పవ్వళిం పనఁగను శయనముసెగడుఁ గూర్కన నిదురసా నిద్దురనఁగఁ
గరు కనఁగ నిద్ర తూఁగు తందర యనంగ మనును నిద్రావిశేషంబు మాతృభూత

సీ గుఱక యనంగను గుఱుపెట్టనంగను శోభిలుచుండును సుప్తరవము
కల యన స్వప్నాఖ్య వెలయుం నిక్కలయన నిశ్చయస్వప్నంబు నివ్వటిల్లుఁ

గలవరిం పనఁగను గలవరింత యనంగఁ గలవర మనఁగను గళవళ మన
స్వప్నభాషణముగా జరుగుచుండును మేలుకొంట యనఁగ మేలుకంట యనఁగ
మేలుకాంచుట యనఁగను మెలఁకువయన నుబవడమనంగ నవబోధమొప్పు భ్రుకుటి
యలరు బొమముడి యన స్వభావాఖ్య చెలఁగు సాజ మోజ యనంగను జంద్రచూడ
సీ. జీరుకు నాగను జీరుకుపాటునా దొట్రుపా టన గను దొట్రు నాఁగఁ
దొట్రిలుట యనంగఁ దొట్రగిల్లుట యన స్ఖలనసమాఖ్యయై వెలయుచుండు
జాఱుడు జరుగుడు జాఱుపు జాఱన గళనంబు దనరును వలి వలిపిరి
వడఁ కనఁ గంపాఖ్య యడరును వడవడఁ కన నతికంపంబు దనరుచుండుఁ
బరగుఁ బబ్బము పండుగ పండు వనఁగ నుత్సవము తద్విశేషంబు లొప్పఁ దేవ
తంతు సాకము నంపు జాతర కొలు వన వెలయుఁ సివమన దేవతావేశ మభవ 143
తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుఁ కతన బరగు శాశ్వతముగ నాట్యవర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 144

పాతాళభోగివర్గము

సీ. పాతాళనామంబు పాఁపఱగ మనంగ నేలయడు గనంగ నెగడుచుండు
బిలనామధేయంబు బెల మనంగ సొరంగ మనఁగ సొరంగయం చనఁగ నొప్పుఁ
దూము తూ టనఁగను దూపర మన గను దొండి నాఁ జిల్లి నాఁ దొలి యనంగఁ
గన్న మనంగను గనుమ యనంగను గ్రంత యనందగుఁ గందరంబు
పరియ యన గండి యనఁగను సరియనంగ బడిలియన దుంక మనరంధ్ర మదరులాఁగ
బొఱియ బొఱ్ఱె కలుగు బొక్క బొందయన గఁబొలుచు గర్తంబు శ్రీమాతృభూతలింగ
సీ. గాతము గవి యన ఖాతంబు కంటకావరణఖాతము తగు వది యనంగ
లొట్ట లొటారము లొత్తయం చన గను శోభిల్లుచుండును సుషిరసంజ్ఞ
చీఁకటి యిరులు నాఁ జెలువొందు నంధకారము పేరుగా నంధతమససంజ్ఞ
కటికచీకటి యన గను దనరారును జిమ్మచీకటి మునిచీకటి మటి
చీకటి మసక మటిమటిచీఁకటి యన నవతమసనామధేయమై యలరుచుండు
నాగముల పేరు వెలయును నాగు లనఁగ భూషికభుజంగ శ్రీమాతృభూతలింగ 146
సీ. తగు సీదరపు పెద్ద తడవులనిడుపను పాపఱేఁ డన శేషఫణికి సంజ్ఞ
కొండచిలువ యన గోనసు బగుఁ బెనుబాము నా నజగరాహ్వయము వెలయు
నీరుపా మనఁగను నీరుకట్టె యనంగ జలభుజంగము పేరు చెలఁగును మను
దిండియం చనఁగ్గను దుండుభం బగు నాగుఁబా మనఁ ద్రాచన ఫణి దనర్చుఁ
జెలఁగు సర్పభేదంబులు కట్ల పెంజర పసిరికపా మనంగ క్షుద్రాహిసంజ్ఞ
కుట్టెపురుపనిపల్కుఁ గఁ దోఁచియుండుఁ బుంగపతురంగ శ్రీమాతృభూతలింగ

సీ. పడగదాలు పనంగఁ బాము నన విసదారి యన గాలిదిండియం చనఁగఁ జిలువ
యనఁగ సర్పసమాఖ్య లలరు నాహేయమాఁ బాముది యనఁగను బాఁపది యనఁ
గుప్పస మనఁగను గుబుసం బనంగను గంచుక నామంబుగాఁ జెలంగుఁ
బడిగెనాఁ బడగనా స్ఫుట దనరారు విసము నాఁగఁ జిలు మనఁ జను విషంబు
వ్యాళసంగ్రాహినామమై వఱలు గారడీఁ డనంగను బాములవాఁ డనంగ
గారడి యనంగ మాత్రసంగతమురంగ భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 148
తే. శ్రీలు వెలయంగ నీపేర జేయుంకతనఁ బరఁగుఁ బాతాళపన్నగవర్గ మిట్లు
శైలానుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 149

న ర క వ ర్గ ము

సీ. బిడ్డ బిత్త యనంగ వెలయు దుర్గతి పంత గాసి వెతారము కారియ వెత
బాలి నొగులు నొప్పి బాద నెగులు నొవ్వ వందురు దురపిల్లు కొందలంబు
సలుపు నోవి యనంగఁ జను వ్యథయే పనా సదనంబు దగుఁ గుక్క దనము డొత్త
ద మ్మొత్తు నాఁ బీడనమ్ము విరాజిల్లు వెట్టి యనంగను కిష్టి దోఁచుఁ
జోద పల్లట మల్లట చోడుమ బడప యిడు మగబాటు బా మనఁ బరఁగు. గష్ట
మామనస్యంబు బిడ్డకు ట్టనఁ దగు దిను కన గ గుదవేదనంబుగాఁ దనరు నథవ 150
తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుంకతనఁ బరఁగు నిచ్చలును నరకవర్గ మిట్లు
శైలానుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 151

వా రి వ ర్గ ము

క. వననిధి యొప్పును బ్రాయే అన మున్నీ రనఁగఁ గడలి యన సంద్ర మనం
గను బాలవెల్లి యనఁగా వినఁబడునా క్షీరజలధి వృషభతురంగా 152
తే. మొగులువిరి నీరు నాఁగను దగు జలంబు మీఁటును హిమాంబుసంజ్ఞ పన్నీరనంగఁ
బచనయోగ్యజలాభిధ పరఁగుచుండు నెస రనంగ నఖాంకవక్త్రేందుచూడ 153
సీ. కెర దన గెర లనఁ గెర యనంగఁ దరంగ యనఁ దరఁగయనంగ నల యనంగఁ
దెర యనంగను వీచి పర గను సుడి యన నావర్తసంజ్ఞ యై యలరు బుగ్గ
యన బుద్బుదం బొప్పు నును బొట్లనఁగ బిందుపరఁగు ఫేనము నుర్వు నురుఁ గనంగఁ
దూపరాణ పుటమ్ము తూ మొప్పరము జలదారియం చనఁగను దనరును జల
నిర్గమము కమ్మకంబున నీటిలోఁద వచ్చు తృణములఁ జొరనీవిదలక ప్పేర్కు
లాఁపరా యంచు జనులు పల్కఁగను వెలయుఁ మాతృభూత జగత్త్రయీమాతృభూత.

A C No. 4835

సీ. తట్టన దరి యనఁ దనరును దీరాఖ్య దనరును బార మద్దరి యవతల
నాతల నావల నవ్వల నవ లన మీఱుచునుండును బార సంజ్ఞ
యిద్దరి యీవల నివ్వల నివల నీతల నివతల యన నలరుచుండు
దీవి లంక యనంగ ద్వీపంబు సికతాఖ్య యిసు మన నిసుకనా నెసఁగుచుండుఁ
దద్విశేషంబు నెరసునాఁ దనరు నసలు రొచ్చు పం డను సుబ్బలి రొంపి బురద
యుమ్మలి యవుజు చవుకు నా నొప్పుఁ బంక మార్యచిత్తరిరంస సూర్యావతంస
ఆ. పఱవ పఱప వఱద పఱలి పఱత పఱ్ఱు నాఁగ నిటు ప్రవాహనామ మొప్పు
వెల్లి వెల్లువ యన విలసిల్లు నధికప్రవాహనామముగఁ శివందిలింగ 156
సీ. ఓడ నావ యనంగ నొప్పుచుండుఁ దరణి పడవయుం జనఁగ నల్పతరణి దగుఁ
గల మనఁ బోతాఖ్య గనుపట్టుఁ బుట్టినా నరిగోలునాఁ గోల మలరుచుండుఁ
దేపనాఁ దెప్పనాఁ జేటిక యనగను బ్లవనామధేయంబు పరగుచుండు
నప్లుత యుపసాదిశోత్రియై విలసిల్లు దొట్టినాఁ దొట్టునాఁ దొట్టువ యన
నబుక యన నగప యనఁగ నక్రి దోఁచు ద్రోణియగు దోనె యనఁగను స్రోత మెసఁగు
కాలు నాఁగను విలసిల్లు కూడ యనగ జలసముత్క్షేపపాత్రంబు చంద్రమౌళి 157
సీ. మాలిమికాఁ దనఁ బీలికాఁ డన నోడవాఁ డన నావికాహ్వయము చెలఁగు
నచ్చిగ మన నచ్చ మనఁ దేరిననియన నలరుఁ బ్రసన్నాఖ్య కలఁత యనినఁ
గలగినది యనంగఁ గనుపట్టుఁ గలుషంబు కాలుష్య మెసగును గలఁక యనఁగ
వెలయుఁ లోతనగ గంభీరము పల్లము నవుకుఁ బల్లనఁగ నిమ్నంబు దనరు
మెట్ట యన మిట్టనాఁగను మెండు నాగ దోఁచు నుత్తాననామంబు జాలికాఁడు
జాలరి యనంగఁ గైవర్తసంజ్ఞ పరఁగు పుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 158
సీ. వల యన జాలంబు పరఁగుఁ జాల యనంగఁ దనరుచునుండుఁ దత్సదృశసంజ్ఞ
తద్భేద మొప్పు నూతనఁ గువేణిచెలంగుఁ గొడిమె యం చనఁగను బడిశ మెసఁగు
గాలమం చనగను గనుపట్టు మీను మచ్చెము చేఁప యనగ మత్స్యము తనర్చు
చొఱ చోఱ యనఁగను బరఁగు రాజీవంబు గెండె యం చనగను గండకంబు
తూల యనఁ దూర యనఁగను దోఁచు ఝషము వాలసిపమానువాలుగువాలుగయన
బేడిస యనంగ గల్లము వెలయుఁ బ్రోష్ఠ మిట్టయనమీఱు శ్రీమాతృభూతలింగ
సీ. కొఱ కొఱ్ఱ యనగను బరగు వారికంబు జెల్ల యం చనఁగను జిమము వెలయు
నలరు రొయ్య యన క్షుద్రాండజనామమై యులచనాఁ దిరికినా మల గనంగ
బొమ్మిడాయ యనంగఁ బొలుపారుచుండును మత్స్యభేదంబులు మఱియుఁ గొన్ని
యలరును శుష్కమత్స్యంబు పుప్పుచేఁపనా వరుగుచేఁ పనఁ గరువా డనంగ

నెండ్రి యన నెండ్రికయనంగ నెండ్రకాయ యనఁగ గర్కటకాభిధ యుఱుచుండు
మొసలి యనఁగను మకరంబు బొలుచు మదనసూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ

సీ. తామేలనంగను దాబేలనఁగ నల్ల దాఁబేరనఁగ దనరుఁ గమఠము
నెలకొను జలూకాఖ్య జలగయంచన నెఱ్ఱ యనఁగ మహీలత యలరుచుండు
మండూకనామంబు మనుఁ గప్పయంచన శంఖము చిందము నాఁగ బూర
గొమ్మనఁ దనరారు గొఱలును దక్షిణావర్తశంఖాభిధ వలమురి యన
క్షుద్రశంఖము దనరారు గుల్ల యనఁగఁ గవ్వ చిప్ప యనంగను గపిచిప్ప
యనఁగ జలశుక్తి దగు గవ్వ యనఁగ వెలయుచుండును వరాటమై బాలసోమభూష

సీ. నీరుకోడి యనంగ మీఱు జలాశయము బకరుడు హ్రదసంజ్ఞ మడుగనంగఁ
దనరును గాడియంచనఁగ నిపానంబు చెలమనా నుపకూప మలరుచుండుఁ
గనుకట్టు నూయినాఁగను గూపసంజ్ఞ పీనాహంబు తాఁగాడి నా జెలంగుఁ
గలుజు రాకట్టునాఁగను శిలాబద్ధమా నెగడు బుష్కరిణి నేరనంగఁ
జెఱువనంగఁ దటాకంబు గొఱలుచుండు నలుగునా జలనిర్గమస్థలము వెలయుఁ
గుంట గుంట యనంగఁ జేర్కొనఁగవచ్చు నల్పమైనది రాక మాన్యాసమేత 162

సీ. తొట్టినా దీగనాఁ దోఁచుచుండుఁ దటాక పూర్వదేశాభిధ పొలుచుఁ గొలను
కొలఁకు నాఁగఁ బరసి వెలయును మెచ్చనాఁ బడియయంచనఁగను బడె యనంగ
బల్వలనామంబు బావి డిగ్గియ యన నగు వాపి యూవాల మలరు బావి
యనఁగఁ గ్రీడాఖాతమై కనుపట్టుఁ గేళాకూళి యనఁగఁ గేళావళి యనఁ
జెలఁగునేఱన నది తద్విశేషసంజ్ఞ యమరుఁ బెన్న యనంగను జమున యనఁగఁ
దనరు రేవన కలిశావతారమార్గ ముద్ధృతకురంగ శ్రీమాతృభూతలింగ 163

సీ. కయ్య కాలువ యన గనుపట్టుఁ గుల్య కూడలి యనఁ దద్భేద మలరుచుండుఁ
దొగ తొవ కలువ నా దోఁచు నుత్పలము తామర తమ్మి యనఁగఁ బద్మము చెలంగుఁ
జెంగల్వ కెందొవ చెందొగ యనఁగను హల్లకసంజ్ఞయై యలరుచుండుఁ
గెందమ్మి చెందమ్మి కెందామర యన రక్తోత్పలసంజ్ఞయై యొప్పుచుండుఁ
గైరవాభిధగాఁ దెల్లకల్వ యనఁగ వెలయుఁ దెలిదమ్మి వెరిదమ్మి వెల్లదమ్మి
తెల్లదమ్మి యనంగను దేజరిల్లుఁ బుండరీకంబు శ్రీమాతృభూతలింగ 164

సీ. నల్లగల్వ యనంగఁ జెల్లు నీలోత్పలంబు లలరు నుత్పలభేద మల్లి యనఁగఁ
బ్రాచి నీరాకు నా వారిపర్ణి చెలంగు నాఁ జన శైవలనామ మెసఁగు
వంతరతామర యనఁగఁ దద్భేదమాఁ దోఁచు మృణాళంబు
గ్రోవి యనంగను గోలునా [illegible]మాఁ దనరు

గమలఖండంబు కేసరం బమరు నకరు వనఁగ రేకన సంవత్తి కాఖ్య చెల్లఁ
బొలుచుఁ గర్ణిక దుద్దునా ముద్ద యనఁగఁ బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ
తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుకతనఁ బరఁగుశాశ్వతముగ వారివర్గ మిట్లు
గైకొనుము దిని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీ మాతృభూత 166

శా. శ్రీకైలాసనివాస వాసవనతాంఘ్రిద్వంద్వ ద్వంద్వాదిదూ
రీకారాంచితభావ భావభవభూభృద్వజ్ర వజ్రప్రభో
ద్రేకస్పర్ధివపుష్క పుష్కలదయార్ద్రీభూత భూతావనా
లోకాలోకహితప్రచారణ రణాలోపస్ఫురన్మానసా 167

చ. నిరతిశయైకభక్తిమదనీకరమాకర మారమారకా
నరసముఖేందుకాంతిజితసారసవార నవ నవాదిఖే
చరభుజగాలయాంశ పృథుచాపకలాప కరాకలాపసుం
దర కరుణాసుధాముదితదాసవనా నవనావనాదరా 168

గద్య ఇది శ్రీమత్పరమేశ్వరం పణాకటాక్షసంప్రాప్త సర్వజ్ఞత్వాదికతిపయగుణ స్వసా
మ్యతదితరసకలగుణనిరాపమ్యానేకుహిమాచలఖ్యాత మహోద్దండకవి బిరుదప్రశస్త
సీతారామార్యవర్యతనూజాత శౌర్యధైర్యస్థైర్యాదిసకలగుణచిరత్న రత్నరత్నాకర
శ్రీతజనశ్రీకర కోటిసమాఖ్య వంశసుధాపయోధిరాకాశశాంక ఘంటికాతురగ
సితాతపత్ర హనుమద్ధ్వజ మకరకేతన దివాదీప నవవిధభేరికాదినిఖిలబిరుదాంక
బృహదంబికాకటాక్షసంజాతసామ్రాజ్యధురంధర విమలయశోబంధుర కర్ణాటచోళ
పాండ్యమహీపాలాదిసంస్తూయమాన శ్రీరాయరఘునాథమహీనాథ సభాంకణ బిరు
దాయమాన ఆర్యమతచర్య వేంకనార్యప్రణీతం బైనయాంధ్రభాషార్ణవంబునందుఁ
ప్రథమకాండము సంపూర్ణము

ద్వితీయకాండము

క శ్రీరఘునాథాఖ్యాకమహీరమణమనోబ్జభృంగ హీరనిభాంగా
వారణదైత్యవిభంగా భూరిగుణనికేత మాతృభూతమహేశా 1

క ధరణి పుర శైల వన మృగ నర వర్ణచతుష్కవర్గ సద్ధత నాచే
విరచిత మగు నీకాండము స్ఫురితగుణనికేత మాతృభూతమహేశా 2

భూ వర్గము

ఆ పుడమి నేల యనిన భూవాచకం బగుఁ బొల మనంగ నూరిపొత్తు నేల
కృష్టభూమి వెలయు రేగడ రేవడ యనఁగ విమలకీర్తి సాంబమూర్తి 3

ఆ గరువు గరుసు నాఁగ ఖరభూమి విలసిల్లు దువర తుస్సి నాఁగఁ దువరభూమి
వితెగినాఁగ స్ఫోటపృథివికి సంజ్ఞయా జవసు నా నమోర్వి సాంబమూర్తి 4

సీ మృత్తికాహ్వయములౌ మిత్తిక యుం చన మట్టియుం చన గను మన్ననంగ
శుద్ధమృత్తిక యొప్పు సుద్దయుం చన మీఱు బంకమన్ననఁగఁ గుంభకరమృత్తు
చౌడు కారపుమన్ను చవుడన నూషరమృత్సంజ్ఞ దోఁచుఁ దత్పృథివిపేరు
లు ప్పనఁ జౌ డన నూసర యన నొప్పు శేడెకా నమరుఁ బిచ్ఛిలధరిత్రి
ధరణి విస్తారనిమ్నమై తనరెనేని బాడువ బయువ యనగను బరఁగుచుండు
మెట్ట మెరక యనంగను మెఱయుచుండు స్థలికి సంజ్ఞలు మాతృభూతాభిధాన 5

తే పరఁగు నెద్దడినేలన మరుధరిత్రి కొఱ కనంగను బీడునాఁ గొఱ వనంగఁ
గంచెయన నప్రహాతభూమి కాఖ్య లెసఁగుఁ బడగ మడి యనఁగా నదీప్రాంతమభవ

సీ పాండవబీడునాఁ బరఁగుఁ జిరాప్రహాతము పాడు నాఁగను దనరు నప్ర
హాతవిశేషము జగం బన లోక మొప్పారు నాణెమం చనఁగ దేశాహ్వయంబు
నాడునా జనపదనామధేయం బగు సీమన దుర్గాఖ్యభూమి వెలయు
వంటెమం చనఁగను వణితమం చనఁగను సీమైకదేశ మై వెలఁగుచుండు
మన్నె మన మండె మనఁగను మాడె మనగ దుర్గమస్థలనామ మై తోఁచుచుండు
నీరుమం బనఁ గ్రీ నీరునేల యనఁగ ఖ్యాతిగాంచు ననూపంబు మాతృభూత 7

సీ మొరపనేల యనంగ మొరసునేల యనంగ శర్కరిలావనీసఁజ్ఞ దు నాఁగ
గోష్ఠంబు దొడ్డి నాఁ గొమర్చు చెంట నా ...మరతంపర యనఁ

బిలపథంబుగఁ దోఁచు వరసంధి చేరువ కట్ట కత్తువ కర గనిమ యనఁగ
సేతువిశేషంబు చెలగుచు మడువరాఁ బుట్టన వల్మీక మొప్పుచుండుఁ
గోయ యనఁ దదగ్రభూమి యా మార్గంబు తెరువు త్రోవ దారి తెన్ను వరవ
చనుప పదవ చొప్పు జాడ డొంక యనంగఁ బొలుచుచుండు మాతృభూతలింగ

సీ॥ బాట యనంగను బండిబాటనఁ దగు ఘంటాపథము దోఁచుఁ గాలిత్రోవ
యన నేకపది గిర్య యన మొప్పు వరవ నా నుపనిష్క్రరం బొప్పు నుక్కాళి యనఁ
బరగు మెట్టనఁ గూ కపట్టునేల యనంగఁ గూడనేల యనంగఁ గ్రోశ మదియె
పరువునేల యటంచు బలుకుదు రీకవు లిరుపర్వునేల ముప్పరువునేల
యనినఁ గ్రోశద్వయత్రయాఖ్యలు చెలంగు నామడ యనంగ యోజనం బగుచు గనుమ
యనినఁ గాంతార మగు లవణాకరంబు వెలయు నుప్పల మనఁగను వేదవేద్య 9
శ్రీలఁ వెలయంగ నీపేరఁ జేయుకతన బరఁగు శాశ్వతముగ భూమివర్గ మిల్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 10

పురవర్గము

ప్రోలు వీడు నాఁగఁ బురసంజ్ఞలై యొప్పుఁ గందినాఁగ నోరుఁగల్లు నాఁగఁ
దిరిచనాపలి యనఁ బురవిశేషము లగు వాడ యనఁగ వాటి పల్లెలు వథవ 11

అంగడి పులిగనా నాపణసంజ్ఞలౌఁ బేట యం చనఁగను విపణి యొప్పు
రచ్చనా రథ్యయౌఁ బ్రాకార మగుఁ గోట యన నుపసాలాఖ్య యగు నరాబు
వా నలంగంటన-నలవరి నా వప్ర మగును సాలావయవాఖ్య కొత్త
క మ్మన వరణశృంగ మ్మగుఁ గొమ్మునాఁ బ్రాచీనసంజ్ఞలు పరఁగుచుండు
వెలుగు కల్లి యనంగను వలవ యనిన వల్లికాస్యూతవృతి భిత్తి పరఁగు గోడ
యనినఁ దృణముఖ్యకృతిభిత్తికాఖ్య చెల్లు దడి తడిక తడు కన గను దక్షశిక్ష

సీ॥ పొరకటి యిదుపు వాఁ బొసఁగు ద్వారప్రాంత శుద్యము మదురు మగలనఁగుద్య
పాలికయై యొప్పు భాసిల్లు గృహసంజ్ఞ దీము దీమం బిల్లు గీ మనంగఁ
దావన రావనఁ దానకం బనఁగను దావలం బనఁగను దలముపేరు
లిరవు ప ట్టిమ్ము చో టిక్కువ నెల విక్క నెప్పు కంగవ టెంకి నిట్ట యనఁగ
స్థాన మగు నగ రనఁగ రాజగృహనామధేయ మా రాణివాస మంతిపుర మనఁగ
నలరు శుద్ధాంత మట్టడి యనఁగ నట్ట మలరు దగు శాల కొట్టము చనఁగ నథవ

సీ॥ వాకిఁజారము వాజార మనునివి కెంపును మోసాల మొగసాల మోన లనెడి
నివిమూ దు నంతైమ నెసఁగును ముఖశాల కలరుఁ ద్రికాలాఖ్య యగును జేట

కొల్లా రనఁగఁ బట్టుకొల్లారు నలుసాల యనఁ జతుశ్శాలయౌ నల్పగృహము
కొంప లొం పనఁ దగు గుడిసె నా గుడుసు నా నీరెండు వెలయుఁ గుటీరమునకు
నలకుటీరంబె యానేయ మైన నిలువ రమన నిలువార మనఁగాను రహికిసెక్క
జవికె యనఁ జవిర యనఁగఁ జనుఁ జతుష్కమాకుటి ల్లనఁ బర్ణగేహము దగుభవ

సీ. బొమ్మరి ల్లనఁగను బుత్రికాగృహ మొప్పుఁ గుంజంబు పొదరి ల్లనం జెలంగు
సజ్జార మనఁగను సామజాగార మా లాయ మం చన మందురాఖ్య వెలయుఁ
బండరువం చన బండారమం చన బొక్కస మం చనఁ బొనఁగుచుండు
నల్లభాండాగార మలశిల్పశాలాఖ్య దనరును దంకసాలనఁ గొటారు
కొట్ట మనిపల్కఁగాఁదగు గోష్ఠగృహము ప్రపకు నభిధానమగుఁ జలిపందిరి యన
బంది లనఁ బంది రనఁగను బరఁగుఁ గాయ మానసంజ్ఞ బులు విఖ్యాతమాతృభూత

సీ. చప్పరం బనఁగను జనుఁ గాయమానవిశేషంబు కురుజానా స్థిరరథ మగు
దోరసా కనఁగను నోరసా కనఁగను బాదలి యం చన బరఁగుచుండు
భిత్త్యధఃకృతగృహాభిధ దేవళంబునా దేవాలయాఖ్యలై తేజరిల్లు
గుడి కోవెల యనంగ నదరు వర్తులదీర్ఘ దేవాలయము లల్ప దేవవసతి
చనును దద్దళ మనఁగ వాసగృహసంజ్ఞ నజ యనఁగ నోవర యనఁగ నలరు మూలి
కాగృహాభిధ పురిటిల్లు నాఁగఁ దనరు మండపం బన మంటపాహ్వయ మగుభవ

సీ. హర్మ్యాఖ్య మిద్దనా నలరు నట్టిక యన మచ్చునా నల్పహర్మ్యంబు వెలయు
మే డన సజ్జన మేలుమ చ్చనఁగను నుప్పరిగన సౌధ మొప్పుచుండుఁ
గంకర బెండడి గార పోద యనంగ లేపవిశేషమై లోఁబడఁదగును
మాడుగు మాడువు మాలెయం చనఁగను బ్రాసాదభేదమై పరఁగుచుండు
నేలమాళి నా భూమ్యంతరాలయమ్ము దనరు సోరణగండి నాఁగను గవాక్ష
మగును లంకనఁగాఁ బ్రకోష్ఠాఖ్య మీఱు గడపయన దేహళీసంజ్ఞ యదరు నభవ

తే. సిగర మనఁగను విలసిల్లు శిఖరిసంజ్ఞ పొలుచు శిఖరపుఁగొనపేరు మొరుసాఁగ
మూలకొత్తళములు చెల్లు బురుజు లనఁగ, భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 18

క. పెర దనఁ బెర లనఁ బెళ్లనఁ, బరఁగుఁ గృహపృష్ఠసీమ పంచ యన న్మం,
దిరనికట మొప్పు నంగణ, మెఱుఁగం దగు ముంగిలి యన నిందువతంసా 19

సీ. దూలమం చన గృహస్థూలతిర్యగ్దారు సంజ్ఞయై విలసిల్లు స్తంభసంజ్ఞ
మనుచుండు రాదు కంబమ్మన మొగరాడు మొగరంబు నాఁగను దగు నికేత
నాగ్రిమ స్తంభాఖ్య యాలయాధారదీర్ఘ స్తంభసంజ్ఞ నిట్రాదు నిట్ట
రా దనఁదగు ఛదిరాధార మగు వాస మనఁగాను బెండెయం చనఁగ గేహ

తిర్యగాబద్ధదండంబు తేజరిల్లుఁ జిలుకకొయ్యన వడెనాఁగ వెలఁగుచుండు
నాగదంతక మెలిసెనా వలరు భిత్తి కాచ్ఛవిస్పందిసంజ్ఞయై యచ్ఛదేహ 20

సీ. కోఁపుమా రనఁగను కోఁచు నంతచ్ఛది కొణిగమా రనఁగ నగు న్వలీక
ములరుఁ గోవ యనంగ వలభి టంకవఁగను దనరు విటంకంబు దారబంద
మన ద్వారబంధ మొప్పను తోరణ మనంగ నవు బహిర్ద్వారంబు గవని గవిని
గవఁకు గవను నాఁగ దివురు గోపురసంజ్ఞ లరఁ గరుఁ గన వేదియై తిలిర్చు
దిన్నె దిబ్బ యనంగ హస్తినఖ మొప్పుఁదలు పనఁ గవాట మా బోరుతలుపు నాఁగ
గళయుంగకవాటసంజ్ఞయై తనరు గంద పట్టెనా స్కంధపట్టిక పఱలు నభవ 21

సీ. కోలుమ్రా నుదుకనాఁ బోలుఁ గవాటమూ లాలవాలాభిద యర్గళాఖ్య
గడియనాఁ దగును బీగము తాళ మనఁగ నయోమయార్గళవిశేషోక్తి యొప్పుఁ
దదవయవాఖ్యయై తనరు గొల్లె మనంగఁ దాఁప మెట్టిక తంతె తాఁపరంబు
మెటిక మెట్టనఁగను మెఱయుం సోపానంబు నిశ్రేణి కాఖ్యయా నిచ్చెన యనఁ
బొరక చీఁపురుకట్ట చీఁపు రనిపల్కఁ దగును సమ్మార్జనికిని కెత్తనఁ జెదార
మనిన నవకర మొప్పును నలు కనంగ నమరు నుపలేపకద్రవ్య మమరవంద్య 22

సీ. కలువడంబు కలాపి కలయంపి చానపి యన గోముఖాఖ్యలై యలరుచుండు
రంగవల్లాఖ్య యై రాజిల్లు మ్రుగ్గన మొగవాళ మనఁగను దగును నిస్స
రణము మెల్లన నికర్షణ మొప్పు లోఁగిలి యన వాస్తుసంజ్ఞయై తనరుచుండు
నూరు పుప్పము గ్రామ మొప్పు శూన్యగ్రామ వాచకంబై యుండుఁ బా డనంగఁ
బల్లె యనఁ బల్లి యగును వ్రేపల్లె యనిన గొల్లపల్లె యనంగను ఘోష మగును
గూడె మని గోడె మనియనుకొందు రార్యు లెల్లఁ బక్కణమునకు బాలేందుమౌళి

క. పొలిమే రన గడి యనఁగాఁ బొలిమెర యన సెల్ల యనఁగఁ బోలును సీమా
స్థలనామధేయములు నిశ్చలతరసుఖకృతి శ్రీశైలాధిపతీ. 24

తే. అగడిత యగడ్త యనఁగ ఖేయంబు దనరు మందుపట్టడపేరు చెన్నొందు బాణ
శాల యనఁగను దక్షిణజనము వెలయుఁ నిమితగాం డ్లనఁగా సుగంధికబరీక. 25

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుఁ కతనఁ బరఁగు శాశ్వతముగఁ బురవర్గ మిట్లు
జైకొనుము దీని భక్తసంఘాభిమాని, మాతృభూత జగత్త్రయీమాతృభూత 26

శైలవర్గము

క. మెట్టనఁ గొండ దన మల యన గట్టన గుబ్బలి యనంగఁ గరువ యనంగా
గుట్ట యనఁ దిప్ప యనఁ గన్పట్టును శైలాఖ్య లార్యభావితచర్యా 27

సీ. చుట్టుకొండ దన మేరగట్టనఁ జక్రవాళాచలసంజ్ఞ శైల యలరుఁ బొడుపు
కొండ దనఁ దూరుపుకొండ నా నుదయాద్రి యమరు నస్తాద్రి పడమటికొండ
క్రుంకుకొండ యన నగు న్మంచుకొండనా వలిమల యనఁగ గుబ్బలిదొర యనఁ
బ్రాలేయశైలంబు పరఁగుఁ గవ్వపుగొండ తరిగట్టు నాఁగ మందరము వెలయుఁ
ద్రోణపర్వత మొప్పు మందుల యనఁగఁ దనరు మడికానుగట్టునాఁగను శివాద్రి
వింధ్యశైలాభిధాన మా వింజ మనఁగ మాతృభూతేశ దుష్కృతమత్స్యదాశ. 28

సీ. రాయి కల్లనఁగ శిలాఖ్య యౌఁ జట్టన ష్మామగ్నశిల యొప్పుఁ గాఁపటాయి
చలుప యం చనఁగను జనుఁ బక్షహీనశిలాఖ్య బం దన విశాలశిల యొప్పు
వర్తులశిలపేరు వఱలు గుం డనఁగను మొరప మనఁగను శర్కర దనర్చుఁ
బలుగురా యనఁగను బాండుశిలాఖ్య యౌ బలపమం చనఁగను జెలఁగు ఖటిక
యిటుక యిట్టిక యిట్రిక యిటిక యనఁగ నిష్టకం బొప్పుమిదుగ రాయి యన సూది
రాయి యనఁగను గరినశిలాఖ్య యొనఁగు మూర్ధధృతగంగ శ్రీమాతృభూతలింగ

సీ. శిఖరాఖ్య యొప్పును సిగరము గుబ్బ పే టనఁ జఱి జఱియ పదరు పణ కవ
నెగడుఁ బ్రపాతంబు నెత్తమం చన బ్రస్థ మలరును సెల యన నడరు నంబు
జన్మదేశాఖ్య యుత్స్యాఖ్యయౌ నూటన బుగ్గయం చనఁగను మెగ్గ యనఁగఁ
నుత్సవిశేషమై యొనరును దొన యన ద్రోణవాచకముగాఁ దోఁచుచుండుఁ
బాఱు దనఁగఁ బ్రవాహమౌ వాక యనఁగవాఁ గనఁగ సెలయేఱు నా బ్రంతయనఁగ
నచలనదియొప్పుఁ గోనయం చనఁగ శైల దీర్ఘకోణంబు విలసిల్లు దివ్యతేజ 30

తే. గొంది యనఁగను గిర్యల్పకోణ మొప్పు లోయయనఁ లోద్దియనఁగఁ బొల్పొందుచుండు
నచలమధ్యధరాఖ్య వాయ యని పల్కు శైలసంశ్లిష్టభూమి యౌఁ జంద్రమౌళి 31

తే. గని యనఁగ నాకరం బగు గైరికంబు జేగుఱం చన విలసిల్లుఁ జెలఁగును గుహ
గవి యనఁగ గాజు గాదు నాఁగను దనర్చు, ధాతునామంబు మాతృభూతాభిధాన

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుకతనఁ, బరఁగు శాశ్వతముగ శైలవర్గ మిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని, మాతృభూత జగత్త్రయీమాతృభూత. 33

వనౌషధివర్గము

సీ. అడవి కాన యనంగ నటవి యై తగును బేరడవి నాఁగను నరణ్యాని చెలఁగు
దోఁటయం చనఁగను దోఁచు గృహారామ ముపవనసంజ్ఞ యై యుండుఁ దోఁపు
నాఁగను బ్రమదవనాభిధయౌను సిం గారఁపుఁదోఁటన బారు బంతి
పదుపు చాల్ చాలుపు పౌఁజు పొరిది చాలు నాఁగను బంక్తి నామ మగును

రేక యనఁగను రేఖయై రీతిగాంచు గర యనఁగఁ దద్విశేషమై పరగుచుండు
దోర యన దొంతి యనఁగను దొంతర యనఁ దనరు నుత్పంక్తి మాతృభూతాఖ్యలింగ

సీ. మొలక మొలవ మొక్క మోక మో సీరిక మొటిక నా నంకురం బొప్పుచుండు
నా ఱటం బనఁగను మిాఱు వాప్యాంకురావలి కోడ యనఁగను బొలుచుఁ దద్వి
శేషనామంబు కసి యన పద యనఁగఁ దన్నిరంతరపంక్తి దనరుచుండు
మ్రాఁకు మ్రా ననఁగ వనోకహసంజ్ఞయౌఁ జెట్టన నోషధి చెప్పఁబడును
పండినది యన ఫలిత మా వంధ్యసంజ్ఞ యగును గొడ్డనఁ బుష్పితం బగును బూచి
న దనఁ గోరకితం బొప్పు నని చిన దనఁ జెలఁగుఁ బల్లవితము చిగిర్చిన వన భవ 35

సీ. పొదు పొ టనఁగ నొప్పును స్తంబనామంబు గుల్మ యం చనఁగను క్షుపసమాఖ్య
పొద కీరము పొదనాఁ బొలుచు గుల్మాభిధ తీఁగ తీవ యన లతిక దనర్చు
లతికావిశేషం బలసునాఁగఁ జెన్నొందు నలరు లతాప్రతానినియుఁ జొంప
మనఁగఁ బొదవు పొద గనఁగను చ్ఛాయమా. బోల్పికాండము మొదల్మొద్దనఁగను
ప్రగ్గ యనఁ బుంగ యనఁగను బరఁగుచుండు స్కంధశాఖాఖ్య కొమ్మనఁగాను శాఖ
వెలయుఁ జుండ యనంగను విశతశాఖ పరఁగును సుగంధి కుంతలాంబానమేత 36

సీ. రెమ్మ రెబ్బ రివట రివ్వ సెలగ చివ్వ చివక మల్లె జబర చివర సురిగ
బలుగు గోల బరగు సెల యన నుపశాఖ చెలఁగు నూడ యనంగ శిఫ దనర్చుఁ
దల కొన మొన యన నలరు వగ్రాభిధ వేరన దుం పన వెలయు మూల
మొనరుఁ జే గనఁ జేవ యనఁగ సారము పేరు తొడు పట్ట తోలుక తోలు చెక్క
తొంట చెక్కు తడప యంట త్వగాఖ్యయా త్వగవయవము దనరు బరదునాఁగఁ
బరఁగు నార యనిన వల్కలసంజ్ఞయై మాతృభూత లోకమాతృభూత 37

సీ. ముల్లు వసి యనఁగను జెలఁగుఁ గంటకసంజ్ఞ తొడుగఱ్ఱ యాడిక నుసుము కంప
యనఁ దనర్చును గం-కాదిభారము కట్టె కట్టియ నాఁగను గాష్ఠ మొప్పుఁ
దనరుఁ గొయ్య యనంగ దారుసమాఖ్యయై దుంగయనంగను స్థూలదారు
ఖండంబు వెలయుఁ జెక్కనఁగఁ దద్దారుభేదంబు పే డన సూక్ష్మదారుభేద
మగును జిదుగన సమిధాఖ్యయలరుఁ దొట్టి తొట్రు తొఱ్ఱ తొఱట యనఁ దోఁచుఁ గోట
రమ్ము గొల యనఁగాను వల్లరియొనంగుఁ బత్తి రా కనఁ బర్ణమాఁ బార్వతీశ 38

సీ. ఛదరపస్సంజ్ఞయౌ పద యనఁ జిగు రిగురు తలి రనంగ మిాఱును గిసలయ
నామధేయము పై రనంగను బయిరు నా పసి యనఁగాను సస్యము చెలంగుఁ
దొడిమె నా వృంతంబు దోఁచుఁ బండనఁగ ఫలం బొప్పుచుండు శలాటు వగును
గా యనఁ బిందనఁగాను బాలశలాటువు చను బాఁదిం దినాఁ బూప యనఁగఁ

ప్రబలు నత్యంతబాలశలాటుసంజ్ఞ మనుచు శుష్కశలాటునామంబు వట్టు
వరు గనంగను బీజాఖ్య పరఁగు విత్తు విత్తనము గింజ గిజ రన వెలయు నీశ 39

సీ. పేసి మనంగను పేశాఖ్య విలసిల్లుఁ బసరు పస రనంగ స్వరస మొప్పఁ
బసరుమొగ్గ యనంగఁ బసిమొగ్గ యన గను క్షారకనామ మై మీఱును నన
యనఁగను గోరకం బమరుఁ గుచ్చన గుత్తి యన గుని యనఁగ గుచ్ఛాఖ్య దనరు
మొగ్గన మొగడన ముకుళంబు దగు నొప్పుఁ బూ పూవు పువ్వు పువు విరి యలరు
నా సుమం బగు బూఁదేనె నాఁగఁ బుష్ప రసము పుష్పాదియనఁగఁ బరాగ మొప్పు
నవితనిజదాస త్రిశిరఃపురాధివాస మూర్ధధృతగంగ శ్రీమాతృభూతలింగ 40

సీ. మొల్లలు మల్లెలు మొదలైనశబ్దము లుపహుతను దమదుపుష్పముల దెలుపు
జొన్నలు రాగులు మున్నగశబ్దము లుపహుతను దమతమఫలము లగును
గంద పసుపు మొదల్గాఁగలయవి యేకవచన మై నిజమూలవాచ్యము లగు
గంజాయి మొదలుగాఁ గలిగినయవియెల్లఁ బత్రసమాఖ్యలై పరఁగుచుండు
నంగు లగువృక్షముల పేరు లంగములుగఁ బత్రఫలపుష్పములయందు బరగుచుండు
నవలఁ జెప్పెద వృక్షభేదాఖ్య లెల్ల భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 41

సీ. రావియుఁ జనఁ గుంజరాశన మగు గంగ రావియం చనఁగను ప్లక్షదారు
వెలఁగయం చనఁగఁ గపిత్థంబు చెలువగు నత్తి మేడి యనంగ నవు నుదుంబ
రంబు కాకోదుంబరంబు మీఱుచు గాకి మేడియం చన బొమ్మమేడి యనఁగఁ
గప్రరపుటనఁటి నా గాను నేడాకుల యనంటివా సప్తపర్ణాఖ్య దనరు
రేల యం చనఁ బరఁగునారేవతంబు నిమ్మయం చనఁగా జంభలమ్ము దోఁచు
నదియె గొప్పైన గజనిమ్మ యనఁగఁ దగుచు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ. వరుణనామము లులిమిరి యన మొగలింగ నాఁగ నిసుకమ్రాను నాఁగఁ దనరుఁ
బొన్నయం చన గను బున్నాగమా సుర పున్నాగ మా సురపొన్న యనఁగ
వారిజమం చన బారిజమం చనఁ బారిభద్రాఖ్యయై మీఱు సెమ్మి
యన సేమిసంజ్ఞయా సంబాళ మనఁగను నామ్రాతకాఖ్యయై యలరు నిప్ప
యన మధూకంబు నీరిప్ప యన మధూలక మగుఁ దగు గోను గోఁ గనఁగను సుపీలు
కందరాళము కొండగోఁ గనఁగఁ గొండ గో నవఁగఁ బరఁగుఁ ద్రిశిరఃపురనిలయ

సీ. ఊడుగు నాగను నొప్పు నంకోలంబు నెగడుఁ గింశుకము మోదుగ యనంగఁ
బ్రబ్బ ప్రబ్బలి యనఁ బరఁగు వేకసపంజ్ఞ శిగ్రువు మునగ నాఁ జెలఁగుచుండు
మధుశిగ్రునామమై మను నెఱ్ఱమునగ తినయ్యమునగ యనఁగ గారుమునగ యన
వనశిగ్రునామమై తనరుఁ గుంకు దనంగ ఫేనిలసంజ్ఞ యా బిల్వసంజ్ఞ

పరఁగు మారే డనంగను ప్లక్షసంజ్ఞ నివ్వటియు జువ్వి యనఁ గలుజువ్వి యనఁగఁ
గూఁటపర్కటియగును న్యగ్రోధ మగును మఱ్ఱి యనఁగ జగన్నేత మాతృభూత

సీ. లొద్దుగ నాఁగను లోధ్రమౌ మామిడి మావి యనంగ నామ్ర మగుఁ దియ్య
మామిడి యన తెలమావి యన్నను సహకారనామంబుగా మీఱుచుండు
గుగ్గిల మం చన గుగ్గులువు దనర్చు విరిగి యం చనఁగను వెలయుఁ శేలు
క్షుద్రశేల్వాఖ్య యగును నక్కవిరిగిసా శ్రీపర్ణికాఖ్యయై చెలఁగు రేఁగ
నంగఁ గర్కంధువు దనర్చు గంగరేఁ గనంగ లఘుచాఖ్య కమ్మరే గనఁగ నక్క
రే యనఁగ వెలయును చుప్రాను వెలమ నాగ భవ మొప్పుచుండును నాగభూవ

సీ. ముండ్లువెలమ యనంగఁ జెలఁగును స్వాదుకంటకనామధేయ మీడ యనఁ బరఁగు
సైరావతాభిధ నారద బ్బనఁగ నారంగాభిధానమై ప్రబలుచుండు
నేరే డనంగను నేరే డనంగను జంబూసమాఖ్యలై చనును గాక
నేరే డనఁగ నక్కనేరే డనఁగ నేల నేరే డనఁగ జన్నసారహిగను
భూజంబు నామంబు పొల్చుఁ దిందుకసంజ్ఞఁ దుమికి యనంగను డుమ్మిక యనఁ
బ్రక్కి బ్రక్కె యనం బిచులంబుదనరు గుమ్ము డనఁగను గుముదికసమ్మతిపడుఁ
గడిమి కదంబ యటం చనఁబడుఁ గదంబ మదరు భల్లాతకియుం జీడియన మహోక

సీ. చింత యనంగను జించయాఁ దత్ఫలై కాంశంబు గుడిసెయం చనఁగ వెలయుఁ
బిచ్చ యనంగఁ దద్బీజంబు విలసిల్లు వేగి వేగినఁ యన వెలయుఁ బీత
సాలాఖ్యగా సాలసంజ్ఞగాఁ దగు నిమ మద్దియ నా నల్లమద్ది యనఁగఁ
కాలయం చనఁగను బరఁగును క్షీరికాహ్వయము గార యనంగ నలరు నింగు
దియుం బిరాజిలుఁ బూరణి తేజరిల్లు బూరుగం చన గను గొండబూరుగయనఁ
గాను జముఁ గూటశాల్మలి కాను గన గ దనరును గరంజసంజ్ఞ యంధకవిరోధి 47

సీ. నెమలియడుగుమ్రాను నెమిలియుం చనఁగను బూతికరంజంబు పొల్చుఁ జంద్ర
యన ఖదిరం బొప్పు నరిమేద మలరును దుమ్మయం చనఁ దెల్లతుమ్మ యనఁగ
విట్ఖదిరాఖ్యయై వెలయును గదరమా సుంద్రస యనఁగను సుంద్ర యనఁగ
నేరండనామమై మీఱు నాముద మన జమ్మియం చనఁగను శమి దనర్చు
మంగ యనఁగను మదననామంబు చెలఁగు దేవదారి యనంజను దేవదారు
పాటలి పొసంగుఁ గలిగొట్టు పాదిరి యన భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 48

సీ. కచ్చగ చ్చనఁ జెల్వుఁ గాంచుఁ గాచస్థాలి ప్రేంకద మనఁగను బ్రేంకణ మనఁ
దోఁచుఁ బ్రియంగువు దుండిల మనఁగను దుండిక యనఁగను దుంటుకమనఁ
శెద్దమ్రా నినఁగను బెమ్మ్రా నన న్నవా నింబనామములుగా నెగడుచుండు

శింశుపాహ్వామ మై చెలఁగు నిరుగు దన దిరిసెను గిరిసెను దిరిసెన మనఁ
జను శిరీషాఖ్య సంపంగి సంపెఁగ యనఁ జంపకాహ్వయ మూను బొగడ
యనఁగ వకుళంబు దనరును నమ్మిక మీఱు నుసిరిక యటం చనన్నెలయుసిరికయన
నలరు భూధాత్రి తాడియనన్ విభీతకంబు విలసిల్లుచుండును సాంబమూర్తి 49

సీ. కరకయం చనఁగను బరఁగు హరీతకి యళదియం చనఁగను హళది యనఁగ
సరళంబు చనుఁ బనస యనంగఁ బనస మా వే మన నింబ మై వెలయుచుండు
గరివేము నాఁగ నమరుఁ గృష్ణనింబము నేలవే మనఁగ భూనింబ మొప్పు
దాడింబ యనఁగను దాడిమం బలరును దర్కారి యొప్పును దక్కలి యనఁ
దక్కడనఁ దక్కలయనంగఁ దక్కయనఁగ జెల్లియననగ్నిమంథము జెగడుఁ గొడిస
కొడిసె యనఁ గుటజం బగుఁ గొడిసెపాలు నాఁగ నింద్రయవముదోఁచునాగభూష.

సీ. పాలకొడిసె యనఁబడు శ్వేతకుటజంబు కలివెనాఁ గృష్ణపాకఫల మమరుఁ
చీఁకటిమ్రా ననఁ జెలఁగుఁ దమాలంబు వావిలి యన సింధువార మలరు
బందద యనఁ దెల్లవావిలి యన శ్వేత సురసాభిధాన మై పరఁగుచుండు
దాపరదంగి నా దేవతాడన నేర వకడయం చనఁగను వఱలు దేవ
తాళనామంబు మల్లెనాఁ దనరు మల్లి యడవిమల్లె నా నాస్ఫోట యగును బొండు
మల్లె యనఁగ మహామల్లి మనును నిత్తె మల్లెనా నిత్యమల్లియా మాతృభూత 51

సీ. నాగమల్లె యనంగ నాగమల్లిక మీఱు శ్రీహస్తినీసంజ్ఞ జెలఁగు గురువు
నాగ మొల్ల యనఁ గుందము చెలంగును యూథిక యమరు నడవిమొల్ల యన గురివి
గురిగింజ నా గను గుంజాఖ్య విలసిల్లుఁ దగును మాధవియుం బండిగురువిం ద
నంగఁ గుబ్జంబు గొజ్జంగి గొజ్జెంగనాఁ జను జాజి యనఁగను జాతి వెలయుం
మనును విరవాదియన నవమల్లికాఖ్య వఱలుఁ జేమంతి యనఁగ సేమంతి మంకె
న యన బంధూక మగు దాసనం బటన్న జపమఁ దేరై తనర్చును జంద్రమౌళి 52

సీ. మైద గోరంటనా మనుఁ గురంటకసంజ్ఞ గొరవినాఁ గ్రోవినాఁ గ్రొమ్మినాఁగఁ
గురువకనామమూఁ గరవీర మలరును గన్నే రనంగను గన్ని రనఁగ
వెణుతురు నాఁగను వెలయుఁ గరీరంబు మాదిఫలం బన మాతులుంగ
మొప్పు నుమ్మెత్తన నున్మత్త మలరును బైఁడి యుమ్మెత్తనాఁ బరఁగుఁ గాంచ
నాహ్వయము మర్దుమాతంగినాఁగను మరు లుమ్మెత యనంగ మదనాఖ్య యొనరుగగ్గ
రయనఁ జెన్నారును గళింజరాభిధాన మర్క మలయును జిల్లే దటన్న నభవ 53

సీ. బదరిక వదరిక బవరిక యన వంద చనుఁ దిప్పదీఁగె నాఁగను గుడూచి
చెలఁగును మోర్వాఖ్య యలరును జాఁగన ఘసబొద్ది యనఁగను వెలయుఁ బాఠ

5

దూలగొండి యనంగ దురదగొండి యనఁగ దీఁటకో వెలయునఁ దేజరిల్లు
గండూర కచ్ఛురాఖ్యగ విరాజిలుఁ దీ టకసిరింద యన సెలుకచెవి యనఁగ
సెలుకజెడి యనంగను సెనఁగ జిత్ర యొప్పుచుండు నపామార్గ ముత్తరేన
నంగ బారంగి గంటుబారంగియుఁ జిఱు తేఁ కనఁగ భార్గి వెలయును ద్రిపురవైరి

సీ కోలపొన్న యనంగ గొమరారుఁ బృశ్నిపర్ణియుఁ గ్రోష్టుపుచ్ఛియా నేలపొన్న
నా నక్కతోఁక పొన్నన బొర్లుగాడిసా రో కఁటిబంద నారూఢి కెక్కుఁ
కారుగ చ్చనగను గ్రాలు వాకుడియుఁ బల్లేరనశ్వదంష్ట్ర బరఁగుచుండుఁ
జిఱుపాల యనగను క్షీరావి చెన్నొందు బిల్లపీచర యనఁ బీఁచర యనఁ
బ్రబలుంకు శతావరి పసపు పసు పసుగ వఱలును హారిద్ర వస యన వజ యనంగ
బచఁ జేరు చెలగు నతివస యనంగ నతివిషాభిధ విలసిల్లు నంగజారి 55

సీ అడ్డసర మనంగ నటరూషనామమా గింటెన యనఁగను దింటెన యన
గిరికర్ణి చెలువొందు క్షురము విరాజిల్లు గొబ్బి యనంగను గొలిమిడి యనఁ
గోకిలాక్షము ములుగొలిమిడిసా మిఱు నలరు నదాపయం చన మధురిక
చెము దన జెము దనఁ జెలఁగు సింహాండము ముత్తవయుం చనఁ బోలును బల
నూగిముంత యనంగను నొప్పు గుచ్ఛ బలయుఁ జీబిలి కన నాగబల చెలంగుఁ
దద యనఁగ ధన్వ మగు గూబతద నులితద యన మహాబల దనరు వృషాధిరూఢ

సీ గిలిగిలచెట్టుసా గిలిగింతచెట్టుసా గిలిగిచ్చచె ట్టన గిలకచెట్ట
టన్న ఘంటారవయాను దాకన ద్రాక్ష యగు ద్రిపుట వెలయుఁ దగద యనిన
నెగడు విదార్యాఖ్య నేలగుమ్మడి యన నోమమం చన దీప్య మొప్పుచుండు
నీరుపిప్పలియం చనిన బొక్కెన యనంగఁ దోయపిప్పలిసంజ్ఞ దోఁచుచుండుఁ
జనుఁ గురాసానియోమమం చన యవానికాభిధ సుగంధిపాలయుం చనిన దూస
పాలయన గోపికాఖ్యయై పరఁగు మాపెనయన నుత్పల్లకారిబావ్యాయ మగు భవ

సీ అరటి యరం టంటి యన చి యనంటిసాఁ గదళికాహ్వయమునై పొదలుచుండుఁ
దత్ఫలగుచ్ఛంబు దనరు నత్త మనంగ జనును జీపనఁ దదంశాఖ్యగాను
బొందయుం చనఁగను బొల్చును గదళీత్వ గంతర్గత శ్వేతకాండసంజ్ఞ
తత్కేసరాగ్రవృత్తాంశంబు గోరనఁ దత్కేసరాంతర్గతాచ్ఛసూచి
కానిభాంశంబు మ్రుచ్చనఁగాఁ జెలంగుఁ బిల్లిపెస రనఁగాఁ గాకిపెస రనఁ దగుఁ
గాకముద్గాఖ్య తప్పెట కారుకొల్లి మాడి యనఁగ వనకుపత్థ మగు మహేశ 58

సీ వంగ యనంగను వార్తాకమై యొప్పు నీరొత్తువంగ నా నీరువంగ
యనఁగను వృంతాక మలరుఁ గత్తెరవంగ యనఁగఁ గర్తారిక దనరుచుండుఁ

దచ్ఛలాటువుఁ బల్కుఁదగును వంకాయనఁ గంటకి చను ములుక యన నేరు
వంగనా బృహతియనా వాఁకుడు నాఁ బిన్నములకనాఁగను నేలములక యనఁగ
రాములకనాఁగ సర్పాక్షి ప్రబలు నల్లతెగడనా గఁ ద్రిపర్ణాఖ్య తెలియఁబడుచు
నుండు మయ్యాకుపా స్నన నొప్పుఁ బ్రత్తి యన గఁ గార్పాసి రజతగిర్యగ్రవాసి

సీ. చిరత బీఱనా వెలయుఁ గోశాతకి నేతిబీఱ యనంగ నెగడుచుండుఁ
దద్భేదనామంబు ధామార్గవం బొప్పు నడవిబీఱ యనంగ నావదయనఁ
జేఁతిబీఱ యనంగఁ జెలఁగు బటోలము పొన్లయంచన గను బొట్ల యన గ
జేఁతిపొట్ల యన భాసిలును చిత్రపటోల మలరును దొండయంచనఁగ దుండి
కాకిదొండ యనంగను గాకబింబ తుర్యతుండి చెలఁగుఁ బిండిదొండ యనఁగ
కారుదొండ యనంబడు నార్తగళము భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 60

సీ. చెప్పుత ట్టనఁగను జెలఁగు గోధాపది నేలతాడియనంగ నెసఁగు ముసలి
దట్టుపు దుట్టువు జుట్టు వనంగను ద్వంద్వఫలాఖ్య యై తనరుచుండు
సిద్ధకాలిక యయి యిరవొందు గోజివ్వ తాంబూలవల్లిక తమలపాకు
తీఁగెనాఁ జెన్నొందుఁ దెలియంగ దగును నూదోస రేణుకలు కూఁతురుబుడమన
వాలుక మ్మగు హ్రీబేరవాచకముగఁ బొసఁగుఁ గురువేరనంగ రాల్గా వనంగ
వక్షపువ్వంబు వెలయును నందు గనఁగ మురు మనఁగ ప్రాదిసీసంజ్ఞ పరఁగు నభవ

సీ. ఆరెపువ్వన గను నారె లనంగను ధాతకీకుసుమంబు దనరుచుండు
నేలకి యంచన నేలాభిధానము రాక్షసి చను బలురక్కసి యనఁ
బులిగోరుచెట్టన వెలయు వ్యాఘ్రనఖంబు బెత్తమంచనఁగను వేత్ర మలరుఁ
జేమటంచనఁగఁ దద్భేదంబు విలసిల్లుఁ జెలఁగు శంఖిని కట్లచెట్టనంగఁ
దొవరిమ్రా నఁనఁ దువరిక దోఁకబడును గ్రంథిపర్ణంబు పొల్పగు గండిపనము
నాఁగ నాగిని నావురు నాగు రనఁగ గేరుఁ దలపోటముగను దంగేడన భవ 62

సీ. పెన్నే రనంగను బెన్నెర వంగను దొమ్మడో లనఁగను దోఁచు నశ్వ
గంధ బలుసు కార కసివెంద యననొప్పుఁ గాసమర్దం బిందుగ యనఁ జిల్ల
యనఁ గతకం బగు నారుకాభిధ మీఱు నారు నాఁ దగు నుప్పి యన గ లవణి
సురిగి యం చనఁగ శిఖరిణికిఁ బేరౌను జెలఁగు నక్షోళము చిలిమిడి యన
నుచ్చిఁత యనంగ కుండిక యొప్పు ముల్లుముస్తె ముల్లుచిత యనంగఁ బోలలర్క
మలరు గొట్టె యనఁగ ఘంటాభిధాన మురువృజినభంగ శ్రీమాతృభూతలింగ 63

సీ. వాలు దనంగను వాతారి విలసిల్లు గురుగటంచన్నను గురి యటన్న
మఁలుగటంచన్న నర్బుదఫలి మను చుండు వగిసె యటంచన్న నలవతసిరు

యొసఁగంగ క్షుమ యొప్పు కెఱ్ఱగిసె యనంగ బర్బర మలరు బొబ్బలి యనంగఁ
బొనికయుం చనఁదగు ముంజము కమ్మర పానికనాఁగను గృష్ణముంజ మొప్పు
తెలు గనఁగను దీర్ఘయష్టిక దనర్చు వనతువరి దోఁచుఁ గారుకం దనఁగ బెండ
యనఁగ గోజిహ్వ దగు ముండి యలరు బోదతర మనంగను గైలాసపురనివాస 64

సీ. గవ్వగుత్తిక యన గవ్వగుత్తి యనంగ జనుఁ గపోతాంఘ్రి దూసర యనంగ
దూయుంటేఁగె యనంగ దుస్సర యనఁగ సుదర్శనలతపేరు దనరుచుండు
శరపుంఖనామమై పరఁగు వెంపలి యనఁ దులసీసమాఖ్యయోఁ దొలసి యనఁగ
గొండపిండి యనంగఁ బిండికొండ యనంగ నగభేదసంజ్ఞగా నలరుచుండుఁ
బొదలుఁ బిండీతకమ్ము గాడిదగడపర చాగరాడి వెలికి యటం చనఁ గుమారి
పరఁగుఁ గలుబంద యనఁగఁ బర్పాటకంబు మనును బిచ్చుకతాలుసా మాతృభూత

సీ. పులుంగు దనంగను బులిసరి యనఁగను బాలకినీసంజ్ఞ పరఁగుచుండు
శీధ్రకనామంబు చెలఁగుఁ జిల్లన గను దీంద్రయం చనఁగ నుద్వేజన మగు
తెలమనంది చివికితెలమనఁగాఁ గాకజంఘాభిధానంబు చనును జిలుక
మఱుక్కునా శుకనాస పొలుపు గాంచును గుక్కపాలన పటపత్ర పరఁగుచుండుఁ
దేలుమొనచెట్టనంగను దేలుకొండి నాగ మను వృశ్చికాళ్యాఖ్య నాగిని యగు
గొల్లజిడ్డనఁ గుందేటికొమ్మనంగ బరగు శశశృంగనామంబు గరళకంఠ 66

సీ. అడపువ్వును గాయ యాదిగా నివి యెల్ల గూరయం చనఁగను మీఱుచుండుఁ
బుట్టకొక్కనఁగను భూస్ఫోటసంజ్ఞయోఁ దనరుఁ జిట్టి యనంగఁ దండులీయ
మగు నీరుకట్టినా నత్తండులీయంబు చెలిమిడియనఁ దద్విశేష మొప్పు
శంఖపుష్పికి పేరు చను మిత్రయం చన వాయంటయనగ బర్బర చెలంగుఁ
గుక్కవాయంట నాఁగఁ జెంపెక్క గ్వాన బర్బరాభిధ మత్స్యాక్షి పరగుచుండుఁ
బొన్నగంటి యనంగను బొద్ది యనగ వృద్ధదారక మలరును వృద్ధవంద్య 67

సీ. తనరు బిశల్యయై తరిగొఱ్ఱ చెన్నచెఱుకు పొత్తినాగఁ గారుమినుము మనఁగఁ
జను మాషపర్ణి చెంచలి యనగను విషఘ్ని మలరును సునిషణ్ణకాఖ్య దగును
బులిచింత యనఁగను బులిచెంచలియనంగ నామ్లవేతససంజ్ఞ యలరుఁ జొక్క
పుల్లబ్రబ్బి యనంగ ముణుఁగు దామర నా మొగదు దామరన నమస్కారిచెలఁగు
సంబరే ననఁ జర్మకసంజ్ఞ యొప్పు బరగుఁ జెనుపాల యనఁ బిన్నపాలయం చ
టన్న శీవంతికయు దంతె యనగ దంతి మనను దాసీకృతవిధాత మాతృభూత

సీ. స్థలపద్మ మగు మెట్టతామర యనఁ బైషి తామర యనఁ బచ్చతామర యన
కేలతామర యన సొగదు దద్రుఘ్నంబు తరిగిసె యనఁగను దనరు కెఱ్ఱ

యుల్లియం చనఁగ నీరుల్లి నాఁగఁ బలాండు వొప్పు లశునము వెల్లుల్లి యనఁగ
గలిజేరనంగను గలిజేరనంగఁ బునర్ణవసంజ్ఞగా నమరియుండు
సోమగంధాఖ్య వెలయును సోమెద యన గుంటగలిజేరు శలగర గుంటశలగ
ర యనఁ జెన్నొందు నాభృంగరాజసంజ్ఞ భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 69

సీ. జ్యోతిష్మతీసంజ్ఞ యొప్పు నెక్కుడుఁదీఁగె యనఁగ వారాహి పాఁచన గఁ బరగు
వజ్రవల్ల్యాఖ్యయై పరలు నల్లేరనఁ గాచి యనందగు గాకమాచి
సీకాయచెట్టన సిగయన సిక యగు సీకాయ యన దగు సికఫలంబు
సారణి గొంటెమసోరు లంకెసవర మన నగుఁ గోరింద యన జతూక
వెలయుఁ గాకర యనఁ గారవేల్ల మెసఁగు నడరు నాఁగా కర యనంగ నడవికాక
రయనఁగ కర్కోటకియుఁ గానరయనఁ గా చరయన గాకాదనీసమాహ్వయమగు భవ

సీ. గుమ్మడి యనఁగను గూష్మాండ మగుఁ బెద్దదోసనాఁ త్రపుసము దోఁచు నక్క
దోస యనంగ క్షుద్రోర్వారుకము మీఁఱు ములుదోస నాఁగను వెలయుఁ గంట
కోర్వారుకమ్ము చిత్రోర్వారుకాభిధ చేఁదిదోస యనంగఁ జెలఁగుచుండు
బుడమ నాఁ దద్భేద మొప్పు నానుగ మన సొరనా నలాబువు పరఁగు వరద
చేఁదిసొరనఁ దిక్తాలాబు ఖ్యాతిఁ గాంచు వారుణి యనఁబ్బుఁ బిన్నపాఁపరన నింద్ర
వారుణి చెలంగుఁ బెద్దపాఁపర యనంగ గంద యన సూరణాఖ్యయా గరళకంఠ

సీ. చిరుగడం బనఁగను జెలఁగును మధురకందంబు గండీలంబు దనరుఁ బెండ
లమన శింబియనాఁ జమ్మ తంబ యనంగ వల్లీశింబియై వఱలుఁ బుట్ట
చంబ యటం చనఁ జను జిక్కుడన క్షుద్రశింబి పుచ్చ యన భాసిలుఁ గళింగ
మల్లుబచ్చలి యటం చనఁ దీగెబచ్చలి యన గ గలంబాఖ్య యలరు దుంప
బచ్చలి యనఁగ నుపోదకి పరగుచుండుఁ బొలుచు నాష్టకలంబాఖ్య పుల్లబచ్చ
లి యన మల్లంగినా గను రీతిఁ గాంచు మూలకాభిధ శ్రీమాతృభూతలింగ 72

సీ. గంజాయియం చన గాంధారి చెన్నొందు గాఁజరయం చనఁగాఁ గళంజ
మగుఁ జిల్కయం చన నా హిలమోచిక బాష్పకాఖ్యయై పరఁగుఁ గోయ
దోఁటకూరని యొడిమూట పెరుకతోఁట కూర పెరుగుతోఁటగూర యనఁగఁ
జనును మహాబాష్పసంజ్ఞ దొగ్గలి యన రక్తబాష్పాఖ్యయై ప్రబలుచుండుఁ
దుమ్మియం చనఁ దనరును ద్రోణసంజ్ఞ గురు గనంగను జెలఁగను గురుకటాఖ్య
మొహాళి యనఁగను బరగు మోహాళంబు పన్నెవెదురన మను వృత్తపత్ర మభవ

సీ. పచ్చలియం చనఁ గుచ్చెలి యనఁగను గోళి యటన్నను గోలి యొప్పుఁ
బావిలియం చనఁ బరఁగు దద్భేదంబు గరిమిడి గటికినాఁగ జను దూర్వ

తుంగ యనంగఁ జెలంగు ముస్తాభిధ వేణునామం బగు వెదు రనంగఁ
గీచకసంజ్ఞమై తోఁచు బొంగనఁ గన్నె కనుపు గంటు గనుపం చనఁగఁ బర్వ
మమరుఁ గంతి కణింది బొటు ముడి గుబ్బ బుడిపి ముడుతయనంగను బొసఁగు గ్రంథి
యుంచు వెలుకనఁ దనరును నిక్షుసంజ్ఞ చెఱకు రసదాడి యనఁగ రసాల మథవ 74

సీ. ఇక్ష్వాదికాండాఖ్య యైన కను గణ యన వాడెదవ యన నిక్షుగ్ర మొప్పు
గణ గంత్ర గండ్రిక గనియ యటంచన నిక్ష్వాదిఖండము లెన్నఁ దగును
గాకెదుఱు కనంగఁ గను మన శర దుగుఁ గాశము ఱెల్లునాఁగను దనర్చుఁ
గిక్కుస యన గఁ బెంపెక్కును నలసంజ్ఞ బొదయన బెప్పలం బొవరుచుండు
వీరణాభిధ యూరు నావెలయు వట్టివేరునాఁగ నుశీరంబు మీఱుచుండుఁ
గస వనంగను దనరుఁ గిక్కుస మొదలుగఁ గుస్సి దబ్బన దర్భ లగు నహో

సీ. ఘారతృణం బగుఁ గాకిశా గామంచి కావంచి యనఁదగుఁ గర్తృణంబు
సెంద్రయం చన ఛత్ర నగడును జీప్పల చిప్పనా భూస్తృణ మొప్పు రక్త
తృణము వెంగలి యన గణుతి కెక్కును గడ్డి గాదము గవతము కసపు కసవు
వుల్లు పూరి యనంగఁ జెల్లును దృణసంజ్ఞ నలి యన నలు వన నలరు శుష్క
తృణము దుబ్బనఁ గామూల మెసఁగు బుల్లు పుదకయనఁగను దృణకాండము చను జొప్ప
యనఁగఁ దనరుచు యావనాళాదిసదన దండనామంబు మేరుకోదండవాస్త 76

సీ. యావనాళాదిదండాఖ్య దం టన మీఱుఁ బచ్చికయనఁ జను బాలతృణము
వామియటం చన వఱలును దృణతతి తోంట యనంగఁ దన్ముఖము దనరు
బంద వదియ పడి వందెయం చనఁ దృణతతివిశేషం బొప్పుఁ దా దనంగ
దాళాఖ్య యగు బాలతాళాఖ్య బొందనాఁ బరగుఁ గప్పనఁ దాళపర్ణ మెసఁగుఁ
దప్పటం బను బొటయనఁ దాళపుటనఁ బత్త్రవృంతంబు మట్టనా వఱలు మోపు
నాఁగఁ దాళాగ్రతరుణపర్ణంబు చెల గుఁ దాళపేశంబు గుంజన బోలు సథవ 77

సీ. తాళాదికళలాటు తనరు బొండ్ల మనంగఁ గెంగటం చనఁగఁ జెలంగుఁ దాళ
బీజాభిధానంబు రాజిలుఁ నారికేడంబు టెంకాయచె ట్టనఁగ నాళి
కేరనామం బెళనీ రటం చనఁ జనుఁ దచ్ఛలాటుజలము తత్ఫలంబు
టెంకాయ యనఁగఁ రూఢిగను గొబ్బెరనఁ గొబ్బెర యటంచన గఁదల్పైక మెసఁగుఁ
బోఁక యనఁ బోఁకమ్రానఁ బూగ మొనరుఁ బోక యనఁగను వెలయును బూగఫలము
ఖండితము శైవయనియ వక్కలనఁ దగును వలరు హింతాళమీఁదా దనంగ నథవ

ఉ. కేరును గేతకి న్మొగలి గేదఁగియం చనఁ జేరులొప్పు ఖ
ర్జూరము గజ్జురం బన గ ఖోభిలం బీ దన బీఁతనాఁగ ఖ

ర్జూరిక తాడి మున్నగుతరు ల్వులు ప్రాకు లనంగఁ బోలు నీ
హారగిరీంద్రకాహృదయహర్మ్యగతీ త్రిశిరఃపురీపతీ 79

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుంకతనఁ బరగుచు వనౌషధీనామవర్గ మిట్టు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 80

సింహాదివర్గము

క. మెకములఱేఁ డన దొరగా మెకమన సింగమన బొబ్బమెకమనఁ జనుఁ జా
మ్ము కరిరిపునామధేయము లకలంకదయారసార్ద్రితాంతఃకరణా 81

సీ. బెబ్బులి యంచన వెలయు మహావ్యాఘ్ర మల్పశార్దూలాఖ్య యలర మాసుఁ
జిఱుత చిఱుతపులి చిఱుపులి యంచన వాలము వేగిసా వ్యాళ మెసఁగుఁ
జివ్వంగి నాఁగను జెలఁగుఁ దరక్షువు చాఱయంచనఁగను కాతిక యన
వ్యాఘ్రవర్ణం బొప్పు నగు గోఁదిరిం పన వ్యాఘ్రగర్జాధ్వని వాలుమెకము
పంది పలు గేకలమ్మనఁ బరఁగు ఘృష్టి దనరు గామిడికాఁ డనఁ దగ్గణేశుఁ
దలరుఁ దద్ఘోణ ముట్టెయంచన గఁ బుడ్డగింపనఁగఁ దద్ధరాఘాతి గేరు నధవ 82

సీ. హనుమదాం చనఁగను హనుమదాఖ్యాయుం గ్రోతి తెమ్మదం చన వానరమ్ము దనరు
గొండముచ్చనగను గొండంగి యనఁగ గోలాంగూల మెసఁగును నింగిలీక
మన మర్కటవిశేష మగు నెలుగంచన భల్లూకనామమై ప్రబలుచుండుఁ
గారెనుపో తనఁ గారుదున్న యనంగ వనమహిషం బొప్పు నఱుము నక్క
నాఁగ జంబుకమాఁ గొంకనక్క యనఁగ క్షుద్రజంబుకమంచు నెంచుకొనఁ దగును
వృకము తోఁడే లనం జను వెలయు శల్య మేను సెలపంది యనఁగను వేసవేద్య 83

సీ. పిల్లియంచన గను జెల్లు బిడాలాఖ్య బావురుపిల్లినా బావు రనఁగఁ
జను మహామార్జాలసంజ్ఞ జాంగలబిడాలము జంగపిల్లినా నమరు బూత
పిల్లినాఁగను గచ్చపిల్లినాఁగను బుగ్గపిల్లియటంచన జెల్లు గంధ
మార్జాలనామంబు మనుచు జవ్వాదిపిల్లియన సంతువు గోధికయగు నుడుము
నాఁగ మృగ మొప్పు నిఱ్ఱియనంగ మృగియుఁ జెలఁగుచుండును లేడినా జింకయనఁగ
న్యంకునామంబు దగు పెంటిజింక యనఁగఁ బరఁగుఁ దత్స్త్రీసమాఖ్య సద్భక్తవంద్య

సీ. కొండగొఱియనాఁ దగును రోహిషాభిధ గోకర్ణనామం బగును గడంజు
కడఁజానాఁ బృషదాఖ్య యదరు దుప్పి యనంగ మనుబోతు మనుబిప్పు మన్ననంగ
బుక్యముందగుఁ గేసరి యన ఖేచర మగు సవరపుమెక మన జల్లిమెక మ
నఁ జమరి వెలయుఁ గంధర్వహాను గడంతి కటకరమాం చనఁగాను దుసి

యనఁగ రాసభంబు చను గవయమ్ము గోవ కాఁగ గొఱపోతునాఁ గ దనర్చుఁ జెవుల
పోతు కుందే లనంగను ఖ్యాతిగాంచు శశసమాఖ్యలు బాలశశాంకమౌళి 85

సీ. ఇట్టు చెప్పినయవియును సింగంబు మొదలుగా శావులు మొదలుగాను
పసు లనఁదగు వేఱె పలికెద నెలుకనా మూషకసామాన్యముగఁ దెలంగుఁ
గల్లెలుక యనఁగను వెల్లెలుక యనంగఁ జిట్టెలుక యనఁగను జెలఁగు నిట్టి
కొన్ని తద్భేదము లొక్క కొక్కన గరిమిడి కొక్కనంగను బందికొక్కనంగ
మూషికాభిధలగు గంధమూషికాఖ్య చుంచనంగను జుంజన నెంచ దగును
నేరు నకులము ముంగిముంగిస యనంగ వెంట్రు వనఁగను బభ్రువు వెలయు నభవ

సీ. ఊఱుకనా నుడుకనా దరమూషికం బగు దోంచు నూసరవెల్లి తొండ యనఁగ
సరటంబు నల్లికం చన నలికిరి యన మిండయం చనఁగను మీఱు రక్త
పుచ్ఛి బల్లి యన నొప్పును గృహగోధిక బాలకాఁడు చెలఁదిపన్నపిల్లి
పాదొట్టనఁగ లూత పరగు దద్భేదంబు దోఁచు నీఁగపులి బిందుపురు వనఁగఁ
బు ర్వనంగను బురు వనఁ బురు గనంగఁ గ్రిమి దనర్చును దగు వత్సకీటసంజ్ఞ
చీదపురు వన నత్తనాఁ జెలఁగు క్షుద్ర శంఖకీటంబు శ్రీబాలచంద్రమౌళి 87

సీ. కాళ్లజెఱ్ఱి యనంగ గర్ణజలూకాఖ్య వెలయుఁ దే లనఁగను వృశ్చికంబు
ఎనుపదే లనఁ గృష్ణవృశ్చికం బగు మండ్రగబ్బనాఁ బృథువృశ్చికాఖ్య యొప్పుఁ
దత్పుచ్ఛకాముమైతనరు గొండె యనంగఁ జెలగఁ బిపీలిక చీమ యనఁగఁ
జెద లటం చన్నను శిథిలియౌ నల్లి నాఁ గాను మత్కుణ మొప్పుఁ జే ననంగ
వలరు యూకాఖ్య యీరునా వెలయు లిక్ష యీపియనఁగను లిక్షాన మెసగుచుండుఁ
బిడు జనఁగను బిణు జునా బిడు దునాఁగ వఱలు గోమారి కైలాసపురవిహారి

సీ. పారావతం బగుఁ బావురాయి యనంగఁ బారువ మనఁగను బావుర మనఁ
దన్భేదములుగాను దనరుచుండును నేలకల్లటి యంతరపల్లటి సుర
టి లకోరి బట్టి యెుడ్డీ కూకి బకదారి దూరబారు లనంగ శారికాఖ్య
గోరింక గోర్వంక గోరువంక గోరంక గోరువంక యనంగ మీఱుచుండుఁ
జనును శుకసంజ్ఞ బట్టికాఁ దనఁగ రామ కమ్మ యనఁ జిలుక యనఁగ దగును గోకి
లాభిధానము కోయిల యనఁగఁ బరగు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 89

సీ. సాళ్వము డాలె వేసదము డేగలగుడు బైరి కణసరంబు నోరణంబు
జలకట్టె గిద్దు డెంఛడ మన శ్యేనభేదము లివి గాకయు దబుకు బెబుకు
కంచు మిం చనఁగను గల వందు రన్నిట స్త్రీజాతి డేగనాఁ జెలఁగుచుండు
నది శ్యేనసామాన్య మని కొంద అందురు తోనిశాఁ దనఁగఁ బుంశ్యేన మొప్పు

నత్తె మన్నను దన్న ఖాహాళికిఁ గేలఁ దొడిగియుండినచర్మంబు దోఁచియుండు
వానికనుమర్వ దనరుఁ దోపార మనగ దోర మనగను దగు వానిదార మథవ

సీ. గూబ కోటఁ దనంగ ఘూకంబు విలసిల్లు బరఁగు నేత్రింతనాఁ బసులపోలి
గాఁ దనినవు వ్యాఘ్రఘాటాఖ్య యగుచు గాటుగపిట్ట రువ్వపులు గనఁ దనరు
ఖంజరీటాభిధ కంకణం బనఁగను రాఁబులుఁ గన గను బ్రబలు లోహ
పృష్ఠాఖ్య ధూమ్రాట మెసఁగును గూఁకటి మువ్వనాఁ గూకటిమూఁగ యనగఁ
బాలయం చన గఁ గికీవవంబు పరఁగు వెలయు గనకాక్షి పకినాలపులుఁగు గుబిలి
పైఁడికంటినాఁ జాతకం బలరు వాన కోయిల యనంగఁ గైలాసవసుధరనిలయ 91

సీ. కోడి యనంగను గుక్కుట స్త్రీపుంస సామాన్యసంజ్ఞయై చనును గుక్కు-
టంబు పుం జనఁగ నదరు నది పెంటిపో లికనున్నఁ బెట్టమారి యనఁ బరఁగుఁ
గుక్కుటినామ మగును బెట్టయన గను నారదొట్టె యనఁ దనంఘ్రి) జన్య
కంటకాలినిశితాంగం బొప్పుఁ గారుకో డనఁ జను వనకుక్కుటాహ్వయంబు
సలిలకుక్కుటనామంబు వెలయు నీరుకోడియనఁ బుల్లగోర కన గుండఁగి యనఁ
గర్కరేటువు దనరును గక్కెర యనఁ బిచ్చుక యనంగఁ జటకంబు వెలయు కర్వ

సీ. ప్రానిపోటుపులు గునా నొప్పుచుండు దార్వాఘాటనామంబు వాయసంబు
కాకినాఁ దగు మాలకాకి నాఁగను ద్రోణకాకంబు విలసిల్లుఁ గాకభేద
మగును జెముడుకాకి యన నీరుకాకి నా జలకాకనామమై చెలఁగుచుండు
దాత్యూహసంజ్ఞయై తనరుఁ బూతురుగుండె నాఁగ గృధ్రము గ్రద్ద నాఁ దనర్చుఁ
గొంచ కొంగ యనంగను గ్రౌంచ మెసగు బకము విలసిల్లు నారణపక్కి పక్కి
పగ్గటం చన నాడెబు దా తనంగ నగుళరాళి పదాంబుజనతకిరీటి 93

సీ. కాఁ జనఁ గై జనఁగాఁ గపింజల మొప్పు బెగ్గురుయ్యలచేఁపిట్ట యుయ్యా
లపులుఁగు నాఁగ సారస మగు జక్కవ యనఁ గోక మలరును హంస మంచ
యనఁ దగు రాయంచ యనఁ రాజహంసంబు పరగు బలాక కొక్కెర యనంగఁ
గొక్కరాయి యనఁ బెం పెక్కును విలసిల్లుఁ గోయష్టికము గుడ్డికొక్కెర యనఁ
బ్రబలును జతూక చీకురువాయి యనఁగఁ జీకురాయి యనంగను జీవుక యన
గబ్బిడాయి యనంగను గబ్బిల మనఁ దైలపాయిక చెన్నొందు దక్షశిక్ష 94

సీ. మక్షిక యీగ నా మను మధుమక్షిక తేనీఁగ దాంటీఁగ నా నెసంగుఁ
బెరయీఁగ నాఁగను బరఁగుఁ బతంగిక జోరీగ నాఁగను మీఱును బశు
మక్షిక వర్తిక మక్షిక యీసిల్లు నాఁగను బహుళ చే నలరి యుండుఁ
గండురీగ లనంగఁ గణుదురు లనఁగాను గండోళి దగు మశకంబు దోమ

యనఁ గవలయుఁ జిమ్మట యనఁగ ఝిల్లి దనరు మిడుత యన శలభంబు చను మిణుఁగురు
పురుగనంగను ఖద్యోత మొనరుఁ దేటి తుమ్మెద యనంగ భృంగంబు దోఁచు నభవ
సీ. అళివిశేషంబుగా నడరును దూసీగ నెమిలి నట్టువపిట్ట నెమ్మి యనఁగఁ
కేకియై తగుఁ గేక కేకి యనంగను దనరుఁ జంద్రకము కన్ననఁగఁ బరఁగుఁ
బురి యనఁ బింఛంబు మెఱుఁగుఁ జుట్టుపిక చుంచుపిగ కూఁకటన నుల్లసిలును శిఖ
పిట్ట పక్కి పులుఁగు పిట్టు గువ్వ యనంగఁ బక్షిసామాన్యమై పరగుచుండుఁ
గృత్రిమవిహంగ మొప్పు పకిని యనంగఁ బచ్చపిట్ట యనంగను బసిరిక యన
హారితకం బొప్పుఁ గారండవాఖ్య కన్నెలేడి యనఁ బనుఁ జూడ బాలేందుమాడ
సీ. తీతువ యనఁగను దిత్తిరి యగు గుక్కుభంబు గబ్బులు గు గుంపపులుఁ గనఁగ
వఱలు లావుకన లావక మొప్పును జకోర మగును వెన్నెలపిట్ట యనఁగఁ డిట్టి
భము లకుముకియన బరఁగు దద్భేదంబు నీరుచికాఁ దన నెగడుచుండు
వెలిచె యనంగను వెలయుఁ వర్తకసంజ్ఞ మాలవర్తిక యన మాల ముచ్చు
నాఁగ వర్తిక చెల గు గోనర్ద మలయు వలికి యన గను భృంగాహ్వ వెలయుఁ లింగ
రాజనఁగ వన రనఁగ నిద్రాహ్వయోన గు మాతృభూక నగేంద్రజామాతృభూత 97
సీ. గిజిగాఁడు పూరేడు కేర్జంబు పొన్నంగి వెన్నడాయి పరిక బెళవ రివ్వ
వంగపండు పిగిలి వామనపాతుకాఁడు నులంకి కాటికాఁడు పగడాంపు
జిట్ట గొఱడి డాం. జీరువ వడ్రంగి గున్నంగి పోపిట్ట గూడబాతు
కూఁకటికువ్వ కుటాక కప్కు కరడు నల్లచ్చికాఁడును జల్లపిట్ట
యనఁగ నిట్టిని పక్షిభేదాఖ్య లలరు మొదట నర్థంబు చెప్పినయవియుఁగాక
గూటిగువ్వన వణుజనఁ గురు జనంగ నీ కరాల్పినపక్షియౌ నిందుమాళి 98
సీ. గతి యీఁక చట్టుప యెఱకడా కన నొప్పుఁ బక్షంబు ఱెక్క నాఁ బక్షతి యగు
లావు లనటినా నలరుఁ బక్షపుచ్ఛాఖ్య యొగుపునా గను విహంగగతి దనరు
నండంబు గ్రుడ్డునా నమరును జెన యన నండద్రవం బొప్పుచుండు గూఁడు
నాఁ దగు నీడంబు బోదులా యన గను బోదయం చన గను బోదనాఁగ
నిను వనంగను బిల్లనా సిను గనంగఁ గూన యనఁ గందు నాఁగను గొదమయనఁగఁ
దిర్యగర్భకములుగాను దెలియవలయుఁ నౌపచారికమాన్యాఖ్య లౌట కర్వ 99
సీ. గండనఁ బోతనఁగాను దిర్యక్పురుషాఖ్యయౌఁ దత్స్త్రీసమాఖ్య పెట్ట
యన మీఱుఁ దన్మిథునాభిధ పెంటిపోతు లనంగ విలసిల్లు దోయి జోడు
జంట జమళి కవ దంట యమడ యన ద్వంద్వమై పరఁగు నత్తమ్ము దిమ్ము
గుబురు గుమురు గుంపు గుమి గమి పిండు మొత్తము తెట్టె పైకము దాఁటె లొద్ద

తుటుము మొల్లము మొల్లమి తుట్టె వర్గ వనఁగ వర్గము తగు మూఁక యనఁగ సంఘ
మాను సమజము కదుపన నలరుచుండుఁ బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 100

తే. ప్రోక యనఁ బ్రోవనంగను బ్రోఁగుసాగఁ గుప్ప యన రాసియనఁగను గువ్వయనఁగ
రాశియగు మండె యనఁగను రాశిభేద మలరుచుండు జగత్త్రయీమాతృభూత 101

తే. శ్రీలు వెలయంగ నీపేర జేయుకతనఁ బరగుచుండుచు సింహాదివర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 102

మనుష్యవర్గము

సీ. మానిసి మనిసినా మనుజసామాన్యంబు మందియం చన నగు మనుజవితతి
యారె మరాటివాఁ డన మహారాష్ట్రుఁడౌ గుజరివాఁ డన ఘూర్జరుఁ డగుఁ
గన్నడీఁ డనఁగను గర్ణాటకుం డొప్పు నఱవయం చన ద్రావిడాఖ్య వెలయు
నాంధ్రుఁడౌఁ దెనుగువాఁ డనఁ దెల్గువాఁ డన మగవాఁ డనంగను మగఁ డనంగఁ
బురుషుఁ డనఁ దోఁచుఁ బౌరుషంబు మగతనము మగటిమియనంగ దిర్యక్పుమర్థమందు
నౌపచారికమైన గం డనెడిపల్కు భావకర్మంబులను గూడ బరఁగు నభవ 103

సీ. బోటి చేడియ చేడె ప్రోయాలు పైదలి పొలఁతుక పొల్తుక పొలఁతి పొల్తి
యతివ తొయ్యలి కొమ యన్ను నకి తెఱవ నెలఁతుక పడతుక నెలఁత పడఁతి
యెలనాగ కోమలి యింతి చెలువ చెలి వెలదుక మెలఁతుక వెలఁది మెలఁత
నవలా మగువ నాతి నాతుక యాఁడది లేమ గోల యువిద చామ చాన
గోతి బిత్తరి యంగ్నలి కొమ్మ కల్కి మదవతి జోటిక ముద్దుగుమ్మ యన స్త్రీస
మాఖ్యలం చనఁగాను జెన్నలరుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 104

సీ. చిగురుబోఁడి మిటారి చిలుకలకొల్కి వాల్గంటి మెఱుఁగుబోఁడి కలువకంటి
యన నిట్లు స్త్రీవిశేషాఖ్యలు చెన్నొందు మద్దరాల్బుద్ధియ నూఁగుద యనఁగ
ముగ్ధ యొప్పును బ్రౌఢ ప్రోడయం చని మీఱు గొంతియం చనఁగను గుంతితోఁచు
ద్రుపది ద్రోవది ద్రోపది యనఁజనుఁ గైకేయి వెలయును గైక యనఁగ
మహిషి దేవేరి యనఁగను మనును గేస్తురాలన గరిత యనఁగ నిల్లా లనంగ
గృహిణి చెలఁగును భార్యపే రనఁగుచుండు నాలు పెండ్లాము నాఁగ దేహధృతనాఁగ.

సీ. కన్యాభిధానంబు కన్నె కన్నియ కన్య యన మూఁడుపేళ్లచే నమరియుండుఁ
గన్నెతికం బనఁ గన్యాత్వ మొప్పును గొమిరెనాఁగఁ గుమారి యమరియుండు
జవరాలు గుబ్బెత జవ్వని యనఁగను యువతిసమాఖ్యలై యొప్పుఁ దగుఁ జి
రంటికిఁ బేరు పేరంటా లనంగఁ జిరంటిత్వ మెసఁగు బేరంట మనఁగ

అంకులాడి నాఁ జెడిపె నా అంకుటాలు నాఁ గులట యా నసాద యనఁ దనఁ దగును
జేదరా లనఁగ దరిద్రి వెలయు వంధ్య యొనరు గొడ్రా లనంగ విధూతమాంగ

సీ. సఖి సకియ యనంగ సఖి యొప్పు బోటినా బోటి కత్తియ యనఁ బోలు దూతి
పతిపత్ని యని పల్కఁ బను మగనాలు నా నైదువరా లన నైదువ యన
వది వృద్ధయైన ముత్తైదువ యనుగొండ్రు తెలివికత్తె యనంగఁ దేరుఁ బ్రాజ్ఞి
దొరసాని రాణి నాఁ దోఁచుచుండును రాజ్ఞి ప్రెగ్గడసాని నా వెలయు మంత్రి
భార్య దనరు నుపాధ్యాయభార్య యొజ్జసాని యన సామిదమ సామిసాని యబ్బ
పత్నికిని నామధేయమై పరఁగుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 107

సీ. సాగప్పసాని నా సాకసాని యనంగ సాకలిదిరంటినామ మెసఁగు
బాఁపతయం చన బ్రాహ్మణి చెన్నొందు క్షత్త్రియాణి చను రాచది యనంగ
గొల్లత వ్రేత నా గోపికాభిధ యొప్పుఁ జాకిత యనఁగ రజకి చెలంగు
చండాలకాభిధ చను మాలెత యనంగ బోయెత యన గను బొల్చు శబరి
పల్లెత యన గ మాతంగి పరఁగుచుండు నెఱుకత యనఁ గిరాతిగా నెసఁగుచుండుఁ
జెంచెత యనంగ మనుఁ దద్విశేషసంజ్ఞ పుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 108

సీ. మాచకమ్మ యనంగ మను బోట ముట్టుది యనఁగ నుదక్యయై తనరుఁ గుసుమ
ముట్టిన నార్తవం బొప్పుచుండును బ్రథ మార్తవం బెసఁగు సమర్త యనఁగఁ
జూలా లనంగఁ దోఁచు గర్భిణీసంజ్ఞ గర్భంబు వ్రేఁకటి కడుపు చూలు
నా మీఱు వేవిళ్ళనాఁగ బయ్యంక లం చనఁగను దౌహృదాఖ్యలు చెలంగుఁ
జెట్టుము లనంగఁ దదరుచి చెలఁగుఁ గాన్పు
నాఁగను బ్రసూతి పేరు దనరుఁ బ్రసూత
నగడు బాలెంత యనఁ బ్రొద్దు నెల యనంగ
వైజనన మెసగు జరాయు వలరు మావి
నాఁగ దేవావిభూషితనాదినాగ 109

సీ. ప్రసవమంత్రజ్ఞదాఁ బరగు మంతరసాని నా దగు దైవజ్ఞ సోదెకత్తె
యనఁగ వేలుపుసాని యనఁ గుట్టనీనామధేయంబు తార్పికత్తియ యన నెడ
కత్తియ యనఁ బొంతకత్తియ యన గఁ గుంటెనకత్తియ యనంగఁ దనరు లంజెఁ
లంజియ లంజ విల్లాటకత్తె పసుపుది పెయ్యా లొప్పగముది యన వేశ్య
బసివి యన గను దనరును బసివిపేరు మనును దిధిషువుగా మాఱుమనవుది యనఁ
బనుచు దగులాటకత్తెనా సంగినీసమాహ్వయము వైశ్యకన్యకామాతృభూత 110

సీ. పట్టి బిడ్డనఁగ నపత్యంబు దగుఁ గన్నకొడుకు కొమారుఁడు కొమరుఁ డనఁగఁ
బుత్త్రాభిధానంబు పుత్త్రికాహ్వయ మొప్పుఁ గూఁతు కొమారిత కూఁతు రనఁగఁ
స్నుష కోడలనఁగను కోభిల్లు గోడంట్రు మనఁగఁ గోడటికమం చన స్నుషాత్వ
మలరును జామాత యల్లుఁ డం చనఁగను నిల్లంట్రు మనఁగను నిల్లట మన
శ్వశురగేహాధివాసంబు చనును వెలయు నల్లి మనఁ గను జామాతృతాఖ్య మనుమఁ
డన గ నప్త చెలంగును మనుమరాలు నాఁగఁ దనరారు నప్త్రి చంద్రార్ధచూడ 111

సీ. అయ్యబ్బ తండ్రి యం చన జనకుం డొప్పు నమ్మవ్వ తల్లియం చనఁగ మాత
దనరును దాదినా ధాత్రియై చెన్నొందుఁ దాతనా వెలయుఁ బితామహుండు
పరగు ముత్తాతనఁ బ్రపితామహాభిధ యలరుఁ బితామహి యవ్వ యనఁగ
పఱలు ముత్తవ్వనాఁ బ్రపితామహీసంజ్ఞ తర మనఁగఁ బురుషాంతరము చెలఁగుఁ
జుట్టలన విందు లనఁగను జుట్టము లన బందుగు లనంగఁ జెలగును బాంధవాఖ్య
దాయ యనఁగ సగోత్రాభిధాన మొప్పు ఫాలవీక్ష పురాంతకచోళశిక్ష 112

సీ. తోఁబుట్టు తోడు సైదోడు నా సహజుఁడౌ నన్నయం చనఁ దగు నగ్రజుండు
తమ్ముఁడం చనఁగను దనరును ననుజుండు తోఁడఁబుట్టిన దనఁ దోఁచు భగిని
యక్క యప్ప యనంగ నలరును నగ్రజ చెల్లె చెలియ లనఁ జెలఁగు ననుజ
చనును బరంపరాసంబంధి యంతల పొంతలవాఁ డందిపొందినట్టి
వాఁ డనంగను యాతయై పరఁగుఁ దోడికోడ లేరా లనఁగ మేనకోడ లనఁగ
భాగినేయి దనర్చును భాగినేయుఁ డలరు మేనల్లుఁ డనఁగఁ జంద్రార్ధచూడ 113

సీ. అత్తయం చనఁగను నలరు ననోన్యంబు జాయాపతులకును జనను లైన
మామనాఁ దత్పితృనామమై విలసిల్లు నదరు బావయనఁ దదగ్రజాఖ్య
తదనుజాహ్వయము లై పొదలు మఱంది నా వదినె నాఁ దజ్జ్యేష్ఠలు దగియుండ్రు
మఱఁదలం చనఁగను మండ్రు తదనుజలు వియ్యంకుఁ డనఁగను వియ్య మనఁగఁ
దత్పితృమిథోభిధానమై తనరుచుండు నమరు వియ్యంపురాలు వియ్యంపుసాని
నాఁగను బరస్పరము తజ్జననులపేళ్లు వియ్య మనభావమగు నొక్కవేళ శర్వ 114

సీ. సవతియం చనఁగను జనును సపత్న్యాఖ్య మాతులుం డగు మేనమామ యనఁగ
మీఱుఁ బితృష్వస మేనత్త యనఁగను మేనమఱఁద లన మేనవదినె
మేనమఱఁది యన మేనబావ యనంగఁ జనును మాతులపితృష్వసృకనిష్ఠ
పూర్వజపుత్త్రు లొప్పుదురు శరీరసంబంధబాంధవ్యాఖ్య మనుచునుండు
మేనటికరుం చనఁగ ధవుఁడౌను మగఁడు పెనిమిటి చెలువుఁ డన జారుపేరు మేలు
వాఁ డనఁగ మిండ. డన మిండగీఁ డనఁ దగు ఱంకన వ్యభిచారమా రవిపతంప

సీ. విటనామధేయమౌ విటకాఁడు వేడుకకాఁడు బోజుఁగు నన్నుకాఁడు లంజె
కాఁ డనఁగ నివియుం గాక గోవాళ్ళనఁగా నొక్కశబ్దంబు గలదు బహుళ
లంజెయుం జనఁగను లంజియ యనగను కులటాఖ్య యని వాడుకొనఁగవలయుఁ
వావియుం జనఁగను భావంబు తగు సాధ్వి తనరుచునుండుఁ గ్రొత్తడి యనంగ
నేతుల యనంగఁ దగు పాటియింతి వెలయుఁ నాబిడ యనంగ నాపెరా నాకెయనఁగ
నల్లసతియనుమాటలై యలరుచుండు నట్టిఁ డనగను నట్టివాఁ డగును శర్వ 116
సీ. ఎలుకోటి యనంగ నెసగుఁ బ్రకాకోతి ఎదురం చనఁగ మనుజదళక మగు
గడిసెవేటెడి యన నదరుఁ గువేశ్యాఖ్య తగు బజారి యనంగ దండులంజె
గట్టివా ఱంత ఱాగ గయాళి యనగను ధూర్తయోషాభిఖ్య దోఁచుచుండు
బంద యనంగ దూబ యనంగఁ బేడిసా షండనామంబుగాఁ జనును బాయ
మీ దనంగను బ్రాయమైయొసఁగు వెలయుఁ బాల్యమగు జిన్నతికమన బసుచుఁదనము
నాఁగ బిన్నతికం బన నలరు నీడు ప్రాయ మన జవ్వన మన యౌవనము శర్వ 117
సీ. నిండుజవ్వన మగు నెలజవ్వనం బన ముదిమి ముప్పన దగు ముసలితనము
నర యన నర యనఁ బరఁగను బలితము స్తనపాయి పరగును జంటివాఁడు
పసిబిడ్డ చంటిపాపఁడు పాలపాపఁ డనంగ బాలకసంజ్ఞ నలువు మీఱు
పాప పాపఁడు దుడ్డె పసిచన దుముకఁడు బుడుత కుఱ్ఱ కొడుకు బోడిగ లేఁత
చిన్న పిన్న చిఱుత యన వెలుగుచుండుఁ గోడెకాఁడు కొమరు డనఁ గొండికనఁగఁ
దగుఁ గుమారుఁడు తరుణుఁడు ఏనరు వయసువాఁ డనుచుఁ బలుకంగఁ జవ్వంపిలింగ
సీ. ముదివాఁడు ముదుసలి ముసలి పెద్దముదుకు డొక్కు టొక్కు ముదురు పక్కు పన్న
లరగడం బనఁగను నలరు వృద్ధాభిఖ్య బడుఁ గన బడు వన బక్కు యనఁగ
వెలయుఁ గృశాంగుండు బలిమికాఁడు బలుఁడు బలియుఁడు బలిసినవాఁడు బలము
బల్లిదుండు బలుపు బలితము లావరి యన బలవంతుఁడు దనరుచుండుఁ
బెన్నెరులవాఁ డనంగను వెలయుఁ గేశి బోడి యని బోడఁ డనఁగను బోడయనఁగ
బోడుసా బోడివాఁడుసా ముండుఁ డొప్పు నవితనిజదాపరఘాట పళ్యల్లలాట 119
సీ. బొజ్జవాఁ డనగను బొఱ్ఱవాఁ డనఁగను బొట్టవాఁ డనఁగను బొసక యనఁగ
దొందన దొందుసా దొద్దుసా లండసాఁ దుందిలనామమై తోఁచుచుండు
బంబోతుసా సెద్దువలెను మిక్కిలియొడ ల్బలిసియుండెడివాఁడు పరఁగుచుండు
గర్భిణీమాత్రసంగతుఁడైన బాలుఁడు చంటివాఁ డనఁగను జనును లవిటి
చెవిటి యనఁగను బధిరుండు చెలఁగు గ్రుడ్డి యవిటి చీఁకన నంధుఁడు దలరు మెల్ల
కంటివాఁ డనఁ గేకరాఖ్యయగు లొట్టకంటివా డన క్లిన్నదృక్నామ మభవ 120

సీ. మిడిగ్రుడ్డువా డన మీఱు నున్నేత్రుంబు నడ్డిముక్కుగలాఁ డన నతనాసుఁ
డగు బుజ్జముక్కువాఁ డన గ్రద్దముక్కువా డన గను గ్రమము గా నలరుచుండ్రు
ఖురణస ఖరణసు లవ్వరఁగ ముక్కిడి యన విగ్రుంబు మూగవా వెలయు మూకుఁ
డలరును బధిరవంతాభిధ తొల్లివాఁ డన గొగ్గిపండ్లవాఁ డనఁగ బర్బ
రద్విజుంబు వెలయుఁ దంతురాఖ్య మిట్ట పండ్లవాఁ డన దగు కూనివాఁ డనంగఁ
బరగుఁ గుబ్జుండు కకరుండు పరగుఁ దొంట చేతివాఁ డన శ్రీమాతృభూతలింగ
సీ. ఖంజుఁ డుండు కుంటి వాఁగ గునిస్టివా గను దోఁచును బ్రష్టుండు డొడ్డికాళ్ళ
వాఁ డన మడికాళ్ళవా డన సంజ్ఞుండు మీఱుచునుండును బూరకాలి
వాఁ డనఁ బ్రవృద్ధపాదుఁ డు దనరారు వల్మీకపాదుఁ డు వఱలు బట్ట
కాలివాఁ డన గను గనుపట్టు వికలాంగుఁ డవిటివా మొండివా నదు డెసగు
వాఁపియన నులిపియన నుల్వ డన శ్లీపి శ్లీపిలుదు మూర్చితాభిధ సొమ్మసిన
వాఁ డనఁగనొప్పుచుండును బామనుండు మూలవా తన విలసిల్లు దురితదూర 122
సీ. పొట్టి మొటిమె గిటర పొదిచె పొదడుకున్న పొనుఁగు బుడుత గజ్జు బుడుక బుడిగి
కఱుచ కజ్జ కురుజు కొటిక కుసులి కుట్ట మట్టసి మట్టము మట్టసము
గొనమ గొనప గొంచెసు గుంచెసు గిఱక టింగణా యన గను వామనాఖ్య దనరు
మరుగుజ్జువాఁగ నమరుఁ గుజ్జకామంబు వాసినాఁ బొడవులా వఱలు నన్న
తుండు ధర్మంబు గానిది దోఁచు నొకటి వెజ్జనగను వైద్యుండు వెలయుచుండు
నరవెనక నన్నియుఁ గ్రిలింగ నామము లగు శ్రీకరదయారసాంక కంఠేకళంక 123
సీ. బాధిర్యసంజ్ఞయై పరఁగును జెవుడన నంధభావంబు గుడ్డన గ వెలయుఁ
గొగ్గియం చన గఁ దగును బర్బరత్వంబు కూనువాఁ గుబ్జత్వ మాను మొండి
మొఱ్ఱన ఛిన్నత్వ మొనరును మచ్చవాఁ గాలకనామంబుగాఁ జెలంగుఁ
గాయయం చన గను గనుపట్టును గిణంబు గాయమం చనఁగన క్షతి దనర్చు
మం దన గ నౌషధాఖ్యయై మనును దెవులు తెంక నా రోగసంజ్ఞయై కెరలుచుండు
వాది యనఁ జీడ యనఁగను వలరు సస్యరోగ మాశ్రితజనభవరోగవైద్య 124
సీ. పశుపాదరోగంబు పరఁగు నడుప యన నలరును మలిమిడియనఁగను బశు
పార్ష్ణిరోగము పశువ్యాధిభేదాభిధ యొప్పుచునుండును మంగిడి యనఁ
జరుకసా గుఱుకసా సాంక్రామికామయాఖ్య చెలగుచుండు ముడిచె యనంగ
ద్వంద్వరోగంబు దివ్వటీలు దొంత మనంగ సన్నిపాతం బగు జన్ని యనగ
వాయి నాఁగను వాయువు వఱలుఁ గోరవాయి యనఁ గోష్ఠశీర్షవాయు వొప్పు
మందవాయి యనన్గల్పవాయు వగును భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 125

సీ. గృధ్రసి పేరగుఁ గిఱుదెస యనఁగను దిమిరంబు వెలయును దిమిరి యనఁగఁ
బరఁగుఁ బ్రతిశ్యాయ పడిసెమం చనఁగను దుష్టవంగ త్వకంబు దోఁచుచుండుఁ
ఛిద్రోదరం చన గను జెలఁగు నాసామల పరిస్రుతియును దద్భవారవంబు
స్రోఁ పన సోబ నాఁ బన శోఫయా నుదరశోఫ మై యలరు దోము
నాఁగఁ గాసంబు పేరు దనర్చుచుండు నుబ్బస మనంగ దగ్గన నుక్కిస మనఁ
గాసభేదము కమ్మటు నాఁ గను దనర్చు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 126

సీ. రొంపు రోజు వగర్పు రొప్పన శ్వాసమా వెక్కసా వెక్కిరా వెచ్చ యనఁగ
జ్వర మొప్పు క్షయము నవఁత నాఁగ విలసిల్లు సొలపు సొరగు సొమ్మ సొమ్మసిలుట
యనమూర్ఛ పేరుగా నలరుఁ బాలుసు నాఁగఁ బొంసువు విలసిల్లుఁ బసిరిక యనఁ
గామాల యనఁగను గామలాభిధ మీఱు నతిరోగవిశేష మైరయనఁగ
నలరుఁ గ్రక్కునఁ జరిదియంచన గ దనరుచుండుఁ బ్రచ్ఛర్ది గ్రహణియైయొనరుఁ బారు
డనఁగఁ బాచన మనఁగను నదరు నీరుకట్టనఁగ మూత్రకృచ్ఛ్రంబుగరళకంఠ 127

సీ. కనుపుబ్బు నాఁగను నదరు నానాహాఖ్య యఱుకు వఱక మట్టె మన నర్తి
యగుఁ గ్రోవ యనఁగ దర్శామయంబు చెలంగు నర్మంబు మొలకయంచనఁగ వెలయుఁ
గట్టుసూల యనఁ గన్పట్టు శూల తలే రనఁగ శిరస్తోదము దగును గుష్ఠ
ములు మనఁ గుష్టనఁ బులుమన విలసిల్లు దామరయనఁ బొడదామరయన
మండలక మొప్పుఁ గాయల్పమండలకము చిరుగు డనఁగను దనయును శెలిదియనఁగఁ
ద్వగ్గతవ్యాధిభేదమై పఱలుచుండు మిహిరచంద్రాగ్నినేత్ర వామేశశత్ర 128

సీ. సిబ్బెము సోబె నా సిధ్మము విలసిల్లు మంగు డనంగను మం గనంగ
ముగు సిధ్మ నాఁదు మొప్పును నింద్రలుప్తకం బగు నూలిగరదం చనఁగను గజ్జి
చిడుము నాఁ ఖర్జువు చెలఁగును మొటిమె నాఁ వదనఖర్జుప్రసంజ్ఞ పఱలుచుండు
శిశుఖర్జు వలరును శెవ్వయం చనఁగను దీంట్రమ్ము కసి తీఁట తీవరమ్ము
దూల జిల నవ నస గాదు దురద యనఁగ బరఁగు గందూతి పుండు నాఁ వ్రణముదనరు
పఱలుఁ గురు పన గాను నల్పవ్రణంబు అతికృపాభాసి మధ్యేనగాధివాసి 129

సీ. ముండిలాటి యనంగ మర్మవ్రణం బొప్పుఁ జాతిక పుండు నాఁ జను ననేక
రంధ్రవ్రణాభిధ రాచపుం డనఁగను రాజవ్రణము పేరు దేజరిల్లుఁ
బొటకమం చనఁ బొటక మంచన స్ఫోటక నామమై పొలుపుఁగాంచు
బొబ్బ పొక్కన గ విస్ఫోటము విలసిల్లుఁ బగులును బీఁటిక వంగు డనఁగ
స్ఫోటము దనర్చుఁ బుంగుడు పురిపిలి యన నల్పమైనట్టి గ్రంథిగా నలరుచుండు
గాద మనఁగను గొప్పినాఁ గదుము నాఁగఁ దగును ఘాతభవగ్రంథి తరణినాళి 130

సీ. ఆశయం బనఁగను నాశయం బనగను వస్తుకం బనఁగను దద్దనంగ
దద్రువు వెలయుఁ బిత్తంబు వెలయుచు బిచ్చన బహురస పీక్య మొప్పు
బిత్తన శ్లేష్మంబు వెలయుఁ గల్లె యనంగ నట్టన లిత్తినాఁ జట్టు యనఁగఁ
దోలనఁగాఁ ద్వక్కు దోఁచును నంజుడు పాల యొఱచి కపుచు పొలుసు కండ
చియ్యయం బనమాంసంబు చెలఁగుఁదస్సు యనిన దుర్నాసనామమై యలరు నుప్పు
కండ యనఁగను మీఁదు శుష్కపలలాఖ్య యార్యజనగేయ మాతృభూతాభిధేయ

సీ. రక్తాభిధాన మెట్టు యనంగ నెత్రునా నెత్తు రనంగను నెగడుచుండు
రక్తవిశేషంబు రాఁజిల్లు నల్లనాఁ గృత్రిమరక్తంబు గేరు జొత్తు
నాఁ జెలఁగును దొబ్బనా ఘనీభూతరక్తంబు చీ మన గను దనరుఁ బూయ
మెసఁగును గుండెనా నెన యనఁ గందన గాయ యన హృదయాఖ్య వన చెలఁగుఁ
గ్రొవ్వనా నర మన నాడి నివ్వటిల్లు మన్ని యనఁగను విలసిల్లు మన్య బీఱ
నరము నాఁగను దగుఁ బీకనాడి నీరుతిత్తి యన గను గ్లోమమా దేవభూజ్య 132

సీ. మస్తిష్కనామంబు మను మెద డంచనఁ గండదుక్క యనంగఁ గాలఖండ
మలరును బ్రేగిన నాంత్రంబు చెలఁగును మూలుగునా మజ్జ పొలుచు బొమిక
నెర కె మ్మెముక యన నెగడు నస్థ్యభిధాన మగు ముమ్ము సన గ్రంథిలాసిసంజ
యదరియుండుఁ గశేరుకాహ్వయంబుగను గ్రొవెముకయం బనఁ బూసయెముక యనఁ గఁ
దనరును గరోటి కప్పెర పుఱక పుఱ్ఱె పుచ్చె యన బోరె బొచ్చెనా బోకి బొంకి
పెంచు పెంకు పెంచుక పెరకం బనంగఁ దద్విశేషాఖ్య పార్వతీదత్తసౌఖ్య 133

సీ. మలవాచకం బగు మసటు నింపిరి మస్టు ముఱికి యనంగను మూర్ధమలము
వెలయుచుండును గర్ణమలనాదు మొర్పను గులిబినా గుబిలినా గులిమి యనఁగఁ
బుసి యటం బనిన నొప్పును నేత్రమలసంజ్ఞ యెరు గనఁగ విష్ఠ యొనఁగుచుండుఁ
బేడ నాఁగ గవాదివిష్ఠ మీఱును పేడ కాదులవిష్ఠ రొచ్చనఁగఁ దనరు
రెట్ట యన గను బక్షులవిట్ట మమరు మేను నెమ్మేను మైమయి మే మెయి యొడ
లన శరీరంబు దనరు బొం దన గ డొక్క యనఁ గళేబర మలరుఁ బళ్ళెల్లలాట 134

సీ. ఆయంబు కీలునా నలరు మర్మంబు పాదాగ్రము ముంగా లటం బనఁ దగు
మీఁగా లటన్నను మీఱుఁ బాదోపరిభాగంబు దనరును బాదతల ము
దు గఱ్ఱా లంజనా నగు గుది చీలమం దనఁగ వెలయును గుల్ఫాహ్వయంబు
మడమయుం బన గను మనుఁ బార్ష్ణి కొంకినాఁ దనుపరిదేశమై తనరుచుండుఁ
జిఱుతొడయనంగఁ బిక్కనా జెలఁగు జంఘ మును మోఁకాలు నాఁగఁ జెన్నుదరు జాను
కురువు తొడయనఁ నూరువు పరఁగుచుండుఁ బొసఁగుఁ బెందొడ యనఁ నూరుపూర్వమభవ.

సీ. గజ్జనాఁ దనరు వంక్షణ మండె యనఁగను నూరుమూలాభిధ యొప్పుఁ దొత్తి
కడుపు కీ గడుపునా గను వస్తి చెన్నొందు బొడ్డు మిక్కిలి యనఁ బొసఁగు నాభి
మొల యనఁ గటిపేరు వెలసిల్లుఁ బిఱుఁదు నాఁగ నితంబ మగు నరకటన ముచ్చ
యనఁగ నితంబపార్శ్వాభిధ దగు ముల్లు ముక్కునాఁ జను నితంబైకదేశ
మొనరు రొండి యనం గటిప్రోథసంజ్ఞ ముడ్డి మూడి యనంగను బొలుచు గుదము
వృషణములు బీజములునా వెలయుఁ గచ్చ యన నుపస్థాఖ్య చెలఁగుఁ ద్రికాభిధాన
మలరు దిక మన ముచ్చునా నలికనయన (పంచపాదిగీతము) 136

సీ. బొజ్జనా బొజ్జనాఁ బొట్టనా డొక్కనా గడుపన కుక్షికాఖ్యలు చెలంగు
దఱులు కొత్తఱులునాఁ దగును వళిసంజ్ఞ పాలిండ్లు చాఁది గుబ్బ చను చన్ను
చనులనఁ గుచములు చనుఁ జూచుకమ్ములు చనుమొన లనుముక్కు లనఁగ వెలయుఁ
బెద్ద యుక్కురవక్కొమ్మెద బోర యొదఁదనా వెలయు వక్షము వీపు వెన్నునంగఁ
బృష్ఠ మగుఁ బెడక యనఁ దద్భేద మెసఁగు గొప్పరము మూపటంచన నొప్పు నంస
మలరుఁ జంకలి చంకయం చనఁగఁ గక్ష మచలకవ్యాపమేత శ్రీయూక్పభూత 137

సీ. పక్షంబు వెలయును బక్క పక్కయ ప్రక్క బరి కట్ట నాఁగను పార్శ్వసంజ్ఞ
కెల నన గెలవనఁ గెడ యన బగి యన బగు లనఁగాను గన్పట్టు వెలయుఁ
మధ్యభాగము నడు మన టీగురా గను గౌనునా భుజనమాఖ్య యగు జబ్బ
చట్ట బుజం బనఁ జనుఁ గూర్పరంబు మోఁచెయినాఁ బ్రకోష్ఠంబు చెలఁగు వంది
వందిలి యనంగఁ దగు బ్రకోష్ఠంబు ముంజేయియన మణిబంధనామమై యొసఁగును మని
కట్టునాఁ గేలు చే చెయి కైకయి యనఁ కేట్ట యనఁగఁ గరంబాను జిత్వ)కాశ

సీ. మీఁజేయి నాఁగను మీఁదుఁ గరోపరిభాగంబు కరపృష్ఠభాగ మొప్పుఁ
బెడచేయి నాఁగను నడరును గరతలం బఱచెయ్యి లోచెయ్యి యనఁగ వ్రేలు
నా నంగుళం బగు నంగుట మనఁగ నంగుష్ఠవిశేషమై కొమరఁ మిగులు
బొసఁగు నంగుష్ఠంబు బొటనవ్రేల్పొట్టనవ్రేల్పొటవ్రేల్పొట్టవ్రేలు పెద్ద
వ్రేలునాఁగను జుట్టనవ్రేలు జుట్ట వ్రేలు జూత్తనవ్రేలనఁ బోలుఁ దర్జ
ని నడివ్రేలన మధ్యను నెగడు దబ్బవ్రేలన నన్నామిక దనర్చు కూలపాణి 139

సీ. చిటికెనవ్రేలన జిటివ్రేలనంగను మీఱుఁ గనిష్ఠాఖ్య గోరు నాఁగఁ
దనరును నఖము బెత్తరుం బెత్తిలి యనంగఁ జతురంగుళిసంజ్ఞ సాగుచుండు
లాడితయం చనఁగను లాడితెలియం చన జుట్టిలి యనఁగను జూత్తి లనఁగఁ
బ్రాదేశనామమై పరఁగు జేన యనంగ వఱలు వితస్తి చప్పట యనఁగఁ జ

చేట మొత్తము సేరనా వెలయుఁ బ్రసృతి పొలుపగు నికుంజహస్తంబు పుడిసిలియన
ఖాసిలు నికుంజ చతురంగుళీసమాఖ్య గొడిద గొడిదిలి యనఁగ రక్షోవిదార 140

సీ. పిడికిలి పిడియన వరరును ముష్ట్యాఖ్య పాణివిశేషంబు పరఁగును గమి
కిలి కుప్పలప్ప పట్టిలి యన దోసిలి దోయిలి నాఁగను దోఁచుచుండు
నంజలి మూరనా హస్త మొత్తము బిడి తక్కువమూరనాఁ దగు నరత్ని
బారయం చన గను మీఱుచు వ్యామంబు నిలువునాఁ బౌరుషం బలరు చుండుఁ
గౌఁగిలి యనంగ బాహుయుగవలయ మగు గొంతు గొంతుక కుత్తుక గొలికి బొండు
ననఁగ గంఠంబు చెలఁగును నట్టు మెడన గ్రీవ దనరారు మేచకగ్రీవ దేవ 141

సీ. మెడవంపునాఁగను మీఱు గ్రీవాగ్రభాగము పెడతలనాఁ గృకాటిక దగు
మొగము మో మనఁగను ముఖమొప్పు మోరనా మూతినా వెలయును ముఖవిశేష
ము లగు వా వాయి నోరు వ్యాలివా వక్త్రంబు మనుఁ దదంతస్స్థాన మంగిలి యన
ముక్కన సాసిక పొల్చు ముంజెర మనఁ జెర మన నాసాపుటము చెలంగుఁ
బరఁగుఁ బల్కుపట్టు మోవి వాతెఱ పెదవియు నాఁగ నోష్ఠంబు తదధరభాగ మలరు
నొడు నాఁగను జుబుకాఖ్య యలరు గద్దఁ మనఁగ గద్దువనాఁగ దేహధృతనాగ

సీ. చెక్కు చెక్కిలి చెంప చెంప గౌద యనంగ గండస్థలాఖ్యలై యుండు హనువు
కటమరయం చనఁగా నొప్పుఁ బల్లనఁ దంతమాఁ గోఱనా దంష్ట్ర వెలయుఁ
దాలువు దాలువ దవడ దౌడ యనంగ నలరును దస్త్రాలనామ మంత
నక్కిలి యన మీఱు బుక్క పుక్కిలి బుగ్గ నాఁగ గండూషమా నాల్క యనిన
జిహ్వ వెలయును సెలవినా సృక్విణి తగు నొసలునుదురన ఫాలాఖ్యయొసఁగు భ్రూవు
బొమ యనంబడుఁ దారకం బొనరుఁ బాపయాబ యన గోళకమగు గ్రుడ్డనగ నథవ

సీ. కర పౌర యనఁగను బటలంబు విలసిల్లుఁ గన్నునా లోచనాఖ్య దనరారుఁ
జూపు చూడ్కి యనంగ దోఁపఁబడును దృష్టి వాలుమా పనఁ బొల్చు వక్రదృష్టి
యశ్రువు కన్నీ రటంచన రాజిలుఁ బక్ష్మంబు వెలయు ఱెప్పం చనంగ
ఘనపక్ష్మసంఘ దొంగలిఱెప్ప లనమీఱుఁ గడకన్నునంగఁ గ్రేఁగన్నునంగ
నగు నపాంగంబు చెవి వీ ననంగ శ్రవణ మొప్పు గూబ నఁగాఁ గర్ణమూల మెసఁగు
సిరసు తలకొత్తి యనఁదగు శిరము బనుఁ గదంత యనఁగ శిరఃపార్శ్వ మంతకారి

సీ. జొదల ముందల యన శిరోగ్రము మీఱుఁ బనుఁ బెడతలనఁ బశ్చాచ్ఛిరంబు
బ్రహ్మరంధ్రాభిద పరఁగు నుచ్చిన నెండ్రుక కొంటి కొంక నాఁగఁ దనరుఁ గేశ
మలకలు కురు లన నలరును బహుళతచే వఱలు ముంగురు లన భ్రమరకములు
కూఁకటి యనఁ జిప్పకూకటి యనఁ గాకపక్షంబు చెల్వగు శిఖండికిఁ దురుము

4855

కొప్పు క్రొవ్వెద మూలనా నొప్పుఁ జేర్పుఁ గేశబంధవిశేషాఖ్య గేరుఁ గ్రొమ్ము
డి యన వెడయన కూనెముడియనఁ గొండె యన గఁ గీల్గంటన గజ్జాకొమన గనథవ
సీ. పాపట యన గను బరఁగు సీమంతంబు జుంజురు సిక జుట్టు చుం చనంగ
శిఖ యొప్పు జడయనఁ జెలఁగును జటపేరు వేనలి యనఁగను వేణి దనరు
రోమము బొ చ్చన శ్రుష్పమునా మీఁఱు వారు నూగారునా నలరు రోమ
రాజి శ్మశ్రుసమాఖ్య రాజిలు మీస మీసము నాఁగను జాబుక శ్మశ్రు వదరు
గడ్డ మన వేష మగు వాలకమ్ము నాఁగ వేసమన బారిసమునాఁగ వెలయుంను బన
దనము కైసేఁత యన ప్రసాధనము భక్త పోషకా పాంగ శ్రీమాతృభూతలింగ 146
సీ. అదరు భూషణసంజ్ఞ లొడగు లొడవు మిన్న సొమ్మనంగను గిరీటమ్ము వెలయుఁ
దలకట్టు నాఁగను దనరును ఫాలపాశ్యావిశేషములు సూసక మురాయి
ముత్యాలకుచ్చు కొప్పువల పాపటబొట్టు జిలిబిలి జల్లియుఁ జేరుచుక్క
యనఁగ లలాటిక యగు బాసికంబనఁ గర్ణిక దు ద్దనఁగాఁ జెలంగు
విచ్ఛుటాఖ్య చెవ్వాకునా వెలయుఁ గర్ణపత్త్రనామంబు తాటంకవాచక మగుఁ
గమ్మయన గాను బంజాలకమ్మ యనఁగ రత్నతాటంక మెసఁగుఁ జంద్రార్ధమూడ 147
సీ. చెవులపువ్వులొగద బవిరె రారేక కుంపెన రావిరేక మూర్వనఁగ గర్ణ
భూషావిశేషము ల్పొల్పుఁ ద్రో గనఁ గర్ణవేష్టనసంజ్ఞయై వెలయుఁ దద్వి
శేషాభిధానమై చెలఁగు గంటీ లొంట్లు పోఁగులు చౌకట్లునాఁగ నాసి
కావిభూషణము ముక్కఱ ముంగర యనంగఁ జను చుండుఁ గంఠభూషావిశేష
మాను గుత్తికంటు మెడనూలు నాను తీగె కంటసరి కంటెయం చనఁగాను బుస్తె
యనఁగ మాంగళ్యసూత్రాఖ్య యలరుచుండు బొట్టనఁ దదంతరసువర్ణభూష యాళ
సీ. పదకము తాళి పేవలము లంబెన సరిపెన సరపణిగొలుసన లలంతి
కావిశేషం బగు దావడం బన దండ యనఁ గ్రోవ యన సరి యనఁగఁ జేర
సంగఁ జే రన గఁ జెలంగు సరము త్రిసరంబు ముప్పేటపేరనఁగ వెలయుం
సరవిశేషంబు లుత్తరిగె ముత్తండంబు బన్నసరంబునాఁబర గుచుండుఁ
గడెము కడియము బొద్దొత్తు గాజు సూడిగంబు చేకట్లు గోటు ముంగామురువన
హస్తభూషావిశేషంబు లలరు చుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 149
సీ. కేయూరనామంబు తాయె తనంగను సందిదండ యనంగ సందికడియ
మన బాహుపురి యన నలరు నొడ్డాణంబు కమరి యొడ్డణమనఁ గాంచి వెలయుం
మొలనూ లనంగ నొప్పును గటిసూత్రాఖ్య యంగుళీయం బగు నుంగర మన
ముద్దుటుంగర మన ముద్రాంగుళీయ మా నంగుళీయవిశేష మలరు బటువు

వాఁగఁ బాదాంగదం బొప్పు నందె యనఁగఁ బెండెమన బెండియంబనఁ బెండెరమన
గాను బెండేర మనఁగఁ దద్గతవిశేష మెసఁగుఁ బాడిగ మనఁగ బాలేందుమౌళి 150

సీ. గంటయం చనఁగను ఘంటయౌను బురుజా చిఱుగంట మువ్వ గజ్జె యన క్షుద్ర
ఘంటావిశేషంబు గన్పట్టుచుండును మను వీరముద్దెనా మట్టె యనఁగ
బిబ్బిలికాయనాఁ బిల్లాణియనఁ జిటిబొద్దునా గను గ్రమంబుఁగఁ బదాంగు
ళీవిభూషలు మట్టె లీవలరాసిని తాకు పేర్మించనఁ దనరుచుండు
సేలయన బట్ట మనఁగను జీర యనఁగఁ గప్పడ మనంగఁ గోకనాఁ గట్టన మన
వస్త్రనామంబు చెలఁగును వలువ వలువు వలిప మన సూక్ష్మవస్త్రంబు వఱలు నీళ

సీ. విరళవస్త్రముపేరు వెలయుం నుదుగరనా నదరు గడితము సగ్గడిత మనఁగ
సాంద్రవస్త్రాభిధ చనుఁ బట్టుచీరనాఁ బట్టాంశుకము సూర్యపటము దనరు
సూరెపుటంబునా మీఱు సెల్లా సేలు సాలువ నంగను శాటికాఖ్య
వస్త్రభారముపేరు వఱలు లుంగ యనంగ నిమువు చా వన గను నెగడు దైర్ఘ్యశీ
మదరు బరిణాహము తనర్పువెడలుపనఁగ నంశుకాంతంబు చెఱఁగ కొంగనఁగ వెలయు
నంచలంబు విరాజిల్లు నం చనంగ భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 152

సీ. బద్దయం చన గను వత్తి యనంగను జేకమం చనఁగను జెల గు దశలు
కమ్మియౌ చన నంశుకాగ్రావయవవిశేష మ్మొప్పుఁ దద్విశేషమ్ము చిట్టె
యనమీఱుఁ గచ్ఛభేదాభిధాన మెసంగుఁ గాసె కుచ్చెల కుచ్చె కచ్చె కింజ
చుంగు రింగు సెఱిక చింగు సెఱి యనంగ నీవి పోకముడినా నెసఁగుచుండు
వస్త్రపుటి దగు నొడియనఁ బటముదనరుఁ బదమనఁగ ధౌతవస్త్రంబు పరఁగ మడుగు
మడుత మడి చలువ యగును మను వింత వన్నెగలకోకపేళ్లై రవలియన భవ

సీ. కావియం చనఁగను గ షాయమై యొప్పుఁ జందురుకావినాఁ జనును రక్త
వస్త్రము చెంద్రిక వన్నెనాఁ జెంగావి యనఁగఁ గౌసుంభమై యలరుచుండు
నరుణవస్త్రంబు తోఁపనఁ దోఁచు చుండును నీలవస్త్రం బగు నీలియనఁగ
పీతపువస్త్రంబు చెలఁగు నత్తన గను మాంజిష్ఠ మెస గును మంజిడియన
పచ్చవి బవంతి కరయంచు పట్టెమార్పు మాదళంబులు దళ్ళు దోమ్మంచు లడుత
చాఱ లేనఁగదుగు లనమీఱు నిట్లు చిత్రవర్ణవిశేషము ల్చిత్స్వరూప 154

సీ. జరబాజు సేరాజు బురసా తగటియనఁ గలధౌతవస్త్రము ల్వెలఁగుచుండు
నవి నల్లచాయచే నలరుచున్నను గసీసం బనఁగాఁ దగు సరి యనంగ
నీవస్త్రముల పేయి సెస గుదారం బగుఁ గంచెల అవిక రైక యన నదరుఁ
గంచుళీనామంబు కాంతోత్తరీయంబు పయ్యెద పయ్యంట పైట పఱుట

పైయెద పయంట నాఁగను బరఁగు చుండుఁ బ్రబలువస్త్రముకుటము కుల్లా కుళాయి
యనఁగఁ దద్భేదము తపార మనఁగ డెక్కి యనఁగ జాతనఁ డోపీనా నలరు నభవ

సీ. పాగయం చన గను బర గు నుష్ణీషంబు తద్భేదసంజ్ఞయై తగు రుమాల
యనఁగ గూర్పాసాఖ్య యలరుచు దుత్తాయి యరదట్టి కుప్పసం బంగి కుబుస
మన గఁ గంచుకభేదములరారు జోలాచొకాయిచొక్కాయిచొక్కాచొకాచొ
గా నాఁగ దుప్పటి యనును హంసావళి దువ్వల్వ వీణము దుప్పట మన
నవియొ కూర్పసిచో శేకు లన గ వెలయుం జంటపోఁగులవలువయా గింటె మనఁగఁ
బ్రచ్ఛదపటంబు వెలయును బచ్చడ మనఁ బోరువయనంగఁ దద్భేదము దగు నభవ

సీ. దోవతియం చనఁ దోఁచు గటీపట మొల్లె పంచె యనంగ నొప్పు నర్ధ
వస్త్రంబు గుడ్డనా బట్టనా జెలువొందు వస్త్రఖండము వస్తి పరఁగుఁ బొత్తి
యనఁగను బొల్పు బాలాచ్ఛాదనాభిధ తడుపంచె నాఁగ నార్ద్రపట మొప్పు
చింపి చీరిక యన జీర్ణవస్త్రము మీఁఱు ద్రేలికయాం చనఁ జేలికయన
జీర్ణవస్త్రైకదేశంబు చెలఁగుచుండు గోఁచి యనఁగ గచ్చడం బన గోణ మనఁగ
కొట్టమం చనఁ గౌపీనము దనరారు మాతృభూతేశ సంతతస్వప్రకాశ 157

సీ. చల్లాడమన గను జల్లడ మనఁగ జె న్నలరుఁ బుమంతరీయంబు లంగి
యన సంగదట్టమం చనఁ బావడ యనంగ యోషాంతరీయమై యొప్పుచుండు
గొప్పగాఁ గొసలుంచి కూర్చిన పావడ కంగోరుపావ దనంగ వెలయు
వస్త్రరు నతుకనా నలరు సంధానవసనఖండనామంబు చనును గంబ
లంబు గొంగడి యనఁగను గంబళియన గోరుపడ మనఁగాఁ గంథ మీఁఱు బొంత
గంతన వితాన మగు మేలుకట్టు లుల్లబమ్మ లుల్లడ లనఁ జందువ లన నభవ 158

సీ. కాఁజలు గుడారము గూడారము గుడారు గూడా రన గను నాల్గు పటగేహ
నామధేయంబులు నవగోజ యనఁగను గొప్పగుడారమై యొప్పుచుండుఁ
బనిబడిగూడారు పర గు గొల్లెనయన వాహనాద్యాచ్ఛాద్యవస్త్రసంజ్ఞ
తనరుఁ గువారిదుం చనఁగఁ బ్రావరణమాఁ బరదా యనంగను బాడుసా గఁ
జనుఁ దిరస్కరిణి తెరసా జవనికయన రంజిలుఁ గనాతి గోడసరాతి యన గ
వసననిర్మితకుడ్యనామంబుగాను భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 159

సీ. తలయం టనంగను దలగడు గనినను నభ్యంగనామ మై యతిశయిల్లుఁ
దోముడు ప్రాముడు తుడుపు రుద్దుడు పులుము దన మార్జనసంజ్ఞ పొలుచుచుండు
నలుగన నుద్వర్తనంబు రాజిలుఁ జికసంబు సున్ని యనఁ జూర్ణంబు దనరు
స్నానంబు వెలయును దానంబు మునుక బుడక మజ్జన మనఁ దిలక మొసంగు

బొట్టనఁగఁ జుక్కనఁగఁ జుక్కబొట్టనంగ బొలుచుఁ జాతిక పత్త్రిబొట్టనంగఁ
దద్విశేషాఖ్య ఘుసృణంబు దనరుచుండు గుంకుమ యనంగ బాలకాంకమాడ

సీ. చెందిర మనఁగను సిందూరము చెలంగు లక్కయం చనగను లాక్ష యెండియు
లాక్షారస మెసంగు లత్తుకయం చనఁ గుంకుమపూ వనఁ గుంకుమ మగుఁ
కుసుమపూ వనఁగఁ దగును గుసుంభాభిధ జాజికాయన మీఱు జాతిఫలము
జాపత్త్రి యనగను జాతిపత్త్ర మ్మొప్పు కపకప లన మస్తు గానిపించు
విత్తు లెన గుసుజా దన వెలయుఁజావ మలయు సాంబ్రాణి సామ్రాణియనఁగఁ బూవి
పునుగు తట్టుపునుంగన దగరుఁ బిల్లిగడ్డచట్ట మన బిడాలకమలు కర్వ 61

సీ. చను జవాది జవాజి జవ్వాది జవ్వాజి యనగ సంకుమదాఖ్య దనరుచుండు
గోరోజన మనంగ గోరోచనాభిధ కపురము కర్పూరము కప్పురమ్ము
హిమము గంబూర గంబుర గంబురా గంబురమ్ము గంబూర మ్మన మ్మను ఘన
సారము సజ్జరస మ్మన సర్జరసమ్ము చెలంగు గంధ మ్మనంగ
గంధ మొప్పు మరాళనా గను దనర్చుచుండు శ్రీఖండ మగురునా నొవరు నగరు
గంధచూర్ణంబు చెలగు బుక్కామనంగ గందవొడియన గాను బుక్కా యన ధవ

సీ. యక్షకర్దమసంజ్ఞ యలరుఁ గదంబమ్ము కలపము నాఁగను వెలయుఁ సేస
యనగ బుష్పాంజలి తనరుఁ దోమాలికా మాలిక పువుటెత్తు పూలపొట్ల
మనగ మాల్యగ్రంథి యగు సొరతన మన నాభోగసంజ్ఞయై యదరును దల
గడ తరాద తలాపి తలయంపి యొరుగునా నుపధానసంజ్ఞయై యొప్పుచుండుఁ
దద్విశేషాభిధానంబు తగును బటువు బిల్లదిండన కయ్యాఖ్య చెల్లు సెజ్జ
పరపు తలిపము దడిబను పాన్పు మెత్త యనఁ దదాచ్ఛాదియొనఁగు లేపనఁగ కర్వ

సీ. ఖట్వాఖ్య రాజిల్లుఁ గంకటి యం చనఁ బట్టెమంచం బనఁ బరఁగు మృకుల
ఖట్వ రాజులు నల్పఖట్వ తుక్క యనంగ నలరు గోదన గి ఖట్వాంగ మెసఁగుఁ
బట్టెయం చన దగుఁ దట్టిక తుసి తూచ మనఁ బట్టికా గ్రమై యలరుచుండుఁ
జిత్రాల్పపట్టిక చెలఁగు నవారనఁ గ సంజ్ఞ చా పనఁగాఁ జెలంగుఁ
కందుకము చెండు బంతినాఁగను దనర్చు దివ్వె దివ్వియ దివెదీవె దివియదీవి
యనఁగ దీపాహ్వయంబుగా నలరుచుండు మాతృభూత జగత్త్రయీమాతృభూత

సీ. దీవటీ దివ్వటి దివటి పంజివఁగను కరదీపికాఖ్యయై పరగుచుండు
జంజారు దుందుడు నురుము దివ్వెవకోల యనఁ గాష్ఠదీపికాహ్వయము చెలఁగు
నీరాజనాభిద నెగడు నివాళి యారతినాఁ గ వత్తినాఁ బ్రబలు వర్తి
ద్విముఖదీపిక గడిదేరు నీలాలినా త్రిముఖదీపిక పేరు తేజరిల్లు

దక్కిచె యనంగఁ దీరంబు దనరుచుండు
గద్దె గద్దియ పీట నాఁగను గటాస
నమ్మె చవరిక యనఁ జర్మకమ్మె దనరు
నాపనార్థంబు సరసనా నలరుచుండు
మాతృభూత నిజాశ్రితమాతృభూత 165

సీ. పలక యనంగను ఫలకయౌ కయ్యార్థ ఫలక మొప్పును విసిపలక యనగ
ముకాళిపీటనఁ బోలుఁ ద్రిపాత్పీతి ధరణి మీఱును దార్వు బరణి దబ్బి
కీర్ణకరండంబు చెలఁగుఁ గరాటంబు కరవటం బనఁగను బరఁగుచుండుఁ
దాంబూలపాత్రంబు తబుకం బనంగను గంపెయం బనగను గుంపెయనఁగ
జాలవల్లిక యనఁగను సంపుటంబు పొలుచు సంబెల యనఁగఁ దాంబూలధాని
యడప యనమీఱుఁ దమలపాకులను బదిలపఱుచునది పదర యనగ బరఁగునభవ

సీ. పూగభాగమ్ములు పొలుచు బాగాలన నెలవరి యనఁగను వెలయుఁ ఖాది
రమ్ము కాచన ఖాదిరవట మొప్పును గైరవడి యన బర్ణవటకము చెలగు
నాకు జుట్ట యనంగ నదయును వృత్తపర్ణం బామమునసరి యహి వహించు
సున్నపుఁగాయనాఁ జూర్ణకరండమాఁ బోఁకొత్తు నా గను బూగదళని
దనరు దాంబూలశాయంబు తమ్ములమన వీడె మన వీడియమ్మన వీడ్య మనఁగ
విడియ మన విద్య మనఁగను విడె మనంగ భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 167

సీ. చర్వితతాంబూలసంజ్ఞయౌ దమనాఁ బరఁగుఁ గళాచిక పడిగ మనఁగఁ
గాళాంజి యనఁ బతద్గ్రాహిణి దగు గూఁడు చౌట పంజర మనఁ బను వ్యజనము
విసనకఱ్ఱ సురటి వీవనయం చన నవి యొప్పెమఱుగిడ సాలవట్ట
మన విరాజిలును దువ్వెన యనఁ గేశప్రసాధిని వెలయుంచు జనును గంక
తికయుఁ జిక్కంటి యంచనఁ దెలియఁదగుచు వెలయుఁ బీక్షావికర్షి యాత్ర్పెనయనంగ
నద్ద మన ముకురాఖ్యగా నతిక ఘల్లు వసుమతిక్రతశతాంగ చెవ్వంచిలింగ 168

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుంకతనఁ బరఁగు శాశ్వతముగ నరవర్గ మిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 169

బ్రహ్మవర్గము

సీ. సంతు కొలము వంగసము వంగడము పదుగన వంశసంజ్ఞ లై యలరుచుండుఁ
బరఁగుఁ జతుర్వర్ణ బాఁపన రాచ కోమటి రెడ్డి నా గను మనుచునందు
వర్ణ్యయం చనఁగను వర్ణాభిధాన మౌ మంచివాఁడు సనుపు మంచి పాదు
పన సజ్జనుం డొప్పు నమరును విప్రుంను పాఱుఁడు బాఁపడు బాఁపనుండు

పుడమివే ల్పన బ్రాహ్మణ్యము దనరారు బాఁపతిక మనఁ దనరును బండితాభి
ధాన మగుఁ దెల్వికాఁడు పెద్ద చదువరి యొజ్జగలుగువాఁడునాఁగ మేచకశిరోధి

సీ. ఒప్పు నుపాధ్యాయుఁ డొజ్జ యనంగను జన్న మనంగ యజ్ఞంబు వెలఁగుఁ
జదువుగా బ్రహ్మయజ్ఞము దగు వేలిమి యన దేవయజ్ఞంబు దనరు విందు
నాగ మనుష్యయజ్ఞము పొల్చుఁ దనపు నా గను బిత్రుయజ్ఞాఖ్య యొనరు బలిమి
యన భూతయజ్ఞమా నైదుయజ్ఞము లివి యాస్థానసంజ్ఞ యై యలరు నోల
గము కొలు వన నవి మించి కానకింపఁ బోలుఁ బేరోలగము నొడ్డోలగ మనఁ
బరుప యనఁ దైర్థికసభాఖ్య పరఁగుచుండు బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ

సీ. అగ్నిసాధనవిశేషాభిధ చెకుముకి యనఁ దనరును హవిష్యంబు వెలఁగు
నివిరికయం చన నివిరికెయం చన నామిషసంజ్ఞయై యలరుఁ గూడు
పాలపిఱుఁగు నా గఁ బరఁగును బొంగలి యన గను బాయసం బలరుఁ బులగ
మనఁ గృసరాన్నాఖ్య యొనరును దాన మాఁ జాగము పెట్టొనఁ గీగి యీవి
పుడుకురింత పుడిగ లేగము పుడుకనఁగ యీచ్చు చెలువొందు వేడుటయడుగుటయన
విం దన నతిథినామమై వెలయుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 172

సీ. వెదుకుడు కడవుడు వెనుకుడు రోయుండు నెమకు దనంగ నన్వేషణ మగు
నజ్జన మన గను నజ్జిం పన గను విడి యన విడు పన విడుదల యన
విడుట మానుట యన వీడుకో లనఁగను నెడు దన దక్కన వదలుట యన
నఱుట యనంగను దొఱఁగు టనంగను నలరు విసర్జనాహ్వయము లెదురు
కొనుట యెదురేగుట యెదిరికో లనంగ నభిగమన మొప్పు గౌరవ మ్మలరుచుండు
గారవిం పన గారము గారవ మన నెన యనంగను శుశ్రూష వెలఁగు నభవ 173

సీ. త్రిమ్మట త్రిప్పట తిరుగుడు తిరుగునాఁ బర్యటనాఖ్య యై పరగుచుండు
నాచమనీయాఖ్య యలరు వార్పన గను మానంబు పలుకమినా నెసంగు
వరుస యనంగను బరువడి యన గను క్రమనామ మొప్పును రాజిలుఁ దర
పాటు వీడ్పాటు నా వ్యత్యయ మగు నెడఁబా టనంగను నతిపాత మొప్పు
నియమ మలరారు నేమంబు నేమకంబు కట్టడ యనంగ దేవతాకార్యనియమ
సంజ్ఞగాఁ బల్కుఁబను జన్నె జన్నియ యన బతమన గ వ్రతము వెలయుఁ బార్వతీశ

సీ. పస్టిల్లి నుంకు నిప్పుస్తు ని ట్టనఁగను నుపవాససంజ్ఞయై యొప్పుచుండు
బ్రహ్మబిందువు మీఱుఁ ద్రప్స యనంగను మొక్కు దండము కేలుమో డ్పెఱ గుడు
నాఁగఁ జెన్నొందును నతి తద్విశేషము శ్రేపిప్పు వెన్నెల చిన్నిపువ్వ
జోహారును జొహారు జోడాలు వెంగనాల్ డింగిస్సు గొబ్బిస్సు డెంకణాలు

పల్లానేరేళ్ళు జోలిళ్ళు ననఁగఁ దనరు పేడిసోలనఁ బ్రార్థన వెలయుచుండు
భిక్ష తిరిపము బిరము బిచ్చ మాయవారమును జోగుసాఁగను పఱలు నభవ 175

సీ. అవిరక్తభిక్షుఁ డలరును బికిరాలమారి బికాసి బికారి తిత్తి
గొట్టు తిత్తి తిరిపగొట్టునా వటు డొక్కు వడుగు బొమ్మచారి తడుపుదాల్చు
నా గృహస్థాభిధానం బిలుదొర గేస్తు నా వనసంవాసినామ మెసగు
సడవిసెలవరినా జడదారి యనఁగను గనుపట్టు సన్యాసి కాసిగోచి
దారి బోడ తవిసినా గఁ దనరు యోగి జోగి నా దగు జడదారినాఁ దపసి
నా గ ఋషిసంజ్ఞ జందెంబునాఁగ జన్నిదం బనఁగ యజ్ఞసూత్రమా నంబరకచ

సీ. పొసఁగుఁ గమండలు బుడిగ యనంగనుఁ బుడ్డిగ యనఁగను బుడ్డి యనఁగ
బోరెనాఁగను గళపాలనాఁగను గళపాలాహ్వయంబుగాఁ బరగు ధార్య
చర్మనామము కళాసము కళవస మన యోగివేత్రాభిధ యొప్పు లాత
మనఁగ ముండనసంజ్ఞ యలరుచునుండును గోఁగుట బోడింపు గొఱుగుట యన
నుడనయన మగు వసుగునా నొప్పగును వివాహనామంబు పెండ్లిచేపట్టు కాలు
ద్రొక్కు పెండిలి యనఁగఁ బెంపెక్కు నేగు పెండ్లనఁ దదంతవీథికావిహృతి యభవ

సీ. వసుగుపెండ్లిండ్లలోపలఁ దృతీయదినంబు పాకెన్న యనఁగను బరఁగుచుండు
నారెంటికిని పేఱె యగుచు నంత్యదినంబు లవును గంబవలి నాగవలి యనఁగఁ
బెండ్లికూతు రనంగఁ బెండ్లికొడు కనంగఁ గ్రమముగాను వధూవరాఖ్యలు దగుఁ
జిమ్మనగ్రోవినా శృంగమా దద్ధ్వైవ మండె బుఱ్ఱటకొమ్ము ననఁగ వెలయుఁ
గొఱలుఁ గవకుంట కూడిక కూటమి కలయిక యన రతి యహిరతి యొనఁగు మపక
మనఁగ బకుమ్మృగరతము చెన్నలరుఁ ద్రొక్కు డనఁగ బొర్లుటయనఁగ దేవాధిదేవ

సీ. పొత్తనఁగ సజ్జ పొలుచు బువ్వ మనంగ స్వజనవివాహసజ్జ దనరు
హారిబువ్వ మన వివాహచతుర్థదినరాత్రి బందుజనసజ్జ బరఁగుచుండుఁ
బాలిక దావారపాలిక నా గను నంకురార్పణశరావాఖ్య దనరుఁ
బ్రథమవధూవరభవనప్రవేశాఖ్య యిలునింపద మనంగ నెసగుచుండు
నుంకువ నోలి యనఁగను సంకనంగఁ బైడి యనఁ గన్యకాశుల్కవాచక మగు
సరణి మన బిత్రుదత్తకన్యాధనంబు పొలుచును విసంగ శ్రీమాతృభూతలింగ 279

సీ. ఉపరిసురతసంజ్ఞ యొప్పును మగపోల్కి కూటమి యనఁగఁ బైకూటమి యన
మణితవాచకము లై మనుఁ బావురాపల్కు లనఁగఁ గూకిపల్కు లనఁగ నవియె
లోగుక్క వెలిగ్రుక్క నాఁగఁ జెలంగును దంతక్షతాభిధ తనరుచుండుఁ
భలుగంటు పలునొక్కు పలుగెంపు లనఁగను గరరుహక్షతములు మెఱయుచుండు

గోరువంకలు చంద్రుకూన లనఁగ ముద్దురా గను జాబిలం బొప్పుచుండుఁ
బొల్పుచుండును దొంతరము ద్దనంగఁ దద్విశేషంబు మాతృభూతాభిధాన 180
తే. శ్రీలు వెలయంగ నీపేరఁజేయంకితనఁ బరగు శాశ్వతముగ బ్రహ్మవర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 181

క్షత్రియ వర్గము

సీ. రాచవా డనఁగను రాజన క్షత్రియుఁ డొప్పు నేలిక సామి యొడయఁడు దొర
రాయడు రాజేడు రాశికిమీ డన నరపాలసంజ్ఞలై పరగుచుండు
రాచఱిక మ్మన రాయఱిక మ్మన రాజరాడ్భావకర్మములు వెలయుఁ
లక్కుమాఁ డనఁ దగు లక్ష్మణుఁ డనిలజుఁ డలయును వడమడి వలిమొల కన
బార్థుఁ డెసగును గట్టికవ్వడి యనంగ నకులసహదేవు లలరుదురు కవలనఁగఁ
జెలగు దుశ్శాసనుఁడు దుస్ససేనుఁ డనఁగఁ బ్రబలు దుర్యోధనుండు రారాజనభవ
సీ. విరటు డనంగను వెలయు విరాటుండు మండలేశ్వరుఁ డొప్పు మన్నెవాఁడు
మన్నెఁ డనంగను మండలేశత్వంబు మన్నెఱికం బన మనుచునుండు
గుత్తకాఁ డనఁగను గుత్తికారుఁ డెసంగు మంతురా గను ద్వ్యాతమంత్రి యొసఁగు
బ్రెగడ ప్రెగ్గడ యనఁ దగుఁ బ్రధానుఁ డగవరి తీర్పరి యన ధర్మజ్ఞుఁ డలరు
మీఱు నారక్షకాభిధ యారెకుఁడు తలారి తలవరి యనఁగ శుల్కాధికారి
చనును సుంకరి యనఁగను షండుఁ డొప్పు
నెగ్గడి యనంగఁ గంచుకి యొసఁగుచుండు బొందడీ డన శ్రీమాతృభూతలింగ 183
సీ. కటకవాం డ్రనఁగను గట్టిక లనఁగను ఫణిహారు లనఁగను బరఁగుచుండు
వేత్రహస్తాభిధ వెలయుఁ బారసమాఖ్య వేగులవా రన వేగరు లన
బహువచనమ్మునఁ బడవా ళ్లనంగను దళపతినామము ల్దగుఁ బడాలు
దళవాయి పడవాలు దణి యనంగను వల్ప సైన్యాధిపతి యొప్పు జంగిలి గమి
కాఁ డనంగను సేవకాఖ్య లగు జీతగాఁడు కొల్వుడుగాఁ డనఁగాను భటుఁడు
పరఁగు జోదన రెంకవ బంటనంగ భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 184
సీ. చుఱుకరి యనఁగఁ దెంపరియన శూరాభిధానంబుగా గను దనరుచుండు
నొంటరి యొక్కటీ డొంటరీఁ డొంట్రింపు సా నేకభటునకు నామ మగును
గాల్వురు వాఁగను గాల్బంటువాఁగఁ బదాతినామంబుగాఁ దనరుచుండు
శపథాయుధనిషేధి చనును గైజీతమం చనఁగను మాపియం చనఁగ జైరి

మనుజు నొంటనివాఁ డన మార్తుఁ డనఁగఁ బగతుఁ డన బగఱనఁ బగవాఁ డనంగఁ
గంటనఁగ గొంగ యన సూఁడుకాఁ డనంగ భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ. చుట్టము పక్కము చుట్ట నెచ్చెలి చెలికాఁడు నెయ్యుఁడు సంగడీఁడు పొందు
కాఁ డంటు చెలి నేస్తకాఁడు సంగడికాఁడు నా గను మిత్త్రునినామము లగుఁ
బగ సూడు కంటునాఁ బర గు విద్వేషంబు చెలిమి చుట్టఱికంబు చెల్మి నెమ్మి
నెయ్యము నేస్తము నెయ్యమి సంగడి యొద్దిక యొమ్మిక యొండొరిమిక
పొం దొరిమె పొత్తుగారము పొందిక యనఁ బర గుచుండును మిత్త్రభావంబు బట్లు
శ్రీక్కులనఁ బాతకాఖ్యలు గేరుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 186

సీ. నమ్మినవాఁ డన నచ్చినవాఁ డనఁ జనవరి యన గను దనరు నాప్తుఁ
డలరును గరణమం చన లెక్కవాఁ డన గణకాభిధానంబు కరణికమన
గణకునిభావంబు కర్ణంబు వెలయును లిపికారకుం డొప్పు లేకరి యన
వ్రాతకాఁ డనఁగను వ్రాలునా వ్రాతనా లిపియొప్పు నక్షరాల్ వెలయుచుండుఁ
నక్కరము లచ్చరమ్ములం చన గఁ గ్రార గిలక యన రేఫ మెసఁగును గియ్య యన గ
నదరును యకారనామంబు సుడియనంగ వట్రువయన ఋకారమై వఱలునభవ 187

సీ. బొట్టన సున్ననఁ బొలుపొందు బిందువు నిడుదన దీర్ఘంబు నెగడుచుండు
జడ్డయం చన గను సంయుక్తమొప్పును గణితంబు లెక్క నా గను దనర్చుఁ
గమ్మ యనంగ లేఖ యగు రాయసమన రాజలేఖ దగు గిల్లాను చీటి
యన ఖండపత్త్రిక యలరును గౌలన నభయపత్త్రాభిధ యలరుచుండు
ఘుట్టితపటంబు వెలయును గడిత మనఁగ వెలయుఁ గాకిత మనఁగఁ దద్భేదసంజ్ఞ
యాఁడె యన గఁ దదేకదేశాహ్వయ మగుఁ బుస్తకము పొత్తమనమీఱు భుజగభూష

సీ. గంట మనంగను గనుపట్టు లేఖని కలమము కలము నాఁగను దనర్చు
రాయబారి యనంగ రాజదూతయగుఁ దద్భావంబు తగు రాయబార మన గఁ
బథికుఁడు దగుఁ దెరువరి యన మార్గజ్ఞసంజ్ఞయౌఁ జొప్పరి జాడకాఁడు
నాఁ బలుపట్టడనా గఁ బౌరశ్రేణి పొలుచును రాజ్యాంగములు దనర్చు
సామి ప్రెగ్గడ చెలి బొక్కసము తిరస్తు కోట పోఁ జనఁగాను షడ్గుణము లగుచు
జేరుకొన గాను దగు సంధి పోరు పోక యునికి రంటన నొండన నుగ్రమూర్తి 189

సీ. వాఁడిమి జతనము మంతనం బనునట్టి యివిమూఁడు శక్తులై యెసఁగుచుండుఁ
దగఁ ద్రివర్గాభిధ తగ్గు నిల్కడ పెరుగుడు నను నివిమూడు గొఱలు నవల
జతురుపాయంబులసంజ్ఞయై మం చీగి వేఱు కొట్టన సాల్గు వేఱు వేఱ
వేఁడిమి యనఁగను వాఁడిమి యనఁగఁ బ్రతాపాభిధానంబు తనరుచుండు

దండు వన దండు గన గను దండమునకు ప్రతినిధిగఁ దీయు ద్రవ్యంబు పరఁగు విజన
మొంటిపాటు లేకతం బన నొప్పుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 190

సీ. నమ్మికనాఁగను నచ్చికనాఁగను విశ్వాససంజ్ఞయై వెలయుచుండు
నిమ్మళం బనగను నిష్కళంకత యొప్పు నిశ్చింత దనరును నెమ్మది యనఁ
దగ వన బాడినాఁ దగు న్యాయనామంబు మనువు జాలిక నా సమర్థనాఖ్య
యానతి యనగను నాన యనంగను సెలవునా మదలనాఁ జెలగు నాజ్ఞ
గడు వనగ మేర యనగ నుగ్గడి యనంగ నడరు మర్యాద తప్పిదం బాగడంబు
దుడుకు నేరము నేరమి దుందగంబు తప్పనఁగ నపరాధము తనరు నభవ 191

సీ. ఆరి బడి యప్పన మప్పన పంగము పంజి పన్నాడి కోల్పుగిది బెడిగ
కోరన గాఁ జెలఁగును భాగధేయంబు గృహభాగధేయ మా నిల్లరి యన
బుల్లరి నాగ నొప్పును దృణభాగధేయంబు కాలరినాగ నను పునాఁగ
నభిగంతృభాగధేయము చెలంగును సెల వన ధాన్యపరిమాతృభాగధేయ
మలరుచుండును పట్టము చనఁగ వెలయు హేయదీనారముఖభాగధేయసంజ్ఞ
సుంకమన దాణమన గను శుల్క మెసగు లంచ మనఁగను నుపదయై మించు నభవ

సీ. కానుక కానిక కప్పము నూడిన యుంలుపా యుపారంబు నులుప యనఁగఁ
జను నుపాయనసంజ్ఞ చామరం బొప్పు వింజామర యనఁగను సౌర మనగఁ
దద్భేదసంజ్ఞయై తనరారు గొడుగన గొడు వన ఛత్రాఖ్య యడరుచుండు
జగజం పనంగను జల్లినా జంపన ఝల్లరీనామమై యుల్లసిల్లు
వర్షవారణనామమై వఱలు జగ్గ గొడు గన గఁ జర్మఫలకంబు ఱాలు నరిగె
యనఁగ భృంగారు గిండినాఁ జను బిరుదము బిరుదన బవాశ మన గను బరఁగు నభవ

సీ. పేలము పాశెము పీకుపట్టు బిడారు విడిది యుంచనఁగ నివేశ మొప్పుఁ
జదలకుం చనఁగను స్కంధవారము మీఱు నేనుంగు హత్తి గారేముఁ గన్గ
నాగ దంతావళనామమా మొకడిఁ దన నల్పదంతగజాఖ్య దనరుఁ
గలభంబు గున్ననా గను జెలువొందును బెంటియేనుఁ గనంగ వెలయుఁ గరిణి
లొండ మనఁగను దుండాఖ్య లోఁచు జాల పాగరుపాద యనఁ బద్మ మల్లగుసు గీక
యనగ ఘీంకారనామధేయంబు చెలగు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 194

సీ. మదము రాజిలు మస్తు మత్తు మత్తాయన దానసంజ్ఞయై యలరుఁ గట్టు
కంబ మనంగఁ దోత్రంబు బరి యనఁగ నారెనోల యనంగ నలరుచుండు
శృంఖలనామంబు చెలఁగు నంకెల యన నంకుశనామమౌ నంకుసమ్ము
పిడి యన నొరిజన నడరుఁ గక్ష్యాభిధ కుధము జూల్ లేపన గొఱలుచుండు

నొప్పుఁ జౌడో లనంగ దంత్యుపరిడోల వాని పంగెన యనఁగను బంగిడి యన
నోద వన మూఁడుపేళ్ళచే నుల్లసిల్లు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 195

సీ. పరఁగు నశ్వంబు బాబా వావురము వారువము జక్కి తత్తడి మావు గుఱ్ఱ
మన దేశభేదహయాభిధలు హరబ్బి తురికి కచ్చి యనంగఁ దో చుచుండుఁ
బాగా యనఁగ నశ్వపంక్తి విరాజిల్లు బాహ్యాశ్వసంజ్ఞ యొప్పుఁ బడివాగె
తేజినా నర్చితవాజియా గత్తరాని యనంగఁ గత్తరాన యన గాను
ఘోటకవిశేష మెసఁగును గూబు నాఁగ మూషకహయంబు వెలయును మోటు నాఁగఁ
దట్టు వన నీచతురగంబు దనరుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 196

సీ. తేజిరా నున్నతవాజియై విలసిల్లు బకు గోడిగ నాఁగఁ బరగుచుండు
బడబాబుగు సమాఖ్య యడరు నత్తడియన సొబగు నాఁగ బడబమాలు వెలయు
నకిలిం బనంగను నకిరింత యనఁగను హేషాభిధానమై యెసగుచుండు-
గంద మనంగను స్కంధంబు దగుఁ దోఁక లవిటి నాఁగలు బుచ్ఛము విలసిల్లుఁ
గొన యనఁగఁ గేసరం బొప్పు గొరిజ డెక్క గిట్ట యన ఖురనామంబు గేరుచుండు
నడ బనంగను నడ యన నడయు గతి భూభవభంగ శ్రీమాతృభూతలింగ 197

సీ. జంగనడవు నాఁగ జంఘాలగతియొప్పు జనుము లుక్కనఁగ నీచగతిపేరు
రవగా ల్రవాలునా రాజిల్లు నాస్కందితము జోదన యనంగ ధౌరితకము
వెలయును బేరము పేడెము జాలెము బవిరినా రేచితంబు విలసిల్లు
జౌకళిం బన గను దూఁకుడనంగను వల్గిత ప్లుతను దువాళి మన దు
వాళి యనఁగను బ్లుతము గావలలు చూడుఁ బొలుచు నాస్కందితవిశేషము మొనగాల
నంగ బ్లుతగతిభేదంబు జంగ గంతు దాటు పల్లటీ దుముకు నాఁ దనరు నభవ 193

సీ. అశ్వతనుత్రాణ మడరుఁ బక్కెర యనఁ బల్యాణ మొప్పును బల్ల మనఁగ
జీనంబు మెత్తన జేననఁ దనరును గ్రాలు ఖలీనంబు కళ్లె మనఁగ
వాగె యంచనఁగను వల్గాఖ్య మెఱయును మొగము ట్టనఁగ నశ్వముఖవిభూష
దనరు దరాటమం చనఁగ నశ్వశిరోధిభూషణసంజ్ఞ యై పొసఁగుచుండుఁ
దం గన గ నశ్వమధ్యబంధంబు మీఱుఁ జౌకన గఁ దఱటనఁగఁ గశాఖ్య వెలయుఁ
గొఱడు మన గ ఖురత్రము బరఁగుఁ గవణ మన హయాహారభేదంబు లగు మహేశ

సీ. అంకవన్నె యనంగ నశ్వపార్శ్వలంబి రజ్జుసమాఖ్య యై ప్రబలుచుండుఁ
బంచకం బన నశ్వపశ్చాత్ప్రదేశమా నశ్వఖాదనసాధకాస్యలంబి
భస్త్రి లొక్కెన యన బరగుఁ గైజామోర యన హయశీర్ష కంపనము వెలయుఁ
బాలానత్రాళ్లన బంధరజ్జువు లొప్పు జేసడం బనఁగను జేసర మన

వ్యాఘటీక విలసిల్లును నరద మనఁగ దేరు నాఁగను రథసంజ్ఞ మీఱు బండి
యనఁగ శకటసమాఖ్యయై యలరుచుండు ద్యూతశకటంబు నగ టనఁ దోఁచు నభవ

సీ. కంబళివ హ్యాకాఖ్యలగుఁ గొల్లాన్‌బండి పాఁబండి హొమాయలుబండి యనఁగ
నలరుఁ దృణాద్యావయనసాధనవిశేషసంజ్ఞ యగాడికయన పరవడి యనఁ
గల్లియం చనగను గిల్లమంచ మనఁగ యాప్యయానాభిధ యలరుచుండు
నుయ్యాల యనగను నుయ్యెల యనఁ దొట్ల యన లాలి యన డోల దనరుచుండుఁ
బరగు బల్యంకికయుఁ జేరు పల్లకి యన జెండు నాందోళికను సంజ్ఞ యందల మనఁ
గొఱలుఁ దమరథయదందంబు కొమ్మనాగ భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 201

సీ. అను నఁ దొమను నఁ నాందోళికాదిదండాగ్రసంధేయాఖ్య యలరుచుండుఁ
బల్లాగ మనగను భాసిలుచుండును నాందోళికాద్యవయవసమాఖ్య
బండికల్లనఁగను బరగును చక్రంబు బండి కన్నన గను బరఁగు నాభి
బండికన్నులయందు బట్టించుచమురు కందెన యనగను గడిదేరుచుండు
నేమి దనరారుచుండును నెమ్ము నెమ్మి కమ్మి యనగను దగుఁ గూబరమ్ము నరము
నాగ నక్షాభిధ యిరుసునాఁగ వెలయు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 202

సీ. చీల జంజర యాణి చిలుకయం చనగను దైనితకాభిధగాను దనరు
నొగ యనఁగా నెంచదగు యుగంధరసంజ్ఞ యుగసంజ్ఞ కాడినా నొప్పుచుండు
యొకిరింత యనఁగను నెక్కు డనంగను వాహనసంజ్ఞ యై వఱలుచుండు
మావటీ దనగను మావంతుఁ డనఁగను నాధోరణునిసంజ్ఞ యలరుచుండు
రవుతు రాతు రావు తనంగ రాహుతుఁ దగు బరిగిరా తన బన్యాణబాధరహిత
హాయసమారోహకాఖ్యయై యలరుచుండు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ. గుల్లా మనగ కటాలగోచనఁగా గులప యనంగ దగు నశ్వపాలకుండు
పారినాఁ దనగను బరిచరుం డొప్పును జేరణ మనఁగను జేరని యన
మైమఱు వనగను మేనఱు గనఁ గత్తళమ్మన గా బొందళం బనంగ
జో డనఁ గవచంబు శోభిలుఁ జిలుకత్తు జీరా యనఁగఁ దద్విశేషము లగుఁ
జను శిరస్త్రంబు గొగ్గి సీసకము బొమిడి కం బనంగను జేవినాగను దనర్చు
సారసనసంజ్ఞ నాచి భుజావలంబి కృత్తి పసదల డాబన గేయ నభవ 204

సీ. సన్నాహకామంబు సమకట్టినది యాయుతము సజ్జకట్టాయిత మన వెలయు
విలుకాఁ డనంగను వింటివాఁ డనఁగను ధన్విసమాఖ్యలై తనరుచుండు
నారీతి నాయుంధాహ్వయములఁ బరికించి కడ్జీవిసంజ్ఞలఁ దల పవలయు
మావటీఁ డనగను మాస్టీఁ డనంగను సాదకాఁ డనగను శస్త్రదత్తుఁ

డలరు దస్త్రవిద్య సాధన యనఁగ నెగడు నఱుకు పరువడి గాయమానంబు పిదరు
మొద లనంగను దద్భేదములు చెలంగు నొక టొకటి పెక్కువిధములై యొప్పు నభవ

సీ. సాధనా యుధములు సాదకత్తి యనంగ బొంగరాల యనంగఁ బొలుపు గాంచు
మాసదిపోట్లాటమట్టునఁ దగుకత్తి వేకత్తి యనఁగను జెలఁగుచుండు
జింకకొమ్ములు రెండు చర్చి యల్లు లమర్చి డాకేల బూన నొడ్డనఁగఁ బొడువ
సంగతిగలయిది సింగోం యనగను దివిదారికొమ్మునా దేజరిల్లు
నొంటిపోట్లాటఁ గోరుచున్నయట్టి మాసటీలకుఁ గైదువు లట్టుఁ జూచి
యెరుకఱచుట వెలయుఁ గోలాటిక యనఁ దద్రణావని నడవనా దగుచు నభవ 206

సీ. మడను జెట్టి యనంగ మల్లాభిధానంబు తద్విద్య సాము నాఁ దనరుచుండుఁ
గర్నాతలు పుటము లస్త్రాలు మండీలు దాళాలు డింకీలు దండెములును
లాగు లనంగను రాజిల్లుఁ దద్భేద నామధేయంబు లెన్నంగఁ గొన్ని
తత్సాధనంబులై తగఁ గంబము గొణత కటి కన లోడుసంగడము బాల
సంగడము నీలగోతా యనంగఁ గొన్ని దట్టియనఁ గచ్ఛమగును జేతాళ్లనంగ
మల్లయుద్ధాయుధాఖ్యలై యుల్లసిల్లు మట్టిన దదగ్రహామము లొప్పులొప్పు నభవ 207

సీ. బిరుదు వేసినజెట్టిపరివర మగునట్టి వారొప్పుదురు పహొంతకారు లనఁగ
గద్దురాటకు జెట్టి గూర్చువానికి పేరు దసువంది యన గను దనరుచుండు
నణుకువాఁ డన దగు నన్యజాతీయుండు కవణకాఁ డనమిాఱు గమనబోధి
మల్లచఱు వనంగ మల్లచఱుపు దన భుజసమాస్ఫాలనం బొప్పుచుండు
దండ యన గను ముష్టియుద్ధావిముగతి మించు నందున మద్దెళసంచు మొదలు
కొన్నిభేదంబులు చెలంగు నన్ని దెలుప గ్రంథవిస్తరభయముచేఁ గాలకంఠ 208

సీ. కల్లంబు రాటంబు కత్తి కొక్కెన తొట్టు దూణింపు బనిపోటు కొంకివ్రేటు
వింటాళము పణమ్ము పెట్లాగు పాఱమ్ము డొక్కర ముత్తర డొక్కరమ్ము
కన్నాత బాంగణ కంవణంబు తెణిగి గొంతుమాఱుతు జేబ తమ్మింపు
కాసె నిల్కడ గళకత్తెర జోడింపు నరసింగ ముసిరి బిత్తరము కిన్ని
చాగు సమసీసము కడకాల్ సందుసీస మంజి మెడకట్టు నాఁగ జెన్నలరుచుండు
ముప్పదియెండువిన్నాణములకుఁ గేస్సు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 209

సీ. వెంబడి బాసట వెంట తో డనుగల యనఁ గన గను సహాయాఖ్య దనరుఁ
దోడ్పా టనంగను దోచు సాహాయ్యంబు దంపు దట యనంగఁ దనరు సేన
యంభయసేనాభిప యొ ప్పిరు వా గనఁ బొల్చు సేనాముఖము మొన యనఁగ
వ్యూహంబు వెలయుచునుండు మొగ్గర మన నొడ్డణమం చన నొడ్డనంగ

వెలయు సంపద సిరి లచ్చి కలిమి యనఁగ బరగుఁ జేవటికంబు నిప్పచ్చరమ్ము
కొవ్వ యొద్దడి లేమిగా నివ్వటిల్లు రిక్తతకు నామధేయము ల్భక్తవరద 210

సీ. చేటు చెడిపి చెట్ట సేగి సిలుఁగనంగ నాపదభిఖ్యలై యలరుచుండుఁ
జేడ్పాటనంగను జెలఁగు నాపత్ప్రాప్తికై దువ యనగను గత్తి యనఁగ
నాయుధ మొప్పు విల్లన ధను వెసఁగును సింగాణి యనఁ దగు శృంగధనువు
ఆటని చెల్వగును గొప్పన బిడికిటికట్టు నాఁగను లస్తకనామ మొప్పు
నల్లె యరి నారి గొనయమం చనఁగ వెలయు మౌర్వి దనరారుచుండుఁ దన్మధ్యతంతు
బంధ మరిపోసి యనగఁ గూర్పరి యనంగ బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 211

సీ. అవరు గుణారోహణాభిధానం బెక్కుపెట్టుట యనఁగ మోపెట్టుట యనఁ
దగ యనఁగ గడిదేరును జ్యాకృష్టి చాపకర్షణబలసాధనంబు
ద్రోణ మనంగను దోఁచు బల్వగువిల్లు దనరియుండును గపోదాయనంగఁ
బరగు లెప్ప యనంగ గుఱి యనగ దన లక్ష్యాభిధానంబు లక్ష్యవీథి
కొఱుకు దూటన నమ్ము లకోరి తూపు కోల యనఁగను శరము తగును దనర్చు
పరుసునా గను గరిలేనిశరము పేరు భూషికభుజంగ శ్రీమాతృభూతలింగ 212

సీ. పారవాత మ్మనఁ బరగుచుండు విశాలముఖం బైనసాయకంబు
దుష్కంటకశరంబు దోఁటమ్ము నాఁగను జిల్లకోలయనంగఁ జెలగుచుండు
దోనమ్ములం చన నాల్పశరములు నారచ మొప్పును నారస మనఁ
జాపానపేక్షమాశర మొప్పుచుండుఁ జేయమ్ము చనంగ జోద మ్మనంగ
నంపర యనంగ శరసమూహంబు దనరుఁ జిలుకన గ ముక్కియన గను ఫలముదనరుఁ
బింజ రొదయనఁ బుంఖంబు వెలయుచుండు భూషికభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ. తరకసమ్ము పొది బత్తళిక పాణివదమ్ము దొన యనఁ దూణీర మొనరియుండు
వాలు ఖండా కరవాలు మేల్కత్తి తరవళి వరాజి పిరంగి యడిద
మన ఖడ్గనామమై యలరుచునుండును దార నా వాయినా ధార వెలయుఁ
జాయ లంచన వసిచ్ఛాయలై తగుఁ గృపాణీరేఖ లొప్పును దోరములనఁ
జెణికనాఁగను గరవలప్పృష్ఠ మొప్పు మీఱును గృపాణికాగ్రంబు చూరియనఁగ
సురె కటారి పిడెం బన శోభిలును గరాసినామంబులై నిటలాగ్ని నేత్ర 213

సీ. పట్టసనామము ల్పట్టెమన మొహదా యన నడ్డకత్తినా నలరుచుండు
నొఱయనఁ గోశాఖ్య యొప్పుఁ జిల్కుడ యనఁ దద్బంధగుణసంజ్ఞ దనరుచుండుఁ
గోశాంతకోశాదిగుప్తి భూషలు తుప్పె యన నరడా యన నగు క్రమముగఁ
గోశసమాచ్ఛాది కొఱలు గలీ బన ఖడ్గాదిముష్టిసంగ్రాహ్యతలము

బరుఁ జన బరుం జనంగను బరఁగు నదియె చయను నెమ్మిలిపరుఁ జూనా జాపరుఁ జనఁ
బిడి యనంగ నుత్సర్వాఖ్య వెలయుచుండు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ. పరు జాలోపలఁ జీలపట్టించునలుగువా యమరుపయోగ్యమైనట్టి తావు
మొసలికాటన గను మొసలివా యనఁగను జిమట యనంగను జెలఁగుచుండుఁ
బలకయం చనఁగను ఫలకసమాఖ్యయౌ ఖేటక మెసఁగును గేడె మనఁగఁ
దద్భేదనామమై తనరును జిల్లోవి కేవశ మం చనఁ గేరుచుండు
గుదె గుదియ దుడ్డు గనుపము గుదువయన గ ముద్గరము భిండివాలమ్ము పాలుచు జిల్ల
కోలన. దగుం గురారము గొడ్డలియన భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 216

సీ. ఖండపరశు వొప్పుగండ్రగొడ్డలి యన బరిస బడిత యన బరిఘ మొప్పు
సెలకట్టె యన గను వెలయు శల్యము సురె సురియ చూరి యనంగ ఛురిక దనరు
జముదాడి యనఁగను యమధాటి చను నేజ బరిచి యీటె యనంగఁబరఁగుఁ గుంత
ములరును గొలు కన నల్పకుంతాభిధ బల్లె మనంగను భల్ల మమరు
బాగుదా రన నల్పాసి బర గు బాఁకు వంకి చిల్లాణ మనఁగను వక్రశస్త్ర
ములరుచుండును డొంకెన యనఁగ వెలయు నాయుధవిశేషనామమై యబ్జహాళి 217

సీ. వాయిదా రన బసు వంకలు గలకత్తి దోమమ్మి సై బనఁ దోఁచుచుండు
నాలక్షణముగల్గి యాగలి వంపైనఁ బరఁగుచునుండును గిరు సనంగ
నొడిసె యనంగను నడరు నాదిద్ధము గ్రాలుఁ ద్రికాష్ఠి తిక్కటె యనంగఁ
దగు శిరాయంత్రంబు దంచన మన గను వసి గసి మేకన నెసఁగు శంకు
భేదనామంబు లగును కోభిల్లును సుర కోవి పిరంగి బాణము గుంటకోవి
జబురుజంగి తుపాకి జజా యనంగ వెలయు నగ్నిప్రసారణాఖ్యలు మహేశ 218

సీ. బాదరు నాఁగను బర గుఁ దుపాకిలోపలను జానకిత్రాఁడు నిలుపుతావు
చుఱుకైనమందుపే ర్వరఁగు రంజక మనఁ లగ్గనఁ బ్రాకారలంఘనంబు
అది రెండువిధములఁ బొదలుచునుండును లగ్గనా సురతాణిలగ్గ యనఁగఁ
బాషాణదార్వగ్ని భాండాదికాభిద లగ్గదిం బనఁగఁ జెలంగుఁ బోక
తరలుము తరలిక యరుగు దరుగడమ్ము కదలుము కదలిక కదలు కదలడమ్ము
చనుట యేగుట మేగుడం చన గ యాత్ర తగును దైవతయాత్ర జాతర యన భవ

సీ. వెలువడుట యనంగ వెడలుట యనఁగను నిర్గమనాఖ్యగా నెసఁగుచుండు
నెఱయుంట యనఁగను బరఁగుఁ బ్రసరణాఖ్య యభియానము దనర్చు నఱుముట యన
విద్రావణాభిఖ్య వెలయుచునుండుఁ దోలుట యనంగను బఱచుట యనంగ
నెసఁగు నపక్రము మీఁదేరె ననఁగను దాఁడి యనంగను ధాటి యగును

దుమ్ము దువ్వ దుమారము త్రుమ్ము తుమురు దన పదటు బుగ్గిసాఁగను దనరుధూళి
పరుము నగ్గు పొడుము పొడి సురుము నున్ని చూరనంగనువిలసిల్లుఁజూర్ణమథవ
సీ. డాలు టెక్కెంబు సిడమ్ము పడగ యనఁ గేతునామంబులు గేరుచుండు
నహమహమిక పేరు రహికెక్కు నోహరిసాహరి యనఁగను సమరయాత్ర
సారిసాఁ దగు లావు సత్తి సత్తువ బల్మి పేఁచ మోపిక యన వెలయుం శక్తి
సలిగయుం చనగ శాక్రయంలంబు చెలంగుఁ గడిమి యుంక్కు కఱుకు గట్టి కడి ది
నాఁగ శౌర్యాభిధానంబుగాఁగఁ జెలగు బీర మనఁగను బిరుసన బింక మనఁగఁ
బరఁగు గర్వంబు వెలయును బంద కోఁచ పిఱికి దొంబులిగొట్టన భీతుఁ దథవ 221
సీ. పోరాట పోట్లాట పోరు కయ్యము చివ్వ కంగారు కంగిస కలను దురము
గొడవ బవరము జగడ మూల మని యన యుద్ధవాచకములై యొప్పుచుండుఁ
దనరును బెనకువ పెనఁగులాట యనంగఁ బెనయన ద్దురా టనిన యుద్ధ
మలర దందడి దొమ్మి యన సంకులరణాఖ్య దంటపో రనఁదగు ద్వంద్వయుద్ధ
మలరుచుండును గన్నెకయ్యం బనంగఁ బ్రథమయుద్ధాఖ్య యొక్కటిబవరమన గ
నొంటిపోట్లాటపేరుగా నొప్పుచుండు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 222
సీ. ఆర్పు బొబ్బ యనంగ నగు సింహనాదంబు క్రందనగాఁ దగుఁ గ్రందనంబు
సొరుగు సొలపు సొమ్మ సొలిమిడి సోలు సుమాళము బవిళి మైమఱపు భ్రమరి
యనఁగ మూర్ఛాహ్వయం బలరారుచుండును రాయిడి రారాపు రం పనంగ
ననుమర్దనం బొప్పు హావడి యావడి యన నుపద్రవసంజ్ఞ దనరుచుండు
డామరం బగుఁ జాఱ కొల్ల పరి యనఁగ వలసయన ప్రవాసాఖ్యగ వఱలుజయము
గెల్పు గెలిపిడి గెలుపము గెలుపన దగు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 223
సీ. పగయాఁగు టనఁదగు వైరశుద్ధి పరుగు పరువు పాఱు టన ధావనము చెలఁగు
గునుకు దనంగను గును కనఁగా నల్ప ధావనసంజ్ఞయై తనరుచుండుఁ
దొలగు దనంగను దలఁగు దనంగను నపసరణాఖ్యలై యలరుచుండు
నపజయసంజ్ఞలై యలరు బన్నము ఓఱు గోటమి యోడుట యోల చెంగ
నాలువిఱుగుడు విఱుగునాఁగ్రాలుచుండు ద్రుంచుట చిదుముట తెగటార్పు పరిమార్పు
పొరిగొనుటపిల్కుమార్పుచంపుటతునుముటయనఁగ దగుహింసధ క్తహ్యాద్వనజహంస
సీ. సమయుట యీల్గుట చావు చక్కడఁగుట ద్రుంగుట గ్రుంగుట కూలుట దుది
ద్రెళ్లుట మడియుట తెగుట డీల్పడుట నీల్గుట మొదల్చెడు టడంగుట పొలియుట
మిత్తి కెన్నిదురచా మీఱును మరణము సొర సొద యనఁగను బరఁగును జీత
మొంపె మనంగను బొల్పుఁ గబంధంబు సబము పీనుంగన శవము దనరు

సదరు శవయానముఁ బాడె బడయ యనఁగఁ గాడు మసనంబు వలికినాఁగను శ్మశాన
మదరుఁ జెఱ యనఁగాఁ బ్రగ్రహంబు దనరు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ
తే. అదరుఁ గారాగృహంబు గుయ్యారము చెఱసాల బందిగ మనఁగను జప్పయన గ
ముద్ర తగుఁ దోఁచు జీవనమ్ముగను దనుట మనికి బ్రతుకు బ్రదిమి యన మాతృభూత
తే. శ్రీలు వెలయంగ నీ పేరఁ జేయుంకతనఁ బరఁగు నిద్ధర క్షత్త్రియవర్గ మిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్ర యీ మాతృభూత 227

వైశ్యవర్గము

సీ. వైశ్యనామంబులు వఱలు గోమట్లన బేహారు లనగను బేరు లనగ
నదక యనంగను నదత యనంగను నదవసి యనగను నదరు వృత్తి
కొలువని ప్రాయుంట కొలువు త్రోయుంటయుం లావణము సీధికము వా వఱలు గ్రమత
గొలువటం చనఁగను వెలయుం సేవావృత్తి వేఁడు ఒనంగను వెలయుం యాచ్ఞ
యప్పన గ రవడి యన గ నలర ఋణము వడ్డి తేమాన మన గను వఱలు వృద్ధి
పరచి యన యాచితక మొప్పు బొరచి యన గ దన్వితేషంబు దనరును ధాతృవంద్య
సీ. అప్పులవాఁ డన నగు నుత్తమర్ణాఖ్య యధమర్ణు డు చెలంగు నరువరి యనఁ
దాకట్టు కుదువ యుద్ధర వారకం బీడనంగను వృద్ధి చెలంగుచుండు
నాపమిత్యకసంజ్ఞ యలరు వీ దన గను గాఁ పనఁ గమ్మతకా డనంగఁ
గమతగాఁ డన గను గమ్మటిఁ డనఁగను దుక్కియు చ్చన గను దోఁచుచుండు
వాళికాభిధ నువ్వు చే నన గఁ దిల్య మలరు నీరీతి ధాన్యభేదాఖ్య లరసి
వాని చే నని పలుకంగ వచ్చుఁ జమ్ము భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 229
సీ. చే నన చెలిక నా క్షేత్రంబు విలసిల్లుఁ గుచ్చెల యన రాశి కొఱలుచుండు
దాన్యఫలికాభిధ పఱిగయుం చన గను నల్పసస్య క్షేత్ర మలరుచుండు
మడి యనఁ గయ్య నా నదరు గేదారంబు వెలయు లోష్టము పెళ్ల పిట్టపెట్ట
గడ్డ బెడ్డ యనంగఁ దనుపట్టుఁ బాఱనాఁగను నవదారణంబునకుఁ బేరు
పరఁగుఁ దవుగోల దో కుసుపాఱ నా గఁ దన్విశేషాభిధానంబు దగు సబళము
గడ్డపాఱనఁ జెలఁగును గొద్దలి యనఁ గాను గుద్దాలనామంబు కాలకంఠ 230
సీ. ములుకోల యనఁగను బొల్పును దోత్రంబు కొఱలు లవిత్రంబు కొడవలి యన
నల్పలవిత్రాఖ్య యలరు లిక్కి యనంగఁ గూలునా గ లవిత్రమూల మొప్పుఁ
గలప యనంగను వాలమొప్పు నైర గ ట్టేరు గలపనా గ మీఱుఁ దదుప
కరణ మాబంధమ్ము బర గు మ్రో కన గను దలుగునాఁ బలుపునా దనరుఁ గంఠ
రజ్జు పగ్గ మనంగను బ్రగ్రహ మగు రాజిలును వారె యన గను రజ్జుభేద
మదరుఁ దృణరజ్జు వెంటినా నఖువిభంగ భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 231

సీ॥ లాంగలాదికము వెలంగు నే రనఁగను బరఁగుఁ దర్థాభిఖ్య యరక యనఁగఁ
గోటే రనంగను గొఱలు విపర్యయబద్ధలాంగలసంజ్ఞ పంట యనఁగ
నగుఁ గృషిసన్నాహ మలరు నాఁగేలు నాగలి యనఁగాను లాంగలసమాఖ్య
పరఁగు దత్పృష్ఠంబు పడత యనంగను జీర్ణలాంగలసంజ్ఞ చెలఁగు గొనమ
యనగ నేడికోలనగను సెసఁగు నీవ ముష్టిసంగ్రాహ్యదారువు పొలుచు మేడి
యనఁగ యోత్రకనామధేయంబు జడ్డిగ మన విలసిల్లుచుండును గాంగకంఠ 232
సీ॥ గుంటుక నాగను గొఱ్ఱునా దంతినా బాపత మనగను బరఁగుచు గృషి
సాధనభేదము ల్చుఁ బలు గనఁగను ఫాలాభిధానంబు పరఁగుచుండు
దిండద నాగను దీర్ఘగారోపితదారువు గుజ్జునాఁ దనరుఁ గజ్జ
దారువు కృషిసంజ్ఞ మీఱుఁ గిసుక దుక్కి యనఁ జాలునాఁగ సీతాఖ్య దనరు
మున్నరక యనఁ దొలిమ్ర పొవలుచుండు బ్రబలుసీతానివృత్తిగొండ్రయనగుంట
యనఁగఁ గల్లమనంగ ఖలాఖ్య వెలయు ఖలముఖము వాకిలం బన నలరు నభవ
సీ॥ గుంజనాఁగను గట్టుగొయ్యనా గను మేధి పయి రన సస్యంబు పరగుచుండుఁ
జిరుశరి పచ్చగన్నెరు తీగెమల్లియ బుడమ రాజనమునాఁ బొలుపు గాంచు
వ్రీహిభేదమ్ములు వ్రీహిసామాన్యంబు వరి వడ్లు నాగను వఱలుచుండు
గోదుమ యనగను గోధుమ ల్వెలసిల్లు లంక యనంగఁ గలాయ మొప్పు
నారుగ యనంగ గోద్రవాఖ్య తనరాఁ గొఱలుచుండు బ్రియంగువుకొఱ్ఱయనఁగఁ
బొలుపుఁ జూర్ణంబు జొన్ననా బుసుకుజొన్న యనగ జూర్ణవిశేషమానహితవిభూష
సీ॥ సజ్జయుం చనగను సర్జము విలసిల్లు శ్యామాక మొప్పును జామ యనగ
వరిగయుం చనగను వరకము దనరారు రాగియుం చనగను రాగి వెలయు
ముద్గంబు పెసరునాఁ బొల్చును గారుపెసరునా గ వనముద్గసంజ్ఞ చెలగుఁ
గాకిపెసరునాఁగఁ గనుపట్టు క్షుద్రముద్గము మినుమనగ మాషము దనర్చు
నను మనంగను నిష్పావ మలరుచుండుఁ బరఁగు బొబ్బర యనఁగను బర్బరమ్ము
తువరి కంది యనంగను దోఁచు రాజమాష మలసంద యనదగు మాతృభూత 235
సీ॥ ఒప్పు గుళుత్థాఖ్య యులవయం చనగను దిలసంజ్ఞ నూవనఁ దేజరిల్లు
సెనిగెనా సెనగనా గను జణకము మీఱు సాసువి దనరారు సావయనఁగ
మెంతి యనంగను మేంథినామము తగు శణము భాసిల్లును జను మనంగ
దవసంబు గొలుచునా ధాన్యంబు రాజిల్లు ముల్లునా శూకంబు పొలుపుగాంచు
వె న్ననఁగఁ గణిశ మలరు నీ వ యనఁగఁ గణిశవృంతంబు వెలఁగును గంకియనఁగ
ధాన్యకణిశంబు వెలయును దైత్యవైరి భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 236

సీ. కణిశైకదేశంబు కనుపట్టు రెల్లనాఁ గణిశభారమ్ము ముంగ యనఁ దనరు
సస్యకుసుమసంజ్ఞ చను సుం కనంగను గుసుమసా గను సస్యగుచ్ఛ మొప్పు
గంటకట్ట యనంగఁ గనుపట్టు నాళంబు కోవి యనంగను గ్రోలనంగ
జా దనంగను క్షీణసస్యంబు దగును బొం దన గాను శుష్కసస్యమా చెలంగు
ఛిన్న యవముఖ నాళంబు చెలఁగుఁ జొప్ప యన గ నోజె యనఁగఁ దీర్ఘయావనాళ
కాదులు చెలంగుఁ బన యన నలరుచుండు దాదృశప్రీహిసస్యాఖ్య ధనదమిత్ర
సీ. దంటనఁగా సస్యదండము విలసిల్లుఁ బరఁగు నీన యనంగఁ బత్త్రనాడి
సొరుగాకు కారాకు చొప్పటాకు వగవు నాఁగను వెలయుఁ జీర్ణాదిశుష్క
పత్త్రాభిధానంబు పరఁగును బుససంజ్ఞ బుసి యన గా బసబూగర యనఁ
దుచ్ఛధాన్యాభిధ దోఁచు దాలు తరక పొల్లు కట్టు తబకపొల్లు తప్పు
తంక రనఁ దూరునా గను దనరుఁ దుషసమేతధాన్యాభిధలు మూగ దొం తనంగ
మూన యనఁగాను దుషయుక్తములగు స్వల్పధాన్యములు చింక యనుకనఁదగుమ సోక
సీ. ధాన్యశకలములు దనరు నూక లనంగ నూక పొట్టుముకనా నొప్పుఁ దుషము
పిసరు పిప్పి యన నిష్పిష్టతుషంబగు నఱుపుడు నా గను బరఁగుచుండుఁ
గణిశచూర్ణంబు సద్గ్రహణంబు తూర్పునా వెలయును ధృణధాన్యమును చెలంగు
గునుకులు దూసరుల్ గొలివె లనంగను జెలగు రోలన నులూఖలము పేరు
కంది కందెన యనఁగను గొలలు ప్రీహ్యులూఖలము ముసల మెసగు రోఁకలియన
వఱలుఁ బో న్నఁగను శంబకసమాఖ్య భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ
సీ. చేటనా శూర్పంబు చెలఁగు మొంటె మొఱఁటె యనఁ బ్రహ్వశూర్పాఖ్యయలరుచుండు
జల్లిజల్లెడ యన చాలని విలసిల్లుఁ గండోల మెసగును గంపయనగ
సిబ్బి పల్లికనాఁ బ్రసేవవిశేషమూఁ బుట్ట పుట్టిక పుట్టి పుటిక యనఁగఁ
దనరును బిటకంబు దగుఁ గుసూలాభిధ గాదె యనంగను గరిసె యనఁగఁ
దద్విశేషసమాఖ్యలు దనరుచుండు కొట్టు కూటు పాదక తుమి బొట్ట యనఁగఁ
బరఁగు ఖాతవిశేషము ల్పాఁతర యనఁ నూతి యనగను జెంద్రమశ్శాబకధర 240
సీ. వంటయి ల్లనఁగను వంటి ల్లనంగ విలసిలుచుండును మహానససమాఖ్య
సూపకారంబు హెచ్చును సువార మనంగ నడరును సూపకారుఁ డడబాల
వంటలవాఁడు సువారంపువాఁడనఁ బొయి ప్రొయ్యనా నధిశ్రయణి వెలయుఁ
దచ్ఛిరాసామంబు దనరుఁ బొక్కిలియనఁ బిటకయంత్రాభిధ వెలయుఁ దాలి
యన గఁ దంపి యనంగఁ గుండాఖ్య వెలయుఁ జుండుగుండమనంగను గొండమనఁగఁ
బరగు నంగారధాని కుంపటి యన దగు బాగల యనంగ బాడికుంపటి యగు భవ

సీ. నిప్పింగలము మఱి నిప్పుక వైరాలు కైరవు లనఁగ నంగర మొప్పుఁ
గార్చిచ్చు రగలి నాఁగఁబట్టు దావాగ్ని మంటనా జ్వాలనామంబు వెలయు
నకసులు మిణుఁగుఱు లననౌ స్ఫులింగము ల్పొగ పొగ యన ధూమము తగు నిగుఱు
సీఱు బూడిద యన నెగడును భస్మాఖ్య బరగు ముర్మురాభిధ కొఱవి యనఁగ
గద్విక యనంగ వెలయు దగ్ధపిష్టకంబు కుమ్ము నాఁగఁ దుషాగ్నియై కొఱలు బొగ్గు
నల్ల లనఁగను గాలికానామము లగు మూర్ధధృతగంగ శ్రీమాతృభూతలింగ 242

సీ. ఘర్మవిశేషంబు బరగును గరుకన మసి యన మషి యొప్పు మంగల మన
భ్రాష్ట్రాభిధానంబు బరఁగుచుండును స్వేదని వెలయును బెన మనంగఁ
గంమవు బాణలి కంచుకం టనఁదగు సిద్దెయుం చనఁగను జెలఁగుఁ గుతువు
బుడియయుం చనగను బొల్చును గతుపంబు చనును గుతూద్వయసంగతంబు
సంగడమనంగుతూముఖాచ్ఛాదనంబు దట్ట యన దగుఁ జిబిపినా దనరుఁ దైల
మార్జకము గంటె గరిటెనా మసమ గంటి మిల్లి యన నల్పకంబియా మిహిరభూష

సీ. చనును జిత్తెన నాన శష్కులికాద్యముఖసముద్ధరణసాధకాహ్వయంబు
తండువు తెడ్డునా దనరు మహాతండు వటకనా నగబనా నలరుచుండుఁ
ఱట్టువ పొన్నట్టు చట్టువం బనగను దారుహస్తాభిధ దనరుచుండుఁ
దరె హరివాణంబు తలిగ కంచము తట్ట చాకి లనంగఁ గంసంబు దనరుఁ
బట్లెనము పళ్లె మనఁగను బాత్ర మొప్పు గిన్నియన దబ్బరనఁ గోర యన్నఁ జషక
ము తగుఁజను బత్రపాత్రంబు పుల్లెయనగ బత్త్రచషకంబు దొన్నె దొప్పనమనుభవ

సీ. తామ్రాదికలశాభిధానము ల్చెలువొందుఁ దంబిగ యనఁగను జెంబనంగ
దార్వాదికలశము ల్దనరు ముంత యనంగఁ గుండనాగ మృదాదిభాండ మెసగు
దామ్రాదిభాండము ల్దనరు బిందె యనంగ విస్తృతతత్సంజ్ఞ వెలయుచుండుఁ
కెరవ యనంగను జెరవ మనంగను గ్రాలుఁ గటాహంబు క్రాఁగనంగ
గాజు కొప్పెర యనఁగను గర్పర మగు నెగడు సీరా దనంగను సీర్ణదివది
యన నలంజరనామధేయమ్ము సానిక లన నెస పాటికట్టలు వెలయు నభవ 245

సీ. కదవ యనంగను ఘటమగు ఛుల్లివి కటఘటమాఁ బొంతకదవ యనఁగఁ
బశ్వాదిభాండంబు పరఁగు దొట్టె యనంగఁ దశముఖభాండాఖ్య తనరు బాన
పవ్వ కంగాళము బందన మనికినా నుత్పంక్తివిన్యాసయోగ్యభాండ
మలరును పేవునా నలిజవగ్రాహ్యా జలానయనార్హభాండంబు పంటి
పనటి యన దగు వర్తులభాండ మెసఁగుఁ గుండ యన వెస లన నల్పభాండ మెసఁగు
నల్పముఖభాండనామధేయంబు వెలఁగు బుడ్డి బొంగ బుడిగి నాగ భుజగభూష

సీ. నిమ్నభాండాభిధ నెగడు గోవి యనంగ నతభాండసంజ్ఞ గూనయనఁ బరఁగు
దుత్త యనంగను దుగ్ధభాండం బొప్పుఁ దగు గళంతిక కలంత గరిగ యనఁగఁ
బ్రతనూల్పభాండంబు పరఁగుఁ జట్టి యనిక యన ముష్టిమానభాండాఖ్య పిడుత
యనఁ దనరారు నత్యల్పభాండం బొప్పు గురిగయాఁ జనఁగను గురి యనంగ
లడ్డిగ యనంగ వేణుపాత్రంబు చెలగు గొట్ట మనఁ దద్విశేషంబు గొఱయుచుండు
దీపపాత్రంబు ప్రమిదనాఁ జేజిల్లు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 247

సీ. పిబ్బిమూకు డనంగ జెలఁగు శరావంబు కరగు దడ్డెము సావ బట్టె మల్ల
యనఁగుఁ దద్విశేషాభిధ శాకంబు కూర యనంగను మీఱుచుండుఁ
జీర్ణశాకాభిధ శోభిల్లు దుగ్గురాఁ బప్పదేడ యన సూపంబు దనరు
నుపదంశసంజ్ఞయై యొప్పు బచ్చడి యన శాకనాళము పేరు జరుగు గమ్మ
కామ కాఁ దన దింత్రిణీకంబు చింత పం డనంగ వెలయును సంబా రనంగ
వేశవారంబు దనరును వెలయుం మిరియ మన మరీచాఖ్య పార్వతీప్రాణనాథ 248

సీ. ఇంగు వనంగను హింగువు పసుపు బాదారు నాఁగను హారిద్ర చను సోపు
నల్లజీలకఱనాఁ జెల్లును సుషవిక మెంతె యనంగను మేంధి యొప్పు
నార్ద్రికంబు చెలంగు నల్లమనంగను గస్తుంభరి దనర్చుఁ గొత్తిమిరి యన
సొంటి యనంగను శుంఠియౌ లవణాఖ్య యుప్పనా వెలయుం బిందుప్పనంగ
నదరు సైంధవలవణము నా బిడాల లవణ మంటుప్పు చౌటుప్పన విలసిల్లు
నౌగి సురక్షార మగును జెట్లుప్పనప్పు రుప్పనంగఁ గళాభాసితోత్తమాంగ 249

సీ. తండులక్షాళనోదకము రాజిల్లును గుడితి యనంగను గడు గనంగఁ
గూరాను కలిసా గ మీఱు ధాన్యామ్లము వఱ యసన్నరసంబు వార్పు గంజి
యన గాను గౌడేర మలరు నంబలి యనఁ విలసిల్లును విలేపి వెలవ యనఁగ
నిష్ప్రావసంజ్ఞయై నెగడు కావ యనంగ నష్టిక కాఁడిశా నొప్పుచుండు
నటకలి యనంగ జెలగు నభ్యంగ తైల వాసిత ద్రవ్యసంజ్ఞ మెట్టనఁగ మెడుప
నంగఁ బులిమెట్టనంగఁ జెలంగుచుండు నభిషుతాఖ్య నగాత్మజాప్రాప్తసఖ్య 250

సీ. మీఱు యూషము కట్టు చారు పణిత మనఁ బాగనఁగా గుడపాక మెసఁగుఁ
గండచక్కెరయన గనుపట్టు మత్స్యండి గుడము బెల్లము బెరకడ మనఁదగు
శర్కరావ్యాయములు చక్కెర యన గను బంచదార యనంగఁ బరగుచుండు
శర్కరాభేదసంజ్ఞలు నవాతు జామోజు ఫలకండ మనఁగను బొలుపుగాంచు
సిగర యన గను శిఖరిణి చెలఁగు నూరుబిండన లవణభావితపిష్ట మొప్పుఁ
బులుప యులు పన విరళామ్లకలితపిష్ట మొనరుఁ దిమ్మన మనగ దేమన మగు భర

సీ. లవణభావితశలాటువు మీఱ నూరుగాయన మారసరసమొప్పు నాను మనఁగఁ
గఱకుట్లనంగను గనుపట్టు కూర్బ్యాయి తాలింపు తిరుగవోత పోపు ననంగ
సంస్కారము చెలంగఁ జను దాలింపు వైచినది పొంగటినది పొగటినదన
వఱలును సంస్కృతవాచకంబులు గాను పదకట్టు గాలంపు కదుకు డేరు
వఱుపనఁగ శోధనాభిధ వరఁగుచుండు జిక్కన మిసిమి మిహి జిడ్డు జిగురు జిగట
నునుపు నున్నన నిద్దము నున్నని దన స్నిగ్ధనామంబు చెలఁగును జిత్స్వరూప 252

సీ. బోదు లనంగను బొరుగు లనంగను ధానానమాఖ్య లై తనరుచుండుఁ
బొరుగులు మొదలుగాఁ బోచిఱ్ఱు వరకులు బహువచనాలుగాఁ బరఁగుచుండు
గుగ్గిళ్ళనంగను గుల్మాషములు మీఱ లాజలు దనరుఁ బేలా లనంగ
నటుకు లదుకులు నా నగు బృథుకంబులు ప్రాలునా నక్షతల్ వఱలుఁ బ్రార్థ
నాక్షతలపేరు పోచిఱ్ఱునా గ బియ్య మన గ జాత్యేకవచనమై యలరుఁ దండు
లము దనరు శార్ద్రీకంములమ్మమరు నాన బాలుసా గను బటదాళ పార్వతీశ 253

సీ. అక్షుణ్ణకంములాహ్వయము చేరుఱ్ఱునా దంగుఱ్ఱునా గను దనరుచుండు
నావాతకంములాహ్వయము తెరచిపోత లన సడింపు లనంగ నలరుచుండుఁ
బక్వచర ప్రీహిభవకండులసమాఖ్య యుంప్పి ళ్ళనంగను నొప్పుచుండుఁ
దండులధూళియొఁ దపుదనఁ బిష్టంబు పిండినా సత్తునా వెలుగుచుండుఁ
జనుచు జలిమిడి చలిమిడి యన విస్పష్టి తమ్మరూపాభిధానమ్ము దనరుఁ గజ్జ
మప్పు మప్పుచ్చి కజ్జాయ మనఁగ మండిగ లనఁ దగు మండిగమ్ములు గరళకంఠ 254

సీ. సేవె లనంగను జేవికల్ విలసిల్లు నుత్కారిక వెలయుం నుక్కెఱ యన
గారి యనంగను ఘారి దనర్చును నతిరసంబు చెలంగు నరిసె యనఁగఁ
బొల్చు మాషాపూపము వడ యనంగను వడియ మనంగను వటక మెసగు
గరివడ యన గను ఖరవటకం బొప్పు బూరె యనంగను బూరిక తగు
బుబ్బుద మనంగఁ దనరును బుద్బుదంబు లడ్డువ యనంగ లట్వ చెలంగుచుండు
సారెసత్తు లనంగను జంతికలన యంత్రికలు మీఱుచుంసు శేషాహిభూష 255

సీ. చక్కిల మన గను శష్కులి విలసిల్లు సుకుని యనంగను సుఖని చెలగుఁ
బిష్టము చెలఁగును బిట్టనఁ దద్విశేషము మీఱుఁ దోఁపనా పంకటి యన
నప్పడ మనఁగను నదరు నపూపలి కుడు మన మోదకం బదరు మణుగుఁ
బూవునాఁగను నేర మూఁడుము దనరును తిలగోళ మెసగుఁ జిమ్మిలి యనంగఁ
దోఁచు మధుపూరితము తేనెతొన యనంగ రొట్టె సీరొట్టు నిప్పటి యట్టు దోసె
యుడ్డైన యనంగ పిటుకొన్ని యొసగుచుండు భక్ష్యభేదాహ్వయంబులు పార్వతీశ

సీ. భక్ష్యసామాన్యంబు పరఁగను బిండివంట లనఁగ నన్నంబు వెలయుచుండు
బువ్వ యోమటి కూడు బోనము వంటకం బోర మోగిరమునా నొప్పుచుండుఁ
గలవంటకం బనఁగాను మిశ్రాన్నంబు చలిదినా శీతాన్నసంజ్ఞ దనరుఁ
బాంచాలి త కేళిపక్వాన్న నామంబు గుజ్జనగూడన గొఱలుచుండుఁ
జిమిడిక యనంగ లగడుగా జెలగుచుండు నధికపక్వాన్న మలరు మూఁదనఁగఁదగ్గి
కాహ్వయము మెదుకన సిద్ధకమ్ము మీఱు నొండు మెదుకులు పక్కునా నెసఁగు నభవ
సీ. తైలాభిధానంబు దనరు నూనె యనంగ నేరండతైలంబు మీఱు నాము
దం బనఁ జేదనా దనరు గ మయసంజ్ఞ పిడకనాఁ దనరుఁ దల్పిష్టకంబు
వెలయుఁ గరీష మేర్పిడక పరంటనాఁ దమ్మార్గ మెరువునా దనరుచుండుఁ
బాడియం చన గను బరఁగుఁ బయస్యంబు పోసనాల్ పాలునాఁ బొల్చు బహుళ
క్షీర మగు గుమ్మ యనఁ గఁ దద్ధార వెలయు నానవా లనఁ జిఱువ లునా నెసంగుఁ
గర్దమీకృతదుగ్ధంబు క్రాలు ముఱ్ఱు నాఁగఁ బియూషనామంబు నాగభూష 258
సీ. మీగడ యంచన మీఱు మండాభిధ నవనీతసంజ్ఞ వెన్న యన వెలయు
నెయ్యి యంచన గను నివ్వటిల్లు ఘృతంబు చమురు మెఱుఁగన స్నేహము దనర్చుఁ
దనరును బక్వఘృతంబు తెగి యనంగ గసినా ఘృతాదికల్కంబు దనరు
నాతంచనాఖ్యయై యలరుఁ జేమిరి యనఁ బెరుఁ గన దధి పేరు పరఁగుచుండుఁ
గుంపెరుగు నాఁగ ద్రప్సము గుంగల పనఁ మిశ్రదధి యొప్పు గానన మీఱు మథిత
మదరు దండాహతము చల్ల యనఁగ మజ్జిగ యనఁ దోడనఁ దగు దధికరణ మభవ
సీ. ఆకలి యన గొద యనఁగ నాకొంట నాఁ గను క్షుత్తు పేరుగాఁ దనరుచుండు
నన్నాదివిన్యాస మలరు వడ్డన యన గమి యనఁగా నొప్పుఁ గబళనంబు
కబళంబు కడి యన గాఁ జను గవణమం చన గజాదిగ్రాస మమరుచుండుఁ
బిసుచ ముద్ద యనంగఁ బిండంబు వెలయును దగ దప్పి నీర్వట్టు దప్పి దూప
యన జనుఁ బిపాస మెసవుట యారగింత యారగింపు కుడుపు నాఁగ నలరు భుక్తి
దనరు నాభుక్తి యాఁకలి యనఁగఁ దనుపు తనివి యాపోవుటన దృప్తి దగు మహేశ
సీ. ఎంగిలినాఁగఁ జెలంగు నుచ్ఛిష్టంబు గోపాలకుం డొప్పు గొల్లవాఁడు
గొల్లఁడు కీలారి గొల్లకీలారి పసులగాపరి యనంగఁ జెలగుచుండు
గోమహిష్యాదులనామము ల్పసి తొట్టు తోడుకు పసరమునా వదరు గోకు
లమ్ము మంద యనఁ గిలారమ్మునా గాళితము పట్టు పెంటనాఁ దనరుచుండు
నెద్దనంగను వృషభాఖ్య యెసఁగుచుండు వెలయు గంగెద్దునా దేవవృషభసంజ్ఞ
బనవఁ డాఁబోతనంగ గోపతి దనర్చు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 261

సీ. మూఁపురమంచనఁ మూపురమంచనఁ గకుదభిధానమై గ్రాలుచుండు
గంగడోలనఁగను గనుపట్టు సాస్నాఖ్య శృంగంబు కొమ్మనఁ జెలఁగుచుండు
దూడనాఁ గ్రేపునాఁ దోఁచును వత్సంబు దనరు లేఁగ యనంగఁ దర్ణకంబు
గిత్తనాఁ గిబ్బనాఁ గెరలు నార్షభ్యము వెలయుఁ గోడె యనంగఁ బెయ్య యనఁగ
గోప్రభృతిపుంస్త్ర్యపత్యముల్ గోవు కుఱ్ఱి యూపునాఁగను జిత్రగవాఖ్యలందుఁ
జెమటియా వనునట్టుల నమరియుండు భూషికభుజంగ శ్రీమాతృభూతలింగ 262

సీ. గొడ్డన వంజనా గొంజనా వంధ్యయా బొదలును సంధిని వెదమొద వన
సీచుకొనినదినా వెసఁగును నపలోక గేసు వామనగవి గిడ్డి యనఁగఁ
జను జఱుర్హాయనసంజ్ఞ పడ్డ యనంగఁ దఱుపు నాఁగను వత్సతరి దనర్చుఁ
బ్రథమగర్భిణి పేరు పరగును మొదవన గర్భిణి చెలువందుఁ గట్టిన దన
నమరు బష్కయణి తఱపియావనంగఁ జెలఁగు మజ్జిరి యనఁగ నైచికిసమాఖ్య
పొదుగువాఁగను నూధస్సు పొలుచుచుండు వెదురునాఁగను రోమంథమమరు నభవ

సీ. చనును గర్భస్రావసంజ్ఞ కట్టుకయనఁ దొల్చు బీఁకావాకము వెద యనఁగ
సీనికయంచన సీతయనంగను బఱ్ఱాదిక ప్రసవంబు చెల గు
వెను పసరం బన వెనుమన వెనుపెంటి యన బఱ్ఱెనాఁగను దనరు మహిషి
వామనమహిషియై వఱలు గేద యనంగ మహిషవాచకముగా మనుచునుండు
దున్నయన వెనుపోతన దుంత యనఁగఁ గీలకము పేరు లంకెనాఁ గేరుచుండు
దామెన యనంగ దామని దనరుఁ గవ్వ మనఁగ మంథాననామమా నబ్జమౌళి 264

సీ. తరికంబ మనఁగను దనరును గుటరమ్ము తరుచుఁ దిలుకుట త్రచ్చుట యన
మథనాభిధానంబు మను నొంటె యనఁగను లొట్టియు యనఁగను లొట్టెనాఁగ
లొటిపిట యనఁగను లొటిపిట్ట యనఁగను లొట్టిపిట్టయనఁ గన్పట్టు నుష్ట్ర
మలరును లొట్టెత గన మహోష్ట్రాభిధ మేక చుచ్చును జంబు మీఱు ఛాగి
ఛాగనామంబు జెందోతునాఁగ దనరు గొఱ్ఱె గొఱ్ఱియ యనఁగను గొఱలు మేషి
తగరు పొట్టేలనంగను దనరు మేష మాత్రిత వృషార్వ మాతృభూతాఖ్యశర్వ 165

సీ. గాడిద యంచన గర్దభనామమా గోణియం చనఁగను గోణి పరఁగుఁ
దద్విశేషాభిధ తగును బరకమన జను నల్పగోణాఖ్య పలక యనఁగ
నత్యల్పగోణియై యలరు విత్తయనంగ నసిమి గోతము సంచి యనఁగ నల్ప
గోణివిశేషముల్ గోఱలు పంచెయనంగ నట్టెడ యందన నాఘకమిత
గోణి తగు ధాన్యపూరితగోణికాఖ్య యగుచు బెరికనఁ బెదకనా మలఁగ యనిన
ధాన్యరహితగోణిగాఁ దనరుచుండు సంకెమండె మన జను గోణ్యర్థ మభవ 166

సీ. తనరు గోణ్యర్ధధారిదండాఖ్య యొత్తన గోలన బట్టనగోల యనఁగఁ
గంథాస్తరణ మొప్పఁ గందరికం బన నలరు విక్రయ మమ్ము దమ్మక మన
మారక మనఁగను మారుగడ యనంగ వినిమయనాభిధ వెలయుచుండు
విలువసా జట్టిసా వెల యన రోయన వెలయుచు నుండును విక్రయంబు
కొనుట దర దారణ యనంగమనును గ్రయము మొదలు బండాలమనఁదగు మూలధనము
మిగితి మిగు లన లాభంబు మీఱుచుండుఁ గదువ యనఁగను నుపనిధి పొదలు శర్వ

సీ. ఒకటి యొక్కటి యొకండొండొక్కఁడన గను నేకసంఖ్యాఖ్యయై యొనఁగుచుండుఁ
బది యన దశసంఖ్య బరగు నిర్వది యన వింశతిసంజ్ఞయై వెలయుచుండుఁ
బొలుచుఁ ద్రింశత్సంఖ్య ముప్పది యన గఁ జత్వారింశదాఖ్య నల్వది యనంగఁ
బంచశదాఖ్య యే బది యన రాజిలు నఱువది యన గను నలరు షష్టి
దనరు డెబ్బది సప్తతి యన నశీతి యెనుబది యనంగ భాసిలు నెసగు నవతి
తొంబది యనంగ నూఱనం దోఁచు శతము వేయి యన సహస్రాఖ్యయై వెలయు నభవ

సీ. శరిసె యనంగను గాలుపలం బొప్పు నరపలం బన గ గర్షాఖ్య యొప్పు
గర్షద్వయాభిధ గనుపట్టుఁ బల మన నిర్పల మనఁగను నెసఁగు ద్విపలి
ముప్పలమం చన నొప్పుచుండుఁ ద్రిపలి నలుపలం బనఁ జతుఃపలము దనరుఁ
బంచపలాభిఖ్య బరఁగు నే బల మన వెలయుఁ షట్పలి యాఱుపల మనంగ
నల్లసిలు సప్తపలినామ మెల్ల మన గ వఱలు బన్నిర్ల మనఁగను ద్వాదశపలి
వీసె యన గను గనుపట్టు వింశతిపలి దడియ మన నల్వది పలముల్ దగును శర్వ 269

సీ. తనరారు సోల యంచనఁగ నికుంచాఖ్య యర్ధయం చన గఁ దదర్ధ మొప్పుఁ
దత్తురీయాంశంబు దగును జిట్టి యనంగఁ గుడుపాభిధానమై యదరు నపల
మానసా ముంతసా మానిక యన గను ద్రవ్యసాఁ బడిసా దదర్ధ మెసగుఁ
బ్రస్థనామంబుగాఁ బరగఁ గంచ మనంగ గుదుపమ్రంబు ముయ్యేడ యన దగుఁ
బ్రస్థయుగ్మాఖ్య యిరుసఁ బలుక బడును జనును ముక్కుసఁ గాఁ బ్రస్థత్రయంబు
తూముసా సాధకాభిధ దోఁచుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 270

సీ. ప్రస్థపంచకసంజ్ఞ బరగు నేగన యన షట్ప్రస్థపే రాఱు సన గ వెలయు
నిద్దుమం చనఁగను నెసగును ద్వ్యాఢకి త్ర్యాఢకి ముత్తుమం చన గఁ జెల్లు
జతురాఢకీసంజ్ఞ చనును నల్తు మనంగఁ బంచాఢకియు నేదు మంచుఁ దోఁచుఁ
షష్ఠాఢకీసంజ్ఞ చను నార్దుమం చన సప్తాఢకీసంజ్ఞ జరుగుచుండు
నెద్దుమం చనఁగను గొలమిలోఁ గనుపట్టు నష్టాఢకీసంజ్ఞ యలరుచుండు
నెనమందు మనఁగను దనరుఁ దొమ్మందుమనంగ నవాఢకీనామ మొప్పుఁ

బందుమంచు దశాధికి బలుకఁబడును బొదలు నేకాదశాఖ్యకి పదునొకల్తు
మనఁగఁ బన్నిద్దు మన ద్వాదశాధికితగఁ బట్టియన ధార మగు మాతృభూతలింగ

సీ కాణీ యనంగను గాకణి విలసిల్లు వెలయుఁ దద్వయ మరవీస మనఁగఁ
ముక్కాణి యనఁగను బొల్పుఁ దత్త్రయసంజ్ఞ పణషోడశాంశంబు పరగు వీస
మనఁగఁ దద్ద్వితయంబు దనరు బరకి యన మువ్వీసమం చనఁ బొల్పుఁ దత్త్ర
యాఖ్యయై పణచతుర్థాంశంబు పాతిక యన విరాజిలును బణార్థసంజ్ఞ
యొప్పునడ్డుగ యనఁగఁ బాదోనపణము వఱలు ముప్పాతిక యనంగఁ బణము రూక
యన గఁ జెన్నొందుఁ బణదశకాఖ్య చెల్లు మాడ యన నిట్లు చెప్పెద మాతృభూత

సీ దీనారమందు ద్వాత్రింశదంశం బైన బేడయం చనఁగను వెలయుచుండు
దుగలమం చన గఁ దద్ద్యుగళంబు విలసిల్లుఁ దనరు ముచ్చవ కనఁ దత్త్రికంబు
తచ్చతుష్టయసంజ్ఞ దగుఁ జౌలమం చన. బాదదీనారంబు పావనఁ దగు
నర్ధదీనారాఖ్య యలరు మాడ యన న్వరా యన దీనారమై యొసంగు
వాణె మన గన శుద్ధదీనార మొప్పు హీనదీనారసంపూర్తి కిచ్చునట్టి
ధనము వట్ట మనంగను దనరియుండుఁ ధూళిఁసితాంగ శ్రీమాతృభూతలింగ 273

సీ ఎడబెట్టనంగను నెరుసనా బారిముద్ర యన దీనారభేదములు వెలఁగు
కా సన గాను గాకణిపేరు విలసిల్లు బైకమం చన గఁ దద్ద్వయము వెలయుఁ
దమ్మ మనంగను దార మనంగను దచ్చతుష్టయసంజ్ఞ దనరుచుండు
దద్ద్వాదశం బైనఁ దగు నేబుసాగను జను టంక మన గ నిష్కాహ్వయంబు
దద్విశేషాభిధలుగాను దగను డబ్బు లన గ దుగ్గాను లన గ దుడ్డన గ జగతి
శూలధారి పరాతంకచాకపైరి పుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 274

సీ పంపు పాల్ పరుసా ఖాగంబు విలసిల్లు నాస్తినా సర్వస్వ మలరుచుండు
సరకు సంట మనఁ జనన బణ్యద్రవ్య మమరు రొక్క మన బైక మన ధనము
గళిక పూటె యనంగ ఘటికా హ్వయం బొప్పు రాపాడి సా ఘృష్టరజము చెలఁగఁ
దగటన. దగడనఁ దనరు లోహదళమ్ము మనఁ దత్తలోహాఖ్య మం దనంగఁ
గడ్డి యనఁగ శలాకనాఁగను శలాక యమరు గుండన నందసా నమరు గోళ
కాఖ్య రవ యనఁగాను లోహశకల మగు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ పచ్చ యనంగను బరఁగు మరకతంబు గరుత్మతం బొప్పు గరుడపచ్చ
యనఁ దద్విశేషాఖ్య యగను శేరోజనం బన నది కృత్రిమం బయిన వెలయుఁ
మూఁదాళియం చన మూక్తికం బొప్పను ముత్తెము మత్యము ముత్తియ మనఁ
దద్విశేషాభిధ దనరు దార మనంగ నాణియం చనఁగ సుపాణి యనఁగ

నదియొ నెరడైన గొగ్గియం చనఁగ వెలయుఁ జిప్పముత్తెం బటంచ్ర దే చేయఁబడిన
సీనితూనిక చవి యన వెలయుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 276

సీ. పద్మరాగాభిధ పరఁగు గెంపన నది పన్న తగ్గిన గరపన్క యండ్రు
కృత్రిమం బగునది గేరు రవాయిసాఁ దళ్కుంటి విడి యనఁ దనరుచుండు
నాకాంతి మెండైన నలరు మొక్కళి యన నాకెంపుపని కుచ్చె యనగ వెలయు
నతికాంతియాకెంపు నలరు జొక్క మనంగఁ బ్రభ పేరు వెలయును బాట మనఁగఁ
బరగును బ్రవాళనామంబు పగడ మనఁగఁ బవడ మనఁగ సిరాజినా వానియొత్తు
కణు జనంగను విలసిల్లు బ్రణుకభక్త భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 277

సీ. పొలుచును వజ్రంబు మూలరా లన మగ రా లనంగ గురుజరా లనంగ
దళ్ళైతెనిధి పేరు కెంపురా విలసిల్లు మంజాడిరాఁ దళ్ళైమాణ మొప్పఁ
గప్పురా లన గను గనుపట్టు నీలము గ్లాకుపురాఁ దద్భేద మతికయిల్లు
బటికమం చనఁగను స్ఫటికంబు విలసిల్లు బరగుఁ దద్భేదంబు పలుఁ గనంగ
మానికము రతన మనంగ మణి చెలంగు నదియుఁ బచ్ఛిద్రమైనఁ బూసనఁ దనర్చుఁ
గాకిబంగ రనంగ బేగడ యనంగ నభ్రకము దోఁచుఁ ద్రిశిర పురాధినాథ 278

సీ. కాంచనాభిధలు బంగరు బంగరు పొన్న పసిడి పసిండి పొన్ పైడి పయిడి
పుత్తడియం చనఁ బొలుపారు నతిశుద్ధ చామీకరాఖ్యలు చనుఁ గడాని
మేలిమి యపరంజి జ బువా కుందనం బుదిరి నా రజతాఖ్య యొప్పు వెండి
మడికా పనంగను మను నారకూటంబు పిత్తడియం చన నిత్తడి యనఁ
గాంస్యనామంబు విలసిల్లుఁ గం చనంగ రాగియం చన వెలయుఁ దామ్రాభిధాన
మయము విలసిల్లు నిను మన నలరుఁ దద్విశేష ముక్కనిచెప్ప గ శేషభూష 279

సీ. లోహమలాభిధ లొప్పలుపారుచుండును ద్రుప్పనఁ జిలుమనఁ ద్రుక్కనంగఁ
జట్టమం చన గను సింహాణమై దోఁచుఁ గాచము విలసిల్లు గాజనంగఁ
బింగాని కుప్పి కుప్పియ కుప్పె యన గను దళ్కృతచషకాఖ్య తనరుచుండు
నింగిలీకం బన హింగుళి విలసిల్లు హరితాళ మొప్పును నరిదల మనఁ
జెలఁగు సిందూరనామంబు చెందిర మనఁ దూది యనఁ దూల మొప్పును దుట్టె యనఁగఁ
బెర యనఁగ క్షౌద్రపటలంబు పేరు చెల్లుఁ
దేనె యన క్షౌద్ర మొప్పును మైన మనఁగఁ బొలుచు సిక్థంబు శ్రీమాతృభూతలింగ

తే. శ్రీలు వెలయంగఁ నీపేర జేయుకతనఁ బరఁగు శాశ్వతముగ వైశ్యవర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 281

శూద్రవర్గము

సీ॥ శూద్రనామంబులు శోభిలు నాలవకొలమునారలని గాపులని కల్గుఁ
దద్విశేషమ్ములై తనరు గమ్మని వెల్మ యని రెడ్డియని రడ్డియని వచింపఁ
బనివానిపేరుగా భాసిలు నాఁ జనఁ గమ్మరవాఁ డొప్పుఁ గుమ్మరి యన
మాలకరి యనంగఁ బూలమ్మువాఁ డగు మీఁఱు మూసరియన గారకాఁడు
చిప్పె యనఁగను బిలసిల్లుఁ జిప్పెవాఁడు చెలగు సందులవాఁ డన జిత్రకారి
చికిలికాఁ డన శస్త్రమార్జకుండు దోఁచు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 282

సీ॥ తంతువాయాభిధ దనరు మగ్గరి యన నేతకాఁ డనఁగను నేతరి యన
దోఁచుఁ దద్భేదము లాఁగటవాఁ డనఁగను సాలీఁ డనంగను సాలె యనఁగ
సాలెవాఁ డనఁ బట్టుసాలెవాఁ డనఁగను దేంద్ర యనంగను జేంద్ర యనఁగఁ
గైకలవాఁ డనఁగను జర్మకారాఖ్య బరఁగు గోదరి ముచ్చెవాఁ డనంగ
మంగి యనఁగను మంగలవాఁ డెసంగు వఱలు జాఁకినాఁ జాకలివానిపేరు
ఈడిగ యనంగ నీడిగవాఁడు వెలయుం భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 283

సీ॥ కమ్మరి కనుమరి కరుమలి యనఁగాను మీఁఱుచుండును నయస్కారసంజ్ఞ
కమ్మర మన నయస్కారకర్మం బొప్పుఁ గంచరవాఁ డొప్పుఁ గంచరి యన
స్వర్ణకారాభిధ పరగుఁ బారసి యగసాలి సొన్నారి కంసాలి యనఁగ
గ్రావకారుడు కాసె కాసెవాఁ డనఁ దగు వడ్లంగి యన వడ్రవాఁ డనంగ
వర్ధకి విరాజిలుచునుండు వడ్ర మనఁగఁ బరగు వర్ధకికర్మంబు గురుప యనఁగఁ
దగును మేకలవానిపే రమ్మలి యనఁ దంబళి యనంగ నంబినాఁ దనరుచుండు
దేవలుని పేరు త్రిశిరఃపురీవిభాసి 284

సీ॥ పాచకుం డొప్పు సువారంపువాఁ డనఁగను బూటకూళ్ళవాఁ డనఁగ వంట
పూటవాఁ డనఁగను బొలుపొందు శ్రీహరి దాసుడు దాహరి దాసరి యన
శివదాసనామంబు చెలఁగు జంగ మనంగఁ దిలఘాతుకుం డొప్పుఁ దెలికవాఁడు
*గానుగవాఁ డన వేణుకారకుఁ డొప్పు మేదరివాఁ డన మేదరి యన
నెసఁగుఁ బింజారి నాఁగఁ దూదేకువాఁడు పరఁగుఁ గుద్యాదికారి యుప్పరి యనంగ
జలగడుగువాఁడు వెలయును జాలరి యన భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 285

సీ॥ పదనిజ్ఞుఁ డెసగుఁ జొప్పరి జాదకాఁ డన సంకులవాఁ డన శాంఖికుఁ డగు
సానలవాఁడు పూసలవాఁ డనంగను మణికారసంజ్ఞయై మనుచునుండు

---

* గాండ్లవాఁ

పటుమాయకాఁ డన మాయదారి యనఁగ మాయగాఁ డనగను మతకరి యన
టకటం కనంగను తవలికా డనఁగ జూలాటకాఁ డనఁగను దక్కరియన
టం కనంగను మాయావి పొంక మగును గటికవా డన మాంసికాఖ్యలు సెలంగు
వాగురిక సంజ్ఞయా వలవాఁ డనంగ భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 286

సీ. నటుఁ డొప్పు నట్టువ నట్టువుం డనఁగను దారివాఁ డగు సూత్రధారకుండు
తాళధారి చెలంగుఁ దాళగిరి యనఁగ జను దిమ్మరి దన చారణుండు
గాణయుం డనగను గాయకాభిధ చెల్లు వీణెకా డన దగు వైణికుండు
బయకాఁ డనంగను భయకారి విలసిల్లు పుతికా డనం జను శ్రుతివిధాయి
వెలయుం దొమ్మరి యన లఘువిద్యవాడు ఐంద్రజాలికసంజ్ఞయై యలరుచుండు
గారడీఁ డన క్షుద్రసంఘప్రశంసి పరగు బైసి డనంగఁ జెవ్వందిలింగ 287

సీ. వైతనికుండు సంబళకాఁ డనఁగ జీతకాఁ డనంగను కూలివాఁ డన దగు
భారవాహకుపేరు పరగుచుండును బెస్త మోపరి బోయఁడు బోయివాఁడ
బానిసీ డన బంటు పరవుడు గుండదు వాగ దాసాఖ్యలు గాఁగ దనరు
నడిగము చారికి యూడిగం బనగను దాసదాస్యము గాఁగఁ దనరుచుండు
పరవడం బనఁ బనుపన బానిసమన దాస్యనామంబులై యుండు దాసి యొప్పు
బానిసయనంగఁ దొత్తనఁ బానికయును బోనకత్తెయనఁగ మాతృభూతలింగ 288

సీ. పరగ జండాలుండు పురియాబు పనగను మాల డనంగను మాల యనఁగఁ
దోటి యనంగను దోఁచనా నాసాది గోసంగి మాదిగ కూబరి యన
మాతంగుఁ డగు వానిచేతనుండెడికత్తి కొంగవా లనఁగఁ జెలంగుచుండు
మాతంగసదృశు డౌమనుజుండు తగు బోయ సీఁ డనంగను గొమ్ముకాఁ డనంగ
బోయనాఁ గిరాతు డౌఁ గోయ చెంచు పరికి యేనాది యాకరి పట్ర యెఱుకు
వేకరి యెనకరియనఁ దద్భేదములుగఁ బొల్చును వినంగ శ్రీమాతృభూతలింగ 289

సీ. తురక యనంగను దోఁచుఁ దురుష్కుండు మెంచ యనంగను మ్లేచ్ఛుఁ డొప్పు
వేఁటకాఁ డనగను విలసిల్లు మృగయుండు శునకము వేపి కుక్కనఁగఁ దనరు
దద్భేదనామము తగు జోణగి యనంగ వనశునకంబు రే చనఁగ నొప్పు
జాగిలం బనఁగను జను విశ్వకద్రువ యుండు వేఁపువు బురకదమనంగఁ
దగును పడికియ యనగను శ్వగళరజ్జు శ్వగళదామంబు వెలయుఁ గాపంత మనఁగ
వేట యనఁగను మృగయాఖ్య వెలయుచుండు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ

సీ. దొంగ తెక్కలికాఁడు దోపరి ముచ్చుజాబరకా డనంగఁ దస్కరుఁడు వెలయు
మార్గచోరకసంజ్ఞ మను లొలపరియన దెరవాటుకాఁ డన దేబరిల్లు

మున్పువిప్పెడువాఁడు ముడియవిడు పనంగ గండిదొంగన గన్నగాఁడనంగఁ
దగు సురంగ కారితస్కరనామంబు బందెకాఁడనఁ దగు బందికారి
వేసములు వేసి నమ్మించి వెనుక నాచుకొనిన దొరకోలుసన్నాసి యనఁగ వెలయుఁ
దడికద్రోపరి యనఁగను దనరు నా కవాట నోదకుఁ దనగఁ జెవ్వందిలింగ 291

సీ. పరగుఁ దెక్కలి యన బందిపోటనగను గిలు వనఁ గానులంకింపునాఁగ
దావర మనగను దావా యనంగను ముచ్చిమి యనగను ముచ్చిలి యన
దోఁగుడు నాఁగను దోఁపుడ మనగను దోపుడు నాఁగను దోపు నాఁగ
దొంగతిక మనంగ దొంగతన మనంగఁ జౌర్యంబు చెల్లు వంచన మెసంగు
జూదుగు త్రుక్కుకిడుదు పిక్కటాణుగు మొరఁగు దనగ గూఢనివసతి పొంచడమనంగ
నలరుఁ గిడురింపు కిడురింత యనగ జెల్లు వంచనకరణ మగుచుఁ జెవ్వందిలింగ 292

సీ. బొండ యనంగను బోనసఁ గూటయంత్రాభిధానంబుగాఁ దనరుచుండు
బందిక ల్లనఁగను బవనశిలాఖ్య యా నచ్చునా నురియన నొప్పుచుండుఁ
బక్షిబంధనసంజ్ఞ వాగురాభేదంబు చిక్కము౦ చనగను జెలగుచుండు
మీటనా బిస యన మీఁటుకృతనకీల మలరును జవ యన యంత్రభేద
మేత మనఁగ ఘటీయంత్ర మెసగుచుండు మోటనంగను దద్భేద మెనయుఁ జేఁద
బొక్కెన యనంగఁ దద్భేద మొప్పుచుండు భూషితభుజంగ శ్రీకూర్మభూతలింగ

సీ. తంతుసంతతిసముత్పాదనయంత్రంబు రాట్నమంచనఁగను రహిఁ జెక్కుఁ
దద్బద్ధసూత్రంబు తగు వడియం చన గిరుకువా భ్రమకంబు పరగుచుండుఁ
దగుఁ గదు రనఁగఁ దంత్వాధారసూచిక తూలంబు విలసిల్లు దూది యనఁగఁ
దూలమృదూకృతి దోఁచు నేకు దనంగ నగుఁ దూలకణిక యేకని వచింప
వడుకు దనగను దంతుసంభవహేతుక్రియ చెలంగుఁ దంతువుగాఁ జెలంగుఁ
బోగు పోఁచనఁగా నవె పుత్తడి యన మను పరిగ యనఁ గండె నా మాతృభూత

సీ. ఆసునా శెలగుఁ దంత్వావర్చనాభిధ దనరు సూత్రము నూలు దార మనగఁ
బురిపిరి యనఁగఁ దక్కరణవేష్టన మొప్పు జెలగుఁ ద్వ్యసూత్రంబు ములక యనగఁ
బొలుపొందును త్రిసూత్రి మున్నా లనంగను ముప్పేట యనగను ముప్పిరి యనఁ
దంతుచతుష్కంబు దనరు జెన్నిక యన షష్టికాంశువు పుంజ మన వెలయుఁ
దాంతవప్రతికృతిపేరు దనరియుండు పన్నె యనఁ దంతువేష్టనసాధనంబు
పరఁగును బరంటె యనఁగను బంటె యనగఁ జంట్రకోల యనంగఁ జెవ్వందిలింగ

సీ. ఆలరు లాక యనంగ నర్చాభిధానంబు తగుఁ బడు గనఁగ వాతానసంజ్ఞ
వెలయుఁ వితానంబు పేకయం చనఁగను వాయదండము నే తఘల కనఁ దగు

తొట్టికాళ్ల యనంగఁ దగుపేరు విలసిల్లుఁ గుంచిక తనరును గుంచె యనఁగఁ
బుస్తము చెరి యన బొలుపొందు నేతయంత్రము మగ్గ మన గను దనరుచుండుఁ
దంతునిస్సరణంబుగ దనరుచుండు వెలుపుదనఁ దోడు దనఁగను వెలయుచుండు
పూలివమునల్లికయనంగ నేతయనఁగ భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 296

సీ. సూదియం చనఁగను సూచియా నది గొప్పదైన దబ్బన మన నలరుచుండుఁ
గత్తెర యన గను గర్తరి గనుపట్టుఁ జిత్రము దనరారుఁ జిత్తరు వన
రంజన మగు రాగ రహి రంగు రక మన బొమ్మయుం చన గను బుత్త్రిక తగఁ
బెట్టె పెట్టియ యనఁ బేటిక విలసిల్లు మంజూష దనరారు మందస మన
నదియె చందుగురా దగు నల్పమైన బరఁగు స్కంధ టికాఖ్య కావడి యనంగ
నుట్టి యన శిక్య మొప్పగు నుగ్గ మనఁగ భాండగళబంధరజ్జు వెఁ బార్వతీశ 297

సీ. పాదరక్షాభిధ బరగును జెప్పన మలకడ మ్మన సమ్మాళి యనఁగఁ
దద్విశేషమ్ములు తగుఁ బాయపోసు పాపో సూసు పుద్దము ముచ్చె మెట్టు
కవును మోచా యనఁగా నదె జీర్ణమై నవుడు పల్కుంబడు నదక యనఁగఁ
బావాలు పావలు పావుకోళ్లన గను బాదుక నామము లౌరఁగుచుండుఁ
బొలుచు దోస్తాన మన దోలుకొరలతిత్తి మఱియు సందంశకముపేరు కారనంగ
కంబళి చెలంగు కంబెల సమ్మెఁ యన నల్పమై యున్న నదె సుత్తి యనఁదగుహార

సీ. తనరుచు లోహసంతాడనాధారంబు డాకల్లు పట్టడ డాగలి యనఁ
బెడసాన యన గను వేసనిక వెలయు నొరగల్లన నికషోపల మగు
సన్నెకల్లన గను సన్నికల్లన గను పేషణశిలపేరు వెలయుచుండుఁ
బొత్తర మన దృషత్పుత్రంబు విలసిల్లు బత్త్రపరశుసంజ్ఞ వర గుచుండు
సాకురాయి యనంగ నా శాతి రాపకుండ మొప్పచునుండును గొలిమి యనఁగ
గొలిమితిత్తి యనంగను జెలగు భస్త్రి భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 299

సీ. త్రాసు తరాసునాఁ దనరును నారాచి తూనికకోలనాఁ దూనుకోల
యన దులాదండాఖ్య యలరును గట్లెనా నగుఁ దులామానకుంభాదికములు
కమ్మి యటంచన గా లోహాలత యొప్పు గమ్మచ్చునాఁగఁ దత్కరణయంత్ర
మొప్పు దాయి యనంగ మత్పకనాఖ్యయా నొనరు దారుచ్ఛేది యులి యనంగ
నల్పమైన నదే సేణ మనఁగ సిరవ మనఁగ విలసిల్లుఁ దంక మొప్పగును గాసె
యులి యనఁగ వర్ధనికి పేరు వెలయుచుండు బాడిస యటం చనంగఁ జెవ్వందిలింగ

సీ. అంప మనంగను గ్రకచంబు తరగంపె యనఁ గరపత్త్రభేదాఖ్య మఱియు
దారునిర్మథనసాధనవిశేషము త్రోపుడనఁ దఱిమెన యన నలరుచుండు

మంగలకత్తి యనంగ క్షురము తగుఁ గకపాల యనఁగను గక్షపాల
తనరుఁ గేశోత్పాటి తండస మన గను జిమ్మట యన గను జెలఁగుచుండుఁ
దనరియుండును వస్త్రధావనపదార్థసంజ్ఞ చౌకార మన గను సబ్బునాఁగఁ
గమ్మసీరన నుపజలాఖ్యగఁ జెలంగు భూతలసితాంగ శ్రీమాతృభూతలింగ 301

సీ. తిలయంత్రసంజ్ఞయై యలరు గానిగ యనఁ దిలకల్క మలరును దెలకపిండి
యనఁ బ్రతిబింబాఖ్య యచ్చునఁగను నీడ యన ఛాయయుం చన నలరుచుండుఁ
గైవడి కైవలి కయివడి కొమువు మాదిరి పోలిక మాడ్కి పురుఁడు
పోలికి యనఁగఁ బోల్పొందు నుపమ పేరు ప్రతి మాఱు టను లన ప్రతినిధి యగు
సాటి సాటువ తరబడి సవతు తరము దీటు సరి పాటి పోటి యుద్ది యన జోడి
యీడన గ సదృశాఖ్యలై యొసఁగుచుండు భూతలసితాంగ శ్రీమాతృభూతలింగ

సీ. తెఱగు చందము పగిది వితమనంగను మీఱుచునుండు ప్రకారసంజ్ఞ
బాడిగ కూలి సంబళము జీత మనంగ వేతనసంజ్ఞయై ఖ్యాతి జెందు
రోయనఁ జైఁడన రొక్క మనంగను వేశ్యాభృతికి సంజ్ఞ వెలయుచుండుఁ
గల్లనంగ సురాఖ్య చెల్లును కైపుసారాయి సారా నాఁగ రహిఁ దనర్చుఁ
దద్వికేపంబు తద్భస్త్రి దనరుచుండుఁ దత్తెర యనంగఁ జెలఁగు మేదకము పేరు
పెల్లె మన గను మదసంజ్ఞ యుల్లసిల్లు మబ్బు లాహిరి యన గను మతృభూత 303

సీ. లాహిరీవస్తువు లల్లయఁజేర్చిన మందు మబ్బురాయుం టన మనుచునుండు
బంగు గంజాయినా బరగుఁ గళింజాఖ్య యభినియుం చన గ నిర్యాస మొప్పు
ద్యూతకారాభిధ దోఁచుచుండును జూదగాఁడు జూదరి పందెకాఁ డనంగ
సాక్షి యొప్పును సాకె సాకిరి కరి యనఁ బూఁటకాఁ డన గను బూఱ యనఁగఁ
దనరు లగ్నకసంజ్ఞ జూదం బనంగ నెత్త మన గను ద్యూతము నివ్వటిల్లు
బందె మనఁ బన్నిదం బనఁ బణము వెలయుఁ బట్టికాఁడన ద్యూతియై చను మహేశ

సీ. అష్టాపదాభిధ లగుఁ జదరంగపుఁబలకనా నెత్తపుఁ బలకనాఁగ
జదరంగ మన గను జతురంగ మొప్పగు నష్టజద్యూత మలరుచుండుఁ
బగడసాల యనంగ భాసిల్లుచుండును బాశియం చన శాఁఫలము పేరు
సారియం చన నడ్డసారియం చనఁగను సొగటమం చనఁగను దగును శారి
పాచిక యనంగ గవరనాఁ బాశక తగుఁ బరగు నేకవచనమునఁ బగడ యనఁగ
దుగ యన గ రేచ యన గను దోఁచు ద్వికము భూరిధవధంగ శ్రీమాతృభూతలింగ

సీ. తిగ మూచ్చ యన గను త్రికము పేరగుఁ దిగ పంచ చౌకమ్ము తీపంచ యద్ద
యనఁగఁ జతుష్కాఖ్య యగును జౌపంచనాఁ బంచకాభిధగాను బరగుచుండు

నిత్తిగ చక్కన నెసఁగును షట్కంబు పత యన విలసిల్లు సప్తసంఖ్య
దచ్చియుం చనఁగను దనరు నష్టకసంజ్ఞ బార యనం దగు ద్వాదశకము
అరయ నీరీతి ద్యూతసంఖ్యలు చెలంగు కోడిపోరన మఱియును గొన్నిగలవు
అదియ పో ప్రాణవద్ద్యూతమా దయైకపూరితాపాంగ శ్రీమాతృభూతలింగ 306

సీ. బొంగర మన గను బొమ్మరమ్మన గను భ్రమరాభిధానమ్ము పరఁగుచుండు
నక్షోల మ్మగు నచ్చనగల్లన చిఱుతనగోటినాఁ జెలఁగు దీర్ఘ
ఖర్వకాష్ఠక్రీడ గంజనకాలన ఖంజపాదక్రీడగాఁ జెలంగు
నక్షిమీలనకేళి యలరు దాగిలిమూత యనఁ గనుమూసి గంతన యనంగఁ
గీ. బరఁగు తేఁపణి పోటనబంతి యన గఁ గేరుచుండును గీరనగింజనా గ
కేశాబీజకేళి గౌరీముఖాబ్జ ముదితదృగ్భృంగ శ్రీమాతృభూతలింగ 307

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుంకతన బరగు శాశ్వతముగ శూద్రవర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 308

ఉ. రంగ మహీనిషంగమ ధరాధరశృంగమసహ్యజామరు
త్సంగమ హృష్యదంగమ భుజంగమరాజసుతామనోబ్జసీ
భృంగమ పావపద్మనతగృధ్రవిహంగమ చంద్రమఃకళా
లింగమ మాతృభూతశివలింగమ దైత్యవిభంగచంగమా 309

స్రగ్వి పటీకృతవారిత్తటీ స్ఫటిక నిర్మలస్వాకృతీ
స్ఫుటీకృతగుణవ్రజా పుషితసర్వలోకవ్రజా
ఘటీకృతఘురీపయ కనిరంతరార్ద్రీభవ
త్తటీభవనఖేలనా ధరణిభృత్సతీమేళనా 310

గద్య. ఇది శ్రీమత్పరమేశ్వరకరుణాకటాక్షసంప్రాప్త సర్వజ్ఞత్వాదికతిపయగుణస్వ
సామ్యతదితరసకలగుణనిరూపమ్యాసేతుహిమాచలఖ్యాతమహోద్దండకవిబిరుదప్రశస్త
సీతారామార్యవర్యతనూజాత శౌర్యధైర్యస్థైర్యాదిసకలగుణచిరత్న రత్నరత్నాకర
శ్రీసజ్జనశ్రీకర కోటిసమాఖ్యవంశసుధాపయోధి రాకాశశాంక ఘంటికాతురగ నీరా
తపత్త్ర హనుమద్ధ్వజ మకరకేతన దివాదీప నవవిధభేరికాదినిఖిలబిరుదాంక బృహ
దంబికాకటాక్షసంజాతసామ్రాజ్యధురంధర విమలయశోబంధుర కర్ణాటచోళ
పాండ్యమహీపాలాదిసంస్తూయమాన శ్రీరాయరఘునాథమహీనాథ సభాంకణ బిరు
దాయమా నార్యనుతచర్య వేంకటార్యప్రణీతం బైనయాంధ్రభాషార్ణవంబునందు
ద్వితీయకాండము

తృతీయకాండము.

విశేష్యనిఘ్న వర్గము

క. శ్రీకరణీకృతజనకీ భూతాక్ష తురంగితోక్ష ముఖభిత్ప్రముఖా
ద్దీకరణా ఖ్యాతగుణా భూతగణాధీశ మాతృభూతమహేశా 1

గీ. చను విశేష్యనిఘ్న సంకీర్ణ నానార్థ కావ్యయ క్రియాఖ్య లమరువర్గ
ములు తృతీయకాండమునను క్రమంబుగా మహితగుణసమేత మాతృభూత 2

సీ. మను మేలువాఁ డనఁగను శుభకరసంజ్ఞ మంచివాఁ డనఁగ శోభించు సుకృతి
పటువియుం జనఁగ నేర్పరి యన రవరవ సంబువా జాణవా దగు సమర్థుఁ
డలరు జూటనఁగ జిత్తులవాఁ డనంగ వంచకుఁ డీవిరా మునాఁ జనును దాత
తెలివిగాఁ డనఁగను వెలయుచుండు నభిజ్ఞుఁ డాఢ్యుఁడు విలసిల్లు నాస్తికుఁడు
నాఁగఁ గలవాఁడు నాఁగను నచ్చుకుప్ప యనఁగ విడిముడి గలవాఁ డటన్నఁ దిండి
పోతనఁగ భక్షకాఖ్యయై పొలుపు గాంచుఁ బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ

గీ. పరగు దాతృఁ డనఁగ దీర్పరి యనంగ గార్యకర్తకుఁ బేరుగా ఖ్యాతసంజ్ఞ
యగును బేరైనవాఁడు వాసైనవాఁడు మంతుకెక్కినవాఁడునా మాతృభూత 4

గీ. తనరు నడ్డములేనివాఁ డనఁగ నిప్పు నుంజువాఁ డన నిరవగ్రహుండు చాలు
మూసి పుఱుపరి యనఁగను భాసిలు నిర తంత్రనామంబు మాతృభూతాభిధాన 5

సీ. మదట కొండొరుతొంను మదల మాఱుగుబోతు చండి సోమరి నలి తిండిగాఁడు
దుంపుబలి యనంగ దోఁచు బ్రాహ్మణవానిపేరై పనివాఁ డనంగఁ
గర్మకారుం డొప్పుఁ గర్మదక్షుఁడు వితమరి హర్వ్యాశా డన బరగుచుండు
పెఱలు రాల్చుఁడు చిఱపనచేట యనఁగను బలలాశి కొఁచుమేపరి యనఁ దగు
నవద యనఁగ నవాకుండు దనరుఁ బొట్టపోసికొనువాఁ డనంగను బొట్టసారు
వాఁ డనఁగ వెలయుఁ నుదరంభరిసమాఖ్య భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 6

సీ. ఆకొన్నవాఁ డన నదక్షైనవాఁ డన శోభిలుచుండును క్షుధితసంజ్ఞ
వెట్టి వెంబరపిత్తు వెంగలి పీటిడి పెదఁగు పేదుఱు లిక్కు వెకలి యనఁగ
మన్నాదిసంజ్ఞయై యొప్పుచుండును మస్తు వాఁ డన మత్తుఁడు పరగుచుండుఁ
శెడుగు గపరి నీచు చెరికి కేడి ముఱుచ బేరజ మన ధూర్తుపేరు వెలయుఁ
గరటి యడిగొట్టు పఱువ యేతరి గరాసు చెనటి చెన్నటి కూళ కుచ్చితుఁడు మొండి
కట్టె నాఁగను గుజనాఖ్యగాఁ జెలంగు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 7

గీ. మొరసు మోటు పిసాళి నా మూర్ఖుఁ డొప్పుఁ దనరు కాలీనసంజ్ఞ మేదకుఁ డనంగ
నెసగుచుండును బ్రియవాది యిచ్చకాలమారి యన వైశ్యకన్యకామాతృభూత 8

సీ. అలరుఁ దంటలమారి యన నవినీతుండు భయశీలుఁడౌ వెఱపరి యబకరి
కోశా గను వెఱఁగుపడువాఁ డనఁగను విస్మయాన్వితసంజ్ఞ వెలయుచుండు
గాందిశీకుఁ డగు దిక్కుమెకం బనగను గ్రాఘుండు ప్రోడనాఁ బరగుచుండు
దీయువాఁ డనగను దెలియనౌ గ్రహయాళు పతయాళు వగుఁ బడువాఁ డనంగ
మ్రొక్కువా డన వందారు పొలుచుచుండు ఘాతకుఁడు నొంచువాఁడనఁగా జెలంగు
నుబుకువాఁడన వర్ధిష్ణు డొప్పుచుండు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 9

సీ. ఉత్పతిష్ణుసంజ్ఞ యొప్పును నెగయువాఁ డనఁ దాఁటువాఁ డనఁ దనరు లంఘి
విసువాసి యనఁగను వెలయు విశ్వాసి సిగ్గరి యన హ్రీమదాఖ్యయయి చెలఁగు
పహాసుకఁ డనగను నగు భోగి గమ్మ దంచనగు జికిలికాఁ డనఁగ సొగసు
కాఁ డనంగను వన్నెకాఁ డనంగను నిఖకాఁ డనఁగా నలంకారి యొప్ప
నుండువాఁ డన వర్తిష్ణుఁ డొప్పుఁ ద్రోంహాను విలసిల్లుచుండుఁ దోపరియనంగ
మేనురసమాఖ్యయౌ మినమిననివాఁడు కరగరనివాఁడు నా గను గాలకంఠ 10

సీ. జట్టకాఁ డన గను జతు గ్రేశ తయగరి యన గను దత్సహాయాఖ్య చెలగు
నగు బ్రధానాభిధ యంకెకాఁ డన గను గోపకాఁ డనఁగను గోపి దనరు
బలువిడి యనఁగను బల్లిదుం డన గను దాడివాఁ డన బలాఢ్యుండు చెలఁగఁ
బరగుచు శుంఠ యొర్పరి యనఁ దాలిమకాఁ డన జాగరూకాభిధాన
మలరు మెలఁకువకాఁ డన నగును గూర్కువాఁ డనంగను నిద్రాళువర్తిపేరు
వెలయు మాటలమారివాఁ బ్రేలవాము నాఁగ వాచాటుఁ డై యొప్ప నాగభూష

సీ. పొలుచు ననత్యంపు బొంకరి యన ద్రుజ్జుగా డనంగను జల్లికాఁ డనంగ
మ్రానెడిది యనంగ ముఖరాఖ్య తగు నత్తివా డన లోహలవాచకమగు
వ్యర్థభాషము వదరుబోతుకాఁ డనం దగు గెలివాఁ డనఁగను జెలఁగు రవణఁ
దజ్ఞుండు తగు దమ్ముఁ డంభ స్తనంగను గతిరాత్మఁ డొప్పును గడుసరి యన
వెలయు నగ్నుండు దిసమొల బిత్తలియనఁ దనరు వెలిఁబడవాఁ డనఁగను బహిష్కృ
తుండు బరికాయ కొంటెవాఁ డోచు భ్రష్టుఁ డాతతదయారసాపేతమాతృభూత

సీ. కొండెకాఁ డనగను గొండెగీ డనఁగను గొండీడుఁ డనఁ బిశునుండు వెలయుఁ
జిట్టుకట్టె యనంగఁ జెలఁగును శఠుఁడు సంకరుఁడు రాజీలును బల్గాకి యనఁగ
కొద్దికాఁ డన గను క్షుద్రుండు తగు ఖలుం డొప్పు వాట్ల డనంగ నులిపికట్టె
యన గను బొట్లని యనఁ జెట్లగొంటివాఁ డగు ననర్హాభిధ తగనివాఁడ
నంగ స్త్రీభాషి బోఁచు వాఁడంగి యనగ నాగడీఁ డనఁ బరిహాసకాఖ్య చెల్లు
నలరు నొప్పనివాఁడునా నప్రకాశ్యుఁ డొప్పుమిడిమేల మన దుస్సహుఁడును హోశ

సీ. వశ్యక్రియావేది వఱలు మందులమారి యన వేఁడువాఁ డన యాచకుఁ డగు
నగచాట్లమారి నాఁ దగును గష్టాత్ముఁ డెంచఁ దరిద్రుండు పేద యన బీ
కారి యంచన బొంకటైనా నతిదరిద్రుఁ డు నిరుపేద నాఁ దనరుచుండు
రవణము చొక్కము రకము చొకాటము రాణ చొక్కాటము సొగసు చొక
గొనబు తియ్యంబు జాను తిన్ననిది బాగు చొక్కటంబన వెలయు మంజులసమాఖ్య
యలరు వలచినది యన ప్రియంబు పేరు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 14
సీ. మట్టు మాసినది నా మలినంబు విలసిల్లు శుద్ధమంచన గను శుద్ధమొప్పు
నిచ్చలం బన గను నిర్మలంబై తోచు రుత్తరా వారంబు రిత్త బం
సొబ్బునా రిక్తాఖ్య శోభిల్లుఁ గహ్నాడు మేల్బంతి నికరము మేటి మేలు
తరమాణి యంచనఁ దనరు శ్రేష్ఠము సింగమనఁ జందమామ యంచన గ మిన్న
యన గ బెబ్బులి యన మదహత్తి యనఁగఁ బైకడను నిల్చి శ్రేష్ఠమై పరగుచుండు
మూపదు నా గను దొడ్డవాఁ డనుట కొప్పు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 15
సీ. బహుళ నన్యల దెల్పుకట్లు హేమాహేము లనుచుల్కు పూజ్యార్థ మగుచునుండు
నుపసర్జనాఖ్యయై యొప్పును సంవడికాండ్రు నాఁ జిల్లరవాండ్రు నా గ
పెద్దయేచా టుబ్బు పెను పేర బలు దొడ్డు దొడ్డ పలుదనా గ దోచుఁ బృథువు
సైకంబు కొంచెము సన్నంబు తోడెమూ చిరుకి ముదస దులె చిఱు లేత
కొద్ది యచ్చువ యనఁగను గొఱలు నల్ప మలరు సాంద్రంబు నెగ్గడ మన గ దట్ట
మన గఁ దంపర యన వర్తురాఖ్య చెల్లు బటువనఁగ వట్రు వన గను బార్వతీశ 16
క. పలపల యన వెలితి యనగ బలచన యన విరళసంజ్ఞ భాసిల్లును ని
స్తులకరగుణోత్తరంగా విలసత్కరుణాంతరంగ వృషభతురంగా 17
క. వెడఁద యన విశాలమగుఁ గొ నిడుద యనన్ వాసి యనఁగ నెగడును దీర్ఘం
బడరును సమున్నతాభిధ పొడవంచని పల్కు మాతృభూతమహేశా 18
గీ. ఒప్పును పదాటునా గ వక్రోన్నతంబు వంక రన సొట్ట యన గను వక్ర మెసగుఁ
జనను బుజానామధేయంబు చక్కనిదన భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ
గీ. ఒమ్ము గాత్రమ్ము గమకము వొమ్మునా గ స్థూల మగుఁ బెత్తనా గను దోచుబహుళ
మగును గణనియమా కొంచ దగినవి యన భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 20
గీ. దండ చెరువ చెంగట యంద సరస ప్రాపు చక్కి కురంగట పజ్జ చెంత
కెలన దా పాజ దగ్గఱ క్రేవ పొంత యంచ యిద్దనా నికటాఖ్య యగు మహేశ
గీ. ఎముగడ నా నియంతసంజ్ఞల్ల యన గఁ దనరుచుండును సన్యాఖ్య దవ్వనాఁగ
దూరనామంబు గాఁగను దోఁచుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 22

గీ. గట్టి కటికి యనంగఁ గన్పట్టు దృఢము ప్రత్తమిహిహాన యనఁగ మిణుకునదంబు
ప్రాశ యనఁగ బురాణాఖ్య బరగుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ

సీ. మసు మెత్తనిది గోము మన్న మనంగను మృదుసంజ్ఞ ప్రథమ మా మొదటిది యనఁ
గడపటిది యనంగ నపరు జఘన్యంబు తెల్ల మనంగ రాజిల్లు స్ఫుటము
బరగు పీసరము లేబర మన స్థూలంబు నెచ్చు పెల్లదనము హెచ్చు మిగిలి
మిక్కిలి యెక్కువ మెండ దగ్గలము పెచ్చు దుగునాగ నధికంబు దోఁచుచుండు
దక్కువగొఱంత పొచ్చెముకగ్గు కుంచు కొదువ లొచ్చు కొదుకయన బొదలు న్యూన
మదరుఁ దక్కటి యెడ కడ కసమ తక్క వేఱు పెఱ యన నితరాఖ్య మారవైరి

సీ. ఒంటియనఁగను నొక్క నేకాకియై పరగు నా గను పరాసరి యనంగ
సామాన్య మెసగు నుచ్చావచంబులు దోచు బహువిధంబు లనఁగ బహువగలన
బరిదెగినది విడిపడినది యనగను వెలయుచుండును విశృంఖలసమాఖ్య
ప్రతికూలనామమై పరగు నడ్డ మనంగ వామంబు వెలయు డాపల యనంగ
వలపల యనంగ దక్షిణం బలరుచుండు నిరుగడలు సూరె లిరుపక్క లిరుమెయులన
నుభయపార్శ్వాభిధానంబు లొనరుచుండు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 25

సీ. ఇరుకట మన గను బరగు సంకటసంజ్ఞ గహనంబు డీము నాఁగను జెలంగు
చిన్నరిపొన్నరి చిన్నారిపొన్నారి యనగను ముద్దుగులుకునది తోచు
నకృతలక్ష్యాభిధ యలరును జేరి గొననిది సడ్డసేయనిది యనగ
జలపాని యనగను సంకల్పసాక్షియై బొలుచును మలసిన ముసిగొననది
యగును బిరుదాఖ్య దన బిరుదాడి యనగ గక్కసంబగు బిరుదులు గలుగునాతఁ
డుల్లరపు బిరుదైన రాజిల్లుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 26

సీ. అప్రయోజకసంజ్ఞ యలరుచుండును గొఱగానివాఁ డనగ గిగ్గాడి యనఁగ
బారెడు మూరెడు పట్టెడు జేనెడు ముత్తెడు పుడిసెడు బెత్తె డనెడి
యివి మొదల్గా గల వెన్నను వ్యాప్యమాని పరిమితార్థములుగాఁ బరఁగుచుండు
రూకంత కాసంత పోకంత యీగంత యిసుమంత దోమంత యెనుగంత
యనెడి శబ్దంబు లీరీతి నలరుపదము లన్నియు బరిమాత్రంబు లగుచునుండు
నవ్యయీభావ మని కొంద రాంధ్ర లివని యుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 27

తే. శ్రీలు వెలయంగ నీపేర జేయుకతన బరగును విశేష్యనిఘ్నాఖ్యవర్గమిట్లు
సైగొనము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 28

సంకీర్ణవర్గము

సీ. కోవ్రరం బనఁ జెల్లకొన కెక్కు వైరులఁ జూచుట కరమై తోఁచియుండు
నల్లారుముద్దునా నగు జనసమ్మతి యదువ కా పనఁగను నద్దికాఁపు

వల్లిబిల్లి యనంగ నలరుఁ బెనంకువ నిలకడ దనరును నిట్టల మనఁ
గన్నిలు మన గను గన్నిటు విలసిల్లు సెనకమం చనఁగ నుల్లసిలుఁ జలము
అలరు దొంతరవలసపే రంటె లనఁగ నీరతార లనంగను దాఱుమాఱు
లలరుచుండును గాజరా యన వాలాకు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 29

సీ. అవనునాఁ దఱినా గ నలరును సమయంబు గద్దింపు వెలయును గద్దన యన
నొనవెట్టు నా గను దనరును పొంచడం బడరును జూఱ యంచన గఁ గొల్ల
చిచ్చెర యనఁగను జెల గును సులభంబు పస యన స్ఫురణంబు పర గుచుండు
సైవ మనంగను జరుగు గోదుమపిండి క్రమ మొప్పుచుండు కరవి యనాగఁ
జివికిరింత యనంగను జిటక యన గ ప్రేల్మిడి యనంగఁ దృటిపేరు వెలయుచుండు
పవపవ యనంగఁ గొద్దిగాను విచుట తగు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 30

గీ. భుజయుగంబున జందెముల్ పోల్కి మెలిని బెట్టి యున్నట్టియప్పటి గట్టిగాఁగఁ
గట్టు కట్లొప్పెస గు నరికట్టనంగ భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 31

సీ. బద్దపరికి యనఁ బలుచనివిల్లయా నెవరు నా సరుకట్టెస గుచుండుఁ
బంపునా నభిచరవాచకం బౌచు దూర్వార యంచన గను బవన మొప్పు
నఱజాతి యన గను నలరును జెముజాతి బన్నిక యన గను బన్ను దగుఁ
జెల్లుబడికి పేరు చెల గును రప మనఁ గంమువ యన జముత్కార మెసఁగు
నెద్దులను కాల్ట గట్టి క్రిం దేయు టొప్పుఁ గోలగగ్గర యన గ దిగ్గోలనంగ
వెలయుఁ దినరోజు మునుమునా నలరుకోయు పయిరుకనముందు పైరుగ బార్వతీశ

గీ. పరఁగు సాక్షిస్థికంబు దబ్బా టనంగఁ దనరు జెడకంత యన గను దప్పుత్రోవ
క్రబలుమఱుత్రోవ నాఁగ దుర్గంధపవవి వ్యగ్రతయు దో చుచుండు జూవరమనభవ

గీ. నెమలియీ కలఁ బేచుదారముల పాగ ట్ట మని పల్కఁగాఁ దగ ట్టు కొఱకు
ముండ్ల నల్లినతడకయై పొలిచియుండు తమకు బెండె మనంగఁ జంద్రార్ధమాడ 34

గీ. గాదె పోలిక నుండెడి గుపేరు రంజణి యనంగ వెలయు సార్జనసమాఖ్య
యదరు రజన యనంగను గదన యన గ లంప యన దొంగమేపు చెలంగు నభవ

గీ. ఘటవిశేషంబు లై రేనికడవ లన గ బూజుగు లనంగ బుడ్గన బొలుచుచుండు
గాజులను గూర్చు చేరులుగా జెలంగు చుంను మల్లార మన గను సోమభూష 36

గీ. చెంపలను మూసికట్టుట చెలఁగు గౌద కణ్ణనంగను గడుపులో గలుగరాలి
యలరుచుండును జమ్మచట్టనఁగ భక్త పోషకాపాంగ శ్రీమాతృభూతలింగ 37

గీ. పల్లముల నిరుపంకలఁ బరగుఁ బట్టు త్రాళ్లు వెలయుచునుండు లాలసరు లన గ
వెనుక మోఁచేతులను గట్టిపెట్టు టొప్పు రెఁకకట్టు లనంగఁ గైలాసవాసి 38

గీ. కీలుకీలుకు విఱుదుట గేరుచు విట తాట మనఁగాను మేక మేకపా టనంగ
నా కటికి నోర్వ జాలనిమూర్తి చెల్లు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 39
గీ. బెత్తలు భుజంబులందున బెట్టుకొనెడి యార్ద్రపటములు మాలుగు లనఁగ వెలయు
వ్రేఁగు లనఁ బరువుల పేరు వెలయుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ
గీ. సోయగంబు సొబగుఁ జోక మురువు కొమరు చెలువు తీరు సొరు పొలుపు చెన్ను
చక్కఁదన మనంగ సౌందర్య మొప్పును మహితగుణసమేత మాతృభూత 41
గీ. వన్నె హెచ్చినయట్టి క్రొంబసిఁడి కడ్డి కత్తిరించిన తావుఁ గానిపించు
నిగ్గునకు దేరు నక్కరా నెగడుచుండుఁ దను కనక వజ్రకాంతియై కనరు నభవ
తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేయుంకతన బరఁగు నిచ్చలు సంకీర్ణవర్గమిట్లు
నైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 43

నానార్థవర్గము

సీ. గారవ నేనుగు కావాళి విలసిల్లు దంబు నాఁగను గాంతి దంబము నగుఁ
కెలి యనఁ జెలికాడు చెలికత్తెయును దోఁచుఁ జెట్టనాఁ జెనటియుఁ జేయి వెలయుఁ
బ్రనకవాటాంగము ల్దనరు గబ్బ లనంగ నావు నెద్దును దొడ్డ కనగ వెలయుఁ
జిన్న నేఁజయు నమ్ము చెల గున గొరకనాఁ జెలఁగుఁ జోఱ యనంగ శిశుపుమును
బాలకేళీనతుల్ చెంగనా లన దగఁ గచ్చ తెల్లును మగఁటిమి గండనఁబడు
నల్పకుసుమంబు వినతియు నడచు చిన్ని పూ వనుకొనంగ శ్రీమాతృభూతలింగ 44
సీ. పశుకార్యంబులు పరగుఁ డాక యనంగఁ దెమ్మనాఁ బెల్లయుఁ దేమ వెలయు
వత్సకృత్రిమమణు ల్వఱలును దఱుపునా నలితిండి యొప్పును నలి యనఁ దగు
నవలక్షణభగాఖ్యలలరు దూట యనంగ నాదునా దొంగయుఁ బ్రాచి దనరు
ఘూర్ణనవికటముల్ గనుపట్టు టోకునా నోలినా వరుసయుఁ నుంకువ తగు
నిచ్చము చిలుకటయుఁ దోచు ద్రచ్చన యన నెన్నినా ఛత్రమును రేపు నుల్లసిల్లు
నట్టునా గేహ తద్దేశనామ మెసఁగఁ బ్రభురుషాఖ్యలు సామినాఁ బరగు నభవ
సీ. రోషజాగుప్సాఖ్య రొప్పె నేవ యనంగఁ గొఱత నాఁ దక్కువ కొట్టు వెలయు
స్థైర్యయత్నంబులు చనుఁ గడంక యనంగఁ గొఱ యన నొప్పు తక్కువ చెలంగు
దీపు నేలయుం రైక వెలయు గంచెలయనఁ గ్రోలునాఁ బానంబు గ్రోవి దోచు
నికటభ్రూరికలై గడును గదిడినా నావు పొట్టియు గిడ్డి యనఁ జెలంగుఁ
గుట్టు తే శ్శనఁ గంటక క్షుద్రులగుచు రలరుఁ జుట్టము బూర్కి గాదిలి యనంగ
నేతుల యనంగఁ దగు ఫాలెయింతి చేట లల్లువనితయుఁ దోఁచుఁ బఠ్యల్లజాట 45

సీ. సాస్నయుఁ బెద్దడో ల్పను గంగడో లనఁ బడగనా డెక్కము ఫణము దనరు
నస్థిమయూరాఖ్య లలరు నెమ్ము లనంగఁ బసి యన ధేనువు పవన మెసఁగు
మందు రోష్ఠిపము ల్లనను బాగా యన గుఱుఱు పక్కియుఁ దగుఁ బులుగు నాఁగ
సస్యభేదాంబుధు ల్పనఁ బాలవెల్లినా బాటనా దిక్కుత్రోవయుఁ జెలంగుఁ
గుసుమితామ్రంబులును మచ్చగుజ్జములును మనుచుమను బూదినమావు లన గఁ
గ్రొత్తమొట్టన నూలుదోఁగను సమర్త పొలుచును వినంగ శ్రీమాతృభూతలింగ 47

సీ. మొసలియుం డేగయుఁ బోల్చు బైరియనంగ రాజరాత్రులు రేలు నాఁగఁ దనరుఁ
బ్రణతియుఁ గౌముది బరగు వెన్నెల యనఁ బూవునా సొగసును బువ్వ మొక్క
వేగంబు పాశెము వెలయుం వీళ మనంగ వైరవేగము లగు వేర మనగ
లూటినా దవుదవుంమును దంమ వయి దోఁచు నాటనా క్రీడ నాట్యమ్ము చెలఁగు
వ్యాపటిక డేగయుఁ జెలంగు వేసవ మనఁ జెల్లు బైమేడ యొప్ప మేలిల్లనంగ
మెఱుగురిక్క లనంగను బరగు మిన్న నైనచుక్కలు పగడంబు నచలవాసి 48

సీ. సమమిత్రసంజ్ఞలై చను బోటిగాఁ దన ముకుళంబు నిగ్గు ఫూమొగ్గనఁ దగుఁ
బునరర్థరజతము ల్పొల్పు వెండి యనంగఁ బరఁగు జీనియుం గుంట పల్లమనఁగ
ప్రదధౌతవస్త్రంబు లమరును మడుఁగునా నధరపాదాభిధ లను గన దగుఁ
బొలమరి యనఁగఁ గాఁపును వితమరి దోఁచు భగినియుఁ దల్లి యప్ప యన వెలయుఁ
దావి కట్టిన యట్టిచందనపుచెక్క పొడియుఁ గమ్మయుఁ జాబనఁ బొల్చియుండు
జూరుకు లనఁ జెట్లచీమలు మరులందోఁచు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 49

సీ. ఓడ భిక్షాభేద మొప్పును జోగునా నలుఁగునా బరివాహ మాయుంప మగు
షట్సంఖ్య నూఁగారుఁ జనుచుండు నారునా నాలునా ధేను భార్యాఖ్య లమరు
విటతాట మనఁ గీస్ప విటిబి పెట్టుటయుం దయ్యము పట్టికాయుంమట యమరియుండు
నత యనఁ బల్లము నప్తసంఖ్య చెలంగు నాశయుం వృత్తమా నక్కలు యన
నుదక సంభూతిబల మగు నూట యన గ నుపహాతియుఁ దావు సెట్టన నొప్పుచుండుఁ
జంద్ర నవనీతఘుటికలు చనును వెన్నముద్ద యని పల్క శ్రీమాతృభూతలింగ 50

సీ. కలుష దేశమ్ములు చెలఁగుఁ గలాకన నెవ యన భయమును హృదయ మెసగు
బండిమంపని చిల్క పరఁగు గొల్లె మనంగ నౌరయుక తోశంబు నౌర యనఁ దగు
నారోహణ శ్రేష్ఠ మలరు నెక్కుడు నాఁగఁ గలుపునా బెరుగును గాద మొప్పు
ధనురగ్ర గుణములు దగు గొనయుం బన నొప్పుఁ గచాటను లొక్కప్పు నాగఁ
బంట యొబ్బిడి సేయించుపని వసంతమును విభాసిల్లుచుండు నామని యనంగ
నానవా లనఁగాను జిహ్నంబుఁ గాఁచుపాలు నయి యొప్పుచుండును సీలకంత 51

సీ. కొమ్మునా వాద్యభేదమ్మును శృంగమౌఁ గందునా శిశుకళంకములు దోఁచు
జిలుమువా లనఁగను జిలుమ పట్టినకత్తి యంలిపికట్టె యనఁ జెన్నలరుచుండు
ధౌతవస్త్రంబు కేదారమౌ మడి యనఁ గుంటు నాఁగను హాయగోళము లగు
వ్యంజన శ్వాసము ల్వాజు నూఁదు వసంగ వనిత శాఖయును గొమ్మ యనఁ జెలంగుఁ
గైవడి యనంగఁ దగు రీతి కరజవంబు రాయి సారాయి కల్లునా రహిఁ వహించు
గమ్మ యనఁగను జాఙను గర్ణభూష పొల్పుచుండును శ్రీమాతృభూతలింగ 52
సీ. ఖట్వాంగరేఖలు కనుపట్టు గోఁడునా ఘుటికార్గళంబులు గడియ యనఁగ
బవనపిశాచము ల్వరగు గాలి యనంగ గట్టురా దీరనగంబు లలరు
వృత్తాంతదంభము ల్వెలయును గబురన బంతినాఁ గందుకపంక్తి లెసగు
నరసంఘనికటముల్ వరగు జేరువ యన నండతారకలు గ్రుడ్డనగ మీఱు
ఘూకకర్ణైకదేశము ల్గూబనఁ దగు గంట యన భైరుదుంపయుం ఘుంటి యొప్పు
నుపలరాశియుం నణుకువాఁ డొప్పచుండు గుంట యని పల్కఁగ సుగంధికుంతలేశ
సీ. శ్రవణైకదేశ మాచ్ఛాదనగేహంబు మీఱుచుండును గుడారమనఁగ
యవనాశ్వభేదంబు లలరు బటాణినాఁ దొలినాఁగఁ బూర్వంబు బిలము దోఁచు
బాంధవు ల్వాలయము ల్వరగఁ జుట్టలనంగఁ దెఱవరా బయలును స్త్రీ దనర్చు
దంతక్షతంబు రత్నంబగు గెంపురా దండనా నికటంబు ధామ మొనరు
బొందళము యంగి జోడన బొల్పుగాంచు జెంగు పిరళంబుసాంద్రంబుజీబురాఁగ
గంపపట్టె యనంగను జాదనాంచులేపన కవాటపట్టిక ల్మీఱు నభవ 54
సీ. కంఠభూషాలతికలు దోఁచు దీగనా స్థూలము గుణ మొప్పు దోరమనఁగ
మార్గకష్టంబులు మనుచుండుఁ దెవ్వునా బాలునాఁ క్షీరంబు భాగ మెసగుఁ
గాంతిధ్వజంబులు కనుపట్టు డాలునాఁ జాంద్రమాసంబులు చను నెల యన
శిశువు కసీనిక చెలగు బాప యనంగఁ బలుకునా శకలభాషలు దనర్చు
దోఁపునా గను దగు నల్లతుమ్మచెట్టు బట్ట పేరున శృంగారవనము పేరు
బాళియుంను గోటవెలిమంటపంబు దోఁచు దమక మన గను మాతృభూతాభిధాన
సీ. జాతసూతకమును నను మగు బురుడుగాఁ బెంపునా నాశంబు వృద్ధిదోఁచు
నెమ్మినా బర్హిసఖ్యమ్ములు దనరారు నాడునా దేశదినమ్ము లెసగు
శయ్యా విస్తారంబు చనుచుండు బరుపునాఁ బగలునా ద్వేషదివాఖ్య లెసఁగుఁ
దామనామంబులు దనరును బేరునా బాసనా శపథంబు భాష వెలయుఁ
బోఁగునాఁ దంతువును గర్ణభూష మీఱు వెంౘయు శిశువత్సములు పసిబిడ్డ యనగ
సింహపూర్ణోపమానము ల్సెలగును నెఱసరి యటంచని పలుకాఁడఁ జంద్రమాడ

సీ. కంఠభూషణము గన కాంక్షి సామంబు పై డికంటి యనంగఁ బరఁగుచుండు
స్వర్ణోపకారము ల్పనుచు మేఁమి యన మూలకాఁ గచతోణములు దనర్చు
నాడుంబరంబు హారాగ్రమా మేడినా బనుగునా శవము దుర్బలు దు దోఁచు
సౌందర్యకరవిభూషలు చను మురుపునా మెఱుపుచు గాంతియుం మెఱు గనఁదగుఁ
గర్ణభూషణము దనాకజలద్గమస్థ ములు బొగదనా మచుచుముంలు
నన్యము క్షౌద్రపటలంబు నలదుచుండు జెఱ యనంగ బరాంతకఃభువిభంగ 57

సీ. పుష్పచాపంబును బుష్పగేహంబును బూవిల్లు నా గను బొదలుచుండుఁ
జేటయుం చన గను విపశ్రుదేశాఖ్య యేకసూత్రాఖ్యయై యొసగుచుండు
మణుఁ గన గాను బ్రమాణభేదంబును ధౌతవస్త్రంబును దనరియుండుఁ
గలవానివాలియుం సరసీరుహాక్షియు వాల్గంటి యన గను బరగుచుండుఁ
గోపరీతులు మోడినా గొఱలుచుండు వేట యన మేషన్యగయలు వెలయుచుండుఁ
దోచు జఠరామయంబున దూమునందు బల్లియను నట్టిమాట పశ్యల్లరాట 58

సీ. కంటకావృతియును గాంతియా వెలుఁ గనఁ బవనశైత్యంబులు వలి యన దగుఁ
బరిమళవీచులు వదయుం చన మీఱు వెలియుండం చన బహిశ్శ్వేతము లగు
ఖడ్గపర్ణంబులు గనుపట్టు వాలునా యలిపేగములు వడి యనఁ దనర్చుఁ
బ్రత్యుపకారంబు గ్రమమా పీకునా సరి యన గా దాను నమము లొప్పు
సాక మన గను వ్యాజ ముత్సవము దోచు నల్పరవమును రతి నుచునా దనర్చు
నల్పమార్గంబు మల్లవిద్యావిశేష మొప్పు నందన శ్రీమాతృభూతలింగ 59

సీ. ముఖపలితాపహరమును దంతవసనంబు వాతెఱయుం చన ఖ్యాతిగాంచుఁ
బులసినవంటకంబును పులిహోరంబు పులికూడు నాఁ గఁ బెం పొందియుండు
స్త్రీమత్స్యభేదముల్ దీర్ఘలోచనములు వాలుగన్నులనంగ వఱలుచుండు
యమనిష్ఠఘాటియు నాయుధభేదంబు జముదాడి యంచన నమరియుండు
నభ్రగంగ శిరస్త్రోవ మలరును దల యే రనంగ నఖక్షతకారికాభి
ధానములు గోరువంకనా దనరియుండు బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 60

సీ. కబళపరీమళ క్షత్పర్ధు గులయాదు గనుపట్టుచుండును గడి యనంగఁ
జంద్రకమ్ములును లోచనములు రంధ్రము ల్చెన్నొందుచుండును గన్ను లనగఁ
గబరియుం శిఖయును గార్ష్మకాగ్రంబును గొప్పరి పల్క గా నొప్పుచుండు
శ్యామలవర్ణంబు సాక్షియు వర్యాద పరగుచుండును గరి యనంగ
దిగ్గు చిరుగడ్డ కుచిలంబు పెఱియున దగు వృషగొలుసుగొప్ప వెలయుచు బారియనఁగ
బిందునక్షత్ర తిలకము ల్వెలయుచుండు బొక్క యన గఁ బరాంతకచోళశౌరి 61

సీ. ధనురగ్రవాద్యనృత్తావయవమ్ము ల గొలుచుచునుండును గోపురాగ్రఁ
బసిఁగలు మడిలోనఁ బడిన యెన్నులు నేతి కడవేల లొప్పును బసిగ లనఁగఁ
దామర లొక్కండమీఁదఁ గలనేలలును జూనమ్ములు వెంచును నెత్తమ్ము లనఁగఁ
జంద్రమ క్షత్రియ సర్వంసహాపతుల్ రాజిల్లుచుండురు రాజనంగఁ
బ్రసవ ఖర్జూర సలిలసంప్లావనములు వెలయును సీత్ర యనంగను గలికి యనఁగఁ
గొంగ దలయీక దంతుఁ గోమలియన దొలుచునినంగ శ్రీమాతృభూతలింగ

సీ. కచబంధమును శిఖ గంధమూషికమును శోభిల్లుచుండును జుంచు నాఁగ
నల్ప తరక్షు బాణాభిధానంబు ఊలుక యంచన గను జెలగుచుండు
రాజిల్లు సంవత్సరాంకంబు లాంగలపద్ధతి చాలునా బరగుచుండుఁ
వాజిసగర్వంబు వాచవు లుత్తెంపుతూలిక చవులునా దోఁచుచుండుఁ
దిలకభూషావిశేషబిందువు చెలంగు బొట్టనంగను జాపునాఁ బొల్చియుండుఁ
సముదయాలస్య ఝల్లరీసంజ్ఞ లగుచు ధార్మికనిధాన మాతృభూతాభిధాన 63

సీ. ఆహార మాకలి యపసిపన్నగములు పరఁగుచునుండును నెర యనంగ
స్వాత్రేయసార్థ ప్రశంసార్థములయందు మీఱుచునుండును మే లనంగ
వేటసాధనమును వీచియు యునిక దేజరిల్లుచునుండుఁ దెర యనంగ
గాడిబొట్టయును దుగాసారమును ముద్దుగుమ్మయును వెలయును గమ్మ యనగ
గజవిశేషంబు ముందువెనుకలను జూడ నట్టివాడును గెంపులయందు బాట
మునఁ దలక్కను జిగి దగు మొక్కలియును భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ

తే. శ్రీలు వెలయంగ నీపేరఁ జేసుంకితన బరగు నిచ్చలు నానార్థవర్గమిట్లు
గైగొనుము దీని భక్తసంఘాధిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 65

అవ్యయవర్గము

సీ. అగ్గడ యక్కడ యచట యిచ్చట యీడ యందలి పానపాన యయ్యెడ యట
యందునా దత్రార్థమై విరాజిలుచుండు నెగ్గడ యెక్కడ యెయ్యెడ డెచ్చ
టెచ టెందు నాఁగఁ జెంపెసగు యత్రార్థమై యిక్కడ యిచ్చట యిచట యీడ
యియ్యెడిం దనఁగఁ జెంపెక్కునత్రార్థమై యద్దిర యయ్యారె యౌర మేల్ సె
బాసు వరఝాబరారె సేబాసు నాఁగ నలరుచుండుఁ బ్రశంసార్థములుగ మీఁద
పై పయిని నాఁగ నూర్ధ్వాఖ్యపరగుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ

సీ. దిగువ క్రింద యనంగఁ దగు నధస్సంజ్ఞయై యొగి లెస్స యనఁగ సాధూక్తిఁ దనరు
కట్టా యనంగను గటకటా యనఁగ గటా యనంగ ఖేదార్థమై యొసంగుఁ
దద్దయుం నాఁగను దనరు భృశార్థమై పరఁగు నర్వార్థంబు మరి యనంగ
నిడలు చార్థంబుగా దనరును సవి సావి యని యన నిశ్చర్థమై తనరుఁ

ఱిపఱి యనంగఁ జిందఱవందఱ యన నలరుచుండును గణనార్థ మగుచుఁ బాం
పాట యనఁ గొద్దిగొద్ది యన్నాట చెలగు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 67

సీ. నుఁడీ సుమీ సుండీ సూ సుమ్మి యనంగను నిశ్చయార్థకముగా నెగడుచుండు
వారక యన గను మీఱు నిరంతరార్థము కద యనఁ గిఁరార్థమ్ము చెల్లు
నంతయం చన దావదర్థమా నెంతనా యావదర్థంబుగా వఱలుచుల్లు
నేతావదర్థమా నింతయం చన గను బలునా గ నానార్థవాచక మగు
దనరు నొంప్పొంపు నా గ మిశ్ర పదార్థ మొప్పు నొకపరియొకతేప యొక్కసారి
యొక్కమాటన సకృదర్థ మొనరు నంత నట యన నథార్థమగును సూర్యావతంస

గీ. మగుడ క్రమ్మఱ క్రమ్మటి మరల సారె చెండి మాటికి తిరుగనా నిలయుండు బున
రర్థముగఁ ద్రిక్కు యన దక్కు యన విగార్థ మగును రాజిల్లు శ్రీమాతృభూతలింగ

సీ. చీటికిమాటికి మాటిమాటికి బహుమరు వేమ రన గ సదార్థము లగు
నిట్టకేలకు నాఁగ నెస గుఁ జిరార్థంబు తగుపృథగర్థంబు వితా యనంగఁ
గూడ యనంగను దోడుత యన గను రాజిల్లునా సహార్థంబుగను
ఓయన నేమినా నొప్పు గిమర్థంబు నైతే యనంగను ద్వర్థ మలరుఁ
గనుక కనుకను కా బట్టి కాన కాఁ గఁ గావున యనంగ నన్నియేకార్థము లగు
నదరును గదాచిదర్థ మొకొకడ యొకప్పు డన గను సుగంధికుంతలాప్రాణనాథ 70

గీ. వేయన గ పయ్యన యనంగ వెస ననంగఁ గ్రచ్చ రన గ్రక్కున యనంగఁ గ్రన్నన యన
నప్పుడి మన బిరాన నా నొప్పుచుండు ఝుడితివదతుల్యములుగాను జంద్రమౌళి 71

సీ. తగు నవిచ్ఛిన్నార్థముగను హోరాహోరి యనఁ గాక యనఁగ నుతార్థ మెసగు
నోరనా సాచ్యర్థ మొప్పును సహసార్థముగ విరాజిల్లు గొబ్బున యనంగ
సంబోధనార్థమై చను నో యనంగ నోరి యోరి యన గను రేసమంబు
నోమె యోపె యనంగ నొప్పు స్త్రీసంబోధనార్థమై యొసి యోసి యనఁగఁ జేటి
కాదిసంబోధనార్థమై యలరుచుండు ఎలె యన నివార్థకంబుగా వెలయుం బంటి
బోని యన గ వదర్థంబుగాను దనరు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 72

సీ. మఱి మున్ను మును ముందు మొగి ముంగల యనంగ దగును బురఃపురార్థములుగ ను
దొలుత తొల్లి మునుపు తొలయనఁగను బురార్థము ప్రోల యెదుట నా దగు బురోర్థ
మైదనా వెంబడి యన బడి యనఁగను వెంట యం చన గ వెన్వెంట యన గ
వెనుకయం చనఁగను బృష్ఠార్థకం బొప్పుఁ బదపడి పిదప తర్వాత పిమ్మ
టనఁగఁ బశ్చాత్సమార్థమై యలరుచుండు ముందు వెనుకలు నా నటిముటి యనంగ
నధరుచుండును రెండు నేకార్థములుగ భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 73

ఇంచుకంత యొకింత యించుక యిసుమంత యన నిషదర్థమా నటుల నట్లు
గాఁ దథార్థం బెట్లనా నెటులం చన నలరుచునుండు యథార్థముగను
నిటులనా నిట్లనా నేవమర్థం బొప్పు దోడ తో నన గ దోడ్తో ననంగ
సద్యప్సమంబుగాఁ జను లేదులే దనఁ గను గాదుకాదు నాఁగను నఙర్థ
మొప్పచుండును మిన్నక యూరక యన నెసగుఁ దూష్ణీంసమంబుగ నెల్లవెంట
కనిన నంతటి కనిన నేకార్థములుగఁ బొలిచియుండును శ్రీమాతృభూతలింగ 74

గీ సుందిదే యనంగ వల్లె యనంగను రెండు సమము లగుచు నుండు కాను
హౌసరే సరే యటం చనంగ యథార్థ ముగను బొల్చు మాతృభూతలింగ 75

గీ తనరు నంతట యన సమంతాత్సమముగ నలరు నెల్లెడ ననగ సర్వార్థ మగుచు
న యన నే యన నేవకారార్థ మెసగు భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 76

గీ అలరు మెల్లఁగ నన శనైరర్థ మగుచు నంతరర్థము లోలోన యనగఁ దనరు
వెలపట బయట వెలినా గ వెలయుచు బహిరర్థముగ మాతృభూత దయాసమేత 77

గీ దండ మన గ నమోర్థమై తనరుచుండు బొరుగిరు గనంగ నికషార్థముగఁ జెలంగు
నెప్పు డన గ యదార్థమై యొప్పుచుండు నప్పు డన గఁ దదార్థమా నబ్జమాడ 78

గీ పరగు నిప్పు డనంగ సంప్రతి సమముగ నొప్పు నేకత్ర తుల్యమై యొక్కచోట యన
నెనయు సర్వపదార్థమై యెనుగడయు నాఁ దేవాదిభూషితానాదినాఁగ 79

క ఒక్కొకలన నొకపెట్టన నొక్కుమ్మడి యన గ నొక్కయూక యనంగా
నొక్కంతగా ననం బెం పెక్కును యుగపత్పదార్థ మిందువతంసా 80

తే శ్రీలు వెలయంగ నీపేర జేయుఁ గృతిన బరగు నిచ్చలు నవ్యయవర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 81

క్రియావర్గము

గీ ముందుగాఁగ నకర్మకములను జెప్పి వెనుకను సకర్మకములను వివరపఱచి
ప్రకృతులను బ్రత్యయముల నేర్పఱుతు నిందు మాతృభూతజగత్త్రయీ మాతృభూత

సీ వెలసెఁ జెనరె దగెఁ జెలగె జెలంగెను జరగెను బొనరెను మెఱసె నమరె
తపణిల్లెఁ గొఱలె నడరెను బరిఢవిల్లె గ్రాలెను పఱలె దురంగలించె
నొనరె నెసగె నాటె జనె నలరె ననంగ నొప్పె నన్నాటగా జెప్ప బడును
నసియాడె జవ్వడె నాడె నూగెఁ గదలె వణఁకెనా విలసిల్లు వడఁకె ననుట
పంటెఁ బన్నుండెను బరుండె బవ్వళించె నత్తమిల్లెఁ బడుండెను నమరె నన గ
నలరి యుండును శయనించె ననుట కాఖ్య భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 83

గీ. ఆఱచె వాహాయె నేడ్చెను మొఱలిడె నన దనరు రోదనము జేసె ననుట కాఖ్య
లగ్నమయ్యెను లోనయ్యె ననఁగ స్వవశ మయ్యె ననుట దనర్చు వేదాంతవేద్య 84
గీ. ఎడసెఁ బురివిచ్చె నెడమయ్యె గడసె జెంగ బాసె గేడించెనా గనుబరఁగుచుండు
డీడె ననుటకుఁ దొలఁగెనా వెలఁగుచుండు నొదిగె ననుట శశాంకశకలోత్తమాంగ
గీ. పఱచె వైళ్లెను బయవెత్తె జరిగె నటికె గదలె ననఁ బాఱె ననుమాటగాఁ జెలంగుఁ
జని నరిగె నేగె వెడలెను సాగెఁ బోయె దరలె నన నడచె ననుటకుఁ దనరు నభవ
సీ. వచ్చెనం చనుటకు విచ్చేసె వేంచేసె నరుదెంచె జనుదెంచె నరుగుదెంచె
ననఁ జెలంగుచునుండుఁ జనె గంతుగొనె దాఁటె బెద్దపద్దరవోయె బిద్ద ద్రెళ్ళె
మడిసె ప్రుంగె నమసెఁ గడసె మునిసె నీల్గె దెరలెను దోరెను దీఱె వ్రెల్లె
గ్రుంకె నేఁగెను బోయె డింకివేసెను మ్రగ్గె ననఁ జచ్చె ననుమాట కాఖ్యలయ్యె
వ్రెల్లె వెలువడె ననఁ దగు వెడలె ననుట మసలె జాగిడె దడసినా మనుచునుండు
జాగుచేసె ననుటకును జాఱె పీడె ననఁగ జ్యూత మయ్యె ననుటగా నలరు నభవ
గీ. మ్రొగ్గె డొంకెఁ గుందెఁ దగ్గె పీలయ్యెను గ్రగ్గె ముడిగె డొంకె నమసె స్రుక్కెఁ
గ్రుంగె దస్సె డిందెఁ గుదిసెఁ దూలె వణంగె ననగఁ దగ్గె ననుట యలరు నభవ
గీ. మీఱె హెచ్చరిలెను మించె రెట్టించె హెచ్చె నెచ్చె బెరిగె నన గ వృద్ధిఁజెందె
ననుట కాఖ్యలగుచు నలరారుచుండు సుగంధికుంతలాంబికాసమేత 89
గీ. తనరు ఖ్యాత మయ్యె ననుటకుఁ బేరుఁగా నెగడె నన గ వెలయు నిండె ననఁగఁ
బూర్ణ మయ్యె ననుట పొలుచు నెఱసెఁ బర్వె నన గ నోలసె ననుట యద్రిగేహ
గీ. అగిలె విచ్చె విఱిగెఁ బగిలె ననంగను విరిసె ననుట కాఖ్య వెలయుచుండుఁ
బిగిలెఁ బీలె ననఁగఁ బొంపొందుచుండును జిగిగె ననుట కాఖ్య సితసమాఖ్య 91
గీ. అంజె నళికె వెఱచె ననరెఁ దద్దిరె దద్దిరిల్లె జడిసె నన గ జెల్లు భయముఁ
జెందు ననుటకాఖ్య వేతఁ జలించెనం చనుట బెదరె నన గ నలరు నభవ 92
గీ. తడిసె నానె ననఁగఁ దనరు నార్ద్రంబయ్యె ననుట కాఖ్య లెగియె నఱె ననంగ
ఛేద మయ్యె ననుట చెలఁగుచుండు సుగంధికుంతలాంబికాసమేత 93
సీ. అచ్చివచ్చె ననంగ నైవచ్చె ననఁగ మేలై వచ్చె ననుట యూనావటిల్లె
నన గను గలిగెనం చనఁ దోఁచు గడతేఱె ననఁ గృతార్థం బయ్యె ననుట కాఖ్య
నీడుమీఱె ననంగ నీడేఱె నన గను వయసు వచ్చె ననుట పఱలు నొందు
వంతంబు నెఱవేఱె ననుటయుఁ దోఁచును బొంగె మప్పతిలె నప్పొంగె ననఁగ
నుబ్బె ననుటకు నర్థమై యొప్పుచుండు నలరు ననువయ్యె ననుట జొబ్బిలె ననంగఁ
బరఁగుఁ జాలుకయ్యె ననుమాట యొరిమె ననఁగ ధూతిలసితాంగ శ్రీయుతభూతలింగ

గీ. ఒడ్డగిలె నాఁగ నొకదిక్కు కొరిగెననుట యొనఁగు బెండగిలెను నాఁగ నెత్తువడియె
ననుట తగు నొల్లఁబోయె నాఁగను దనర్చుఁ జిన్నవోయె నటంచనఁ జిక్కవ్రయ్య

గీ. ఓసరిలెఁ దగ్గ తఱిగెనా నొప్పుఁ దక్కు వాయె ననుమాట తలచెనా వలరు వలచె
ననుట తపిదేర నాఁగను ఖ్యాతి జెంది యుండుఁ గన్పట్టె ననుట సూర్యోత్తమాంగ

సీ. ఓహటించె ననంగ నోడె నందును దోఁచుఁ గూఁకె నాఁ గనుపట్టుఁ గ్రుంకెననుట
కోలుపోయె ననంగ బేలుపోయె ననంగ మోసపోయె ననుట పొలుచుఁ దీఱె
ననఁగను నిలిచె నంచని పల్కఁగాఁ దగుఁ గెరగొట్టె నన గను గిలకిలఁబలి
కె ననెడిమాట యౌ గేకవల్గొట్టెనాఁ గేకలు వేయుచుఁ గేలుదట్టె
నప్పట జెలంగు గర్వాడె నాఁగ మేపు మేసె ననుట దనర్చును మెఱయుం గసిమ
సంగెఁ జెలరేగె నాఁగను సమము లగును భూషితభుజంగ శ్రీమాతృభూతలింగ 97

గీ. డా గురించె మఱిఁగె డాఁగె ననంగను దాఁగి యుండె ననుట గాఁగఁ దోఁచుఁ
జడుకుపడె ననంగఁ జడికిలఁబడె నను మాటగాఁ దనర్చు మాతృభూత 98

సీ. చేకుఱెఁ జేకూఱెఁ జేకూడె నంచన నేకార్థములు గాఁగ నెసఁగుచుండు
వసమఱె వేసాఱె విసివె నటంచన నేకార్థములు గాఁగ నెసఁగుచుండు
బొబ్బిట్టె వాపోయె బొబ్బరిల్లె ననంగ నేకార్థములు గాఁగ నెసఁగుచుండు
గుదుఱుపడెను నెలకొనెను డెక్కొనె నన నేకార్థములు గాఁగ నెసఁగుచుండు
వెచ్చె ననఁ గంజె నన గను వేఁగె ననఁగఁ గమరె నన గను దనరు నేకార్థములుగ
వేగె నాఁగను వెలవాఱె నాఁగ వేవెననఁగ నేకార్థములు గాఁగఁ దనరునభవ 99

గీ. డిల్లపడె ననంగఁ జిల్లును ధృతిపిడె ననుట బాగుచేసె ననుట కొప్పు
దడసె ననఁగ మిడిసిపడె ననుటకుఁ దగ మిడుకుమాలె ననఁగ మిహిరభూమ. 100

సీ. ఆశ్చర్యమును జెందె ననుమాట కర్థమై తటతాపడె ననంగఁ దనరుచుండు
ననిచె నాఁగఁ జిగిర్చె ననుటయుం వికసించె ననుటయుం నర్థమై యలరుచుండు
మోహరించె ననంగ మొన చేసె నని తోఁచుఁ బల్కె కెక్కె ననఁ దగుఁ బండెననుట
నివ్వటిల్లె ననంగ నిండారె ననఁ బొరటిల్లెనా నమరై యుల్లసిల్లుఁ
దొప్పరిల బాడె నాఁగను దోఁచుఁ దట్టు విఱుగ బాడె ననుటకును బిఱువిచ్చె న
నంగ వెనుదీసె ననుట దనర్చియుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 101

గీ. వగచె దురపిల్లె వందురెఁ బల్లటిల్లె బొక్కె నన నంగలార్చెనాఁ బొల్చియుండుఁ
బలకఁబాఱెనవం దెల్లఁబాఱె ననుట కలరియుండును మాతృభూతాభిధాన 102

గీ. బీఱవోయె ననంగను మీఱు వ్యర్థ మాయె ననుటయుం మెల్లనపోయె ననుట
గుంపుగూడె నవం బల్లు కొప్పుచుండు మల్లడిగొనె నన్నంగను మాతృభూత 103

గీ. పణతపడె ననఁ దగును దవదనరాలు పట్టుకొనె ననుటకు బడల్పడియె ననఁగఁ
జాఁపచుట్టగఁ బడె నని తోఁప బకును భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 104
గీ. చెలఁగుఁ బరివోయె నన గను జెవరె నన గ నయిదుపది చేసె నన ముందరకుఁ గుఱుకఁ
బెట్టె ననుటకుఁ బేరుగా వెలయుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 105
గీ. చేను గావించెఁ బైరిడెఁ జెట్లు గొట్టె ననుమాటకుఁ బొదిగొట్టె ననఁగఁ జెల్లు
మస్తరించె ననంగను మఱియు జేతు లప్పళించె నటంచుఁ జంద్రార్ధమౌళి 106
క. పురులోమె నాఁగ క్షాత్త్రము మెఱయించె నటంచుఁ దోఁచు మీఱుచు నుండుఁ
బాఱిగె నన బోగసె ననఁగను సురిగె నన స్రావె ననుట సోమవిభూషా 107
గీ. ఒరులు చెప్పినవెనుకఁ దా నొకటి చేసె ననెడిమాటకు మొండొడ్డె ననఁగఁ దోఁచు
మల్ల చఱచె ననంగను మఱి భుజంబు లప్పళించె నటంచు సూర్యావతంస 1C8
గీ. అతిశయముఁ జేసె ననుమాట కాఖ్యగను బొలిదియుండును బొంపిరిపోయె నాఁగఁ
గనులు చెదరంగఁ జీకట్లు గ్రమ్మె ననుట కలరు మిఱుమిట్లుగొనె నన నద్రినిలయ
క. కవిసించె ననెడిమాటకు వినిచె ననం జెల్లుచుండు వీగె ననంగాఁ
దనరును గర్వించె నటం చని త్రిశిరఃపురనివాస యాదృతదాసా 110
గీ. సోఁకె నన గను దగు వాడిప్రాకె ననుట మఱియు సొమ్మలపోయె సొమ్మసిల్లె నన గ
మూర్ఛఁ జెందె నటం చని పొంచె నన గ దాఁగుకొనియుండె ననుమాట దగు మహేశ
గీ. అఱచె ఱంపిల్లె ననఁ గూసె ననుట వెలయు సరిగె శబ్దించె ననుమాట చనును మాఱు
మసలె ననఁగను గొప్పరా మఱియు వ్యాఘ్ర ఘూరవముఁ జేసె ననుట చంద్రార్ధమౌళి
గీ. లంబనంబాయె ననుటకై వ్రాలె నన గ బొలుచు దగు బొదమెన ననంగ బుట్టెననుట
కాయె నయ్యె ననంగఁ జెన్నలరుఁ గలిగె ననెడిమాటకు మాతృభూతాభిధాన
గీ. మళ్లె మరలె దిరిగె మగిడె ననంగను గ్రమ్మఱిలె నటంచు గానఁబడును
వినిచె ననఁగఁ దోఁచు వినఁబడె నంచని మహితగుణసమేత మాతృభూత 114
గీ. చిక్కుపడియె దొరకెఁ జేపడె నగపడెఁ దవిలె బట్టువడియె దగులువడియె
నబ్బె ననఁ గృహీత మయ్యె ననం దగు మహితగుణసమేత మాతృభూత 115
గీ. దోఁపువోయె ననుట దోఁచు నులిపడె ననంగ దిమ్మపడె ననంగ డిందు
వడియె ననుట దోఁచు విర ఎడె నన గను దవరు విసువ బడియె ననుట కథవ 116
గీ. పొదివెఁ గవిసెను గ్రమ్మెనాఁ బొలుచు నావరించె ననుమాటగాను ముట్టెఁ జుట్టె
గిరికొనెను బ్రమ్మె బరికొనె గ్రిక్కిసె నన వెలయు వేష్టించె ననుటకు వేదవేద్య
గీ. మెసవెఁ దినియెఁ గుడిచె మెక్కె బోనసేసె నమలె నారగించెనా భుజించె
ననుట కాఖ్య లగుచు నలరారుచుండును మాతృభూత భక్తమాతృభూత 118

సీ. పొందె హత్తెఁ గలిసెఁ జెందెఁ దార్కొనెఁ గూడె బెరసెఁ గ్రిక్కిఱిసెను బెనఁగఁ దొరసె
నందెఁ గదిసె జేరె నన నంటె నని తోఁచు వాక్రుచ్చె నుడివెను బలికె నాడె
ననె ననఁగ వచించె నంచును విలసిల్లు వినియెను జెవిదోరపెట్టె నాఁగ
నాలకించెను వినె నాలించె నన గను బూనెఁ దాల్చెఁ దొడిగె మోచె నాఁగఁ
దాల్చె నా గొదగొనె ననఁ దనరు నావహించె ననుమాటగా వెడలించె రొప్పె
పీచె దఱిమెను దోలెను వెళ్ళ దన్నె ననఁగ నుచ్చాటనముఁ జేసె ననఁ దగు భవ
గీ. అడ్డగించె దటాయించె నాఁగె నాగె నిలిపె నరికట్టె ననఁగను వెలయుచుండు
వారణముఁ జేసె ననుటకు మీఱుచుండు దన్నె ననఁ దాఁచెననుటకై దాతృవంద్య
గీ. పురిగొలిపె నంచె బుత్తెంచెఁ బుచ్చె నంపె బంచె బంపెను బంపించె బనిచె ననఁగ
నలరు నంపించె ననుమాట కర్థమగుచు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 121
సీ. కనుఁగొనెఁ దిలకించెఁ గాంచెఁ జూచెను గనె ననఁగను గనియె నంచనఁ జెలంగు
నానె నంచనఁ గ్రోలె ననఁ ద్రావె ననఁగ నాస్వాదించె ననుటకై వఱలుచుండుఁ
దీర్చె నుట్టె ననంగ వెలయు దద్భేదమై వెదకె నారసె రోసె వెలచె నెమకెఁ
బరికించెను దడవె నరసె ననంగ నన్వేషించె ననుటకు వెలయుచుండుఁ
దూఁకొనెను జొచ్చెఁ జొరఁబాఱె దూరె దూసె ననఁ దటాకించె ననుమా కర్థమగును
గాఁడె గ్రుస్సెను దొలిచెను నాడె ననఁగ నాటె ననుమాట కర్థమా నాగభూష
సీ. నగ్గాడెఁ బరిమార్చె నులిమెను వెగటార్చెఁ జదివెఁ జంపెను సవమద మొనర్చెఁ
జక్కాడె నురుమాడె జాఁగఱాచెను బిఱుకుమార్చెను ద్రుంచెఁ దీచ వడఁచెఁ
దెంచె మన్నిగొనెను దెంపె వెంపరలాడె మారిమసంగెను మడిపెఁ దునిమె
గ్రగ్గులు కాడును గావించె ముగియించె నలిచెను బగదెంచె నురుముఁ జేసె
సడఁచెఁ జెండె ననంగఁ దొందగు వధించె ననుటకు సమాఖ్యలై సాకె మనిచెఁ బెంచెఁ
బెనిచె బ్రతికించె గాచె నేచ నన నొనరుఁ బ్రోచె ననుమాట శ్రీమాతృభూతలింగ
సీ. ఆదరించె గద్దించె నదలించె ననఁగను గసిమె నంచనుమాటగా జెలంగుఁ
గొనియాడెఁ బొగడెను గొండాడె నగ్గించె ననఁగను వినుతించె ననుట దోఁచు
మొత్తె గొట్టెను వ్రేసె మోదెను మరిపె నాఁ బ్రహరించె ననుటకుఁ బరగుచుండు
వెలయును దేలించె బెల్లించె నూటించె ననఁగ శిక్షించె నంచనె సిమాం
రయించెను లెక్కించె నెన్నె ననంగను నెగడుచునుండు గణించె ననుట
కదఁగెఁ గిట్టెను డాసెను గదిసెఁ జవిసె జేర దగ్గఱె ననఁ దారసించె ననఁగ
వెలయుఁ గోపానఁ జేపట్టి విఱిచె ననుట కర్థమగఱచె నటంచు నవార్యనిలయ

గీ. అరసె నాఁగ విచారించె ననుట కొప్పు బూసె బట్టించె దమకెనాఁ బొలుచు నలమె
ననుట కెదిరించె ననుటకు నలమె ననఁగఁ బొలుచుచుండును శ్రీమాతృభూతలింగ
గీ. ఎలిచెఁ దలచె ననం బను నెంచె ననుట చీటె నన నుత్తరించెనా. బించె ననఁగ
ఛేదనముఁ జేసె ననుటకు జెలగుచుండు భూతిలసితాంగ శ్రీమాతృభూతలింగ 126
గీ. ప్రామెఁ దొలిచెను వెలచెను దోమె రుద్దె నన గ నిర్మల మొనరించె ననుట యొప్పు
నెసగొలిపెకే చెనాగను నెసగుచుండు ప్రేరణముఁ జేసె ననుమాట యిందుజూట
గీ. తెలచెనెరగె నెఱంగె ణాగిలెను మ్రొక్కె నన నమస్కారమును జేసె ననుట కొప్పు
మీటె ననఁ గడచె నన గ మించె ననుట పొలిచి యుండును శ్రీమాతృభూతలింగ
గీ. గనుపుగొట్టె ననంగను దనరు నూచ ముట్టుగాఁ గొట్టు ననుమాట పట్టుపడె
ననెడిమాటకుఁ దగు గచ్చుకొనె ననంగ బుంగవతురంగ శ్రీమాతృభూతలింగ 129
గీ. పెట్టె గీలించె నాగను వెలయుచుండు నుంచె ననుపల్కునకు నేద నుజ్జగించె
నన గ విడిచె ననెడిమాట కతికయిల్లు భూరిభవభంగ శ్రీమాతృభూతలింగ 130
క. ఒప్పించె నొప్పగించెను నొప్పగించె నన మూఁడు నొకయర్థంబౌఁ
గప్పె నన మూసె ననుచుం జెప్పంబడుఁ గవులచేతఁ జెప్పందికా 131
సీ. గొనెమారె బదిపె నాఁగను గొట్టె నని తోఁచు దఱిగె ననంగను నఱకె ననఁగ
గోరాడె జిరిమెను గొండాడె నాగను దుమ్మురేచె నటంచు దోఁచుచుండుఁ
జెనకె నంటెను సోఁకె. జెనసె ముట్టె ననంగ దాఁకె నటం చని తనరుచుండు
జెరిపెఁ దాఁచెను దపె జెక్కుదూర్చె ననంగఁ జొనిపె నటంచని తనరుచుండు
నెసఁగు నొడియించె నన గ దీయించెననుట చీరె నన బిల్చెననుపల్కు చెల్లుచుండు
రాల్చె డాడించె నన గను రహిం జెక్కు విదలిచె నటన్న పల్కుగా వేదవేద్య 132
సీ. నివిరెను దడవెరా నిమిరె నంచని యొప్పు నచ్చె ననం దగు నమ్మె ననుచుం
సోముముట్టె ననంగ శోభిల్లు నంతట వ్యాపించె ననుట యియ్యకొనె నూల్కొ
నె ననఁగ గస్మలించె ననుట రాజిలు వంచె ననందగు వండె ననుట
వంచె ననుటయును వానించె నన గను బైని దేలించుట పరఁగుచుండుఁ
దాఱ జూచె ననంగఁ దప్పకయె చూచె ననుటకును దోఁచు నోనాడె ననఁగ నొవ్వ
నాడె ననుట చెలంగుఁ దనర్చు వీడె మానె నన విడిచెననుట మాతృభూత 133
గీ. ఓసరించె ననఁగ నోరఁజేసె ననుట వెలయుం బిలిచె నన గ. బిలిచె ననుట
యలరు బిలిచె నన గ నమ్మె నంచనఁ దోఁచు మహితగుణసమేత మాతృభూత 134
గీ. దోఁకె నన గ వెలయుం మూంటఁ దీర్చె ననుట చెపె ననుట ఫలముఁ జెందె ననుఁ
బరఁగుఁ జొరసె నన గ మఱువెట్టె నన దగు మఱుఁగుఁ బెట్టె ననుట మాతృభూత

సీ. వందించె ననుటకుఁ బండించె నన గను గిఱికించె నన గను గేరుచుండు
దీకొనె ననఁగను డీకొనె ననఁగ నెదుర్కొనె నంచును దోఁచుచుండు
ఖరపుఁ బోక్కానాఁ దఱుచుగా వెతలను జెందె నంచనుమాట చెలఁగుచుండు
వార్చినాఁ గడిగె నుపాసించెఁ గొడసె నుద్దేశించె నాఁగను దేజరిల్లు
వెలయు వెర్నాడె నా గను వెంబడించె ననుటకు వెన్నార్చె వెదచల్లె నన గఁ జల్లె
ననుటకుఁ జెలంగు విన డాయె ననెడిమాట కలరుఁ జెవచెవి బెట్టె నంచని మహేశ
గీ. మించు రిక్కించె నన గ నిక్కించె ననుట చదువు పొరువ జూచెనాఁ జక్కఁగాను
జూచె ననుటకు నలిపెనాఁ దోఁచుఁ జేసె ననెడిమాటకు మాతృభూతాభిధాన 137
క. కటుతాళించె ననంగను నటునిటు జెసకొంగఁ జూచె ననుటకు దోఁచుఁ
జటికె ననంగను విలసిల్లుఁ జిటికలు వేసె ననుమాట చెవ్వంగీశా 138
గీ. అడిగెఁ బలికె వండె నడ్డగించెను గోసె ననఁగ నిట్లు కొన్ని యగు ద్వికర్మ
ధాతువులుగఁ దెలియ దగు వానినెల్లను మహితగుణసమేత మాతృభూత 39
సీ. ప్రోచుచున్నాఁ డనఁ బ్రోచుచున్నావన బ్రోచుచున్నా ననఁ బోలుచు లట్లు
ప్రోచె ననంగను బ్రోచితి వన గను బ్రోచితి ననఁగను బోలుచు లిట్లు
ప్రోచు ననంగను బ్రోతు వనంగను బ్రోతు ననంగ బెంపొందు లట్లు
ప్రోచు గాత యనంగఁ బ్రోతువు గాతనాఁ బ్రోతును గాతనా బోలుచు లిట్లు
లార్థముల పురుషక్రియలందు నేకవచనములఁ దెల్పితిని బహువచనములను
జూచి యన్నిటి కిట్టు లెంచుకొనవలయు నాశ్రితనిధాన మాతృభూతాభిధాన 140
గీ. ప్రోవ బడె నన గర్మార్థమునఁ జెలంగుఁ జనును బ్రోపించె ననఁగ ణిజర్థరీతి
నలరు భావార్థమున బ్రోచుటాయె నన గఁ దక్కు నీరీతిఁ గను గొనఁ దగు మహేశ
గీ. భావమునఁ బ్రోవ ప్రోచుట బ్రోవడ మన బరగుఁ గర్మార్థమునఁ బ్రోవ బడినదియన
బఱలుఁ గర్త్రర్థమునఁ బ్రోచువాఁ డనంగ మను సుబంతంబు లీలాద మాతృభూత
తే. క్రియలు దెలియంగ నీపేరఁ జేయుకతన బరఁగు శాశ్వతముగఁ గ్రియావర్గమిట్లు
గైకొనుము దీని భక్తసంఘాభిమాని మాతృభూత జగత్త్రయీమాతృభూత 143

గీ. అశ్రుతగ్రామ్య విస్మృత వ్యర్థములగు శంకితాలస్య నిరుక్తశబ్దతతి
దక్క రచియించు నీకృతి దయను గొనుము మాతృభూత జగత్త్రయీమాతృభూత

చ చరణనమజ్జనావనవిశారద శారదచంద్రసత్కీర
స్ఫురణచణాయమానముఖపారద సారసమంచితోక్తి ని
ర్భరకవితారసైకసులభాయితరూపక రూపకంతను
దరలతికానమానదయితాధరణాంగ రణాంగణప్రియా 145

మాలిని —

సకలభువననాథా సంతతస్వావబోధా
మకుటఘటితసోమా మంగళాధారనామా
సుకవిహృదయగేహా సుందరస్వచ్ఛదేహా
యకలుషనిజచర్యా యాశ్రితామోదకార్యా 146

గద్య ఇది శ్రీమత్పరమేశ్వరకరుణాకటాక్షసంప్రాప్త సర్వజ్ఞత్వాదికతిపయగుణస్వ
సామ్య తదితరసకలగుణనిరాపమ్యానేతుహిమాచలఖ్యాత మహోద్దండకవి బిరుద
ప్రశస్తసీతారామార్యసర్వతనూజాత శౌర్యధైర్యస్థైర్యాదిసకలగుణచిరత్న రత్న
రత్నాకర శ్రితజనశ్రీకర కోటిసమాఖ్యవంశసుధాపయోధి రాకాశశాంక ఘంటికా
తురగ నీలాతపత్ర హనుమద్ధ్వజ మకరకేతన దివాదీప నవవిధభేరికాదినిఖిలబిరు
దాంక బృహదంబికాకటాక్షసంజాతసామ్రాజ్యధురంధర విమలయశోబంధుర కర్ణాట
చోళపాండ్యమహీపాలాదిసంస్తూయమాన శ్రీరాయరఘునాథమహీనాథ సభాం
కణ బిరుదాయమానార్యనుతచర్య వేంకనార్యప్రణీతం బైనయాంధ్రభాషార్ణ
వంబునందు సర్వంబును దృతీయకాండము

సంపూర్ణము

4855

చెన్నపురి వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
వావిళ్ల ప్రెస్సున ముద్రితము —1931